సమావేశము – VIII
నాల్గవ విడత సమాగమం
వాల్యూం – 1
నెం. 1

వెల : రూ. 42.00
4 ఫిబ్రవరి, 2023
శనివారము.

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

			పేజి. నెం.
1.	సభా సమక్షంలో పెట్టే పత్రం	...	01
2.	సభా సమక్షంలో ఉంచే పత్రాలు	...	01
3.	గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే ప్రతిపాదన	...	02

* * *

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి
ఉప సభాపతి	:	శ్రీ టి. పద్మారావు
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ ఎస్. దుర్గాప్రసాద్
		శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
ఉప కార్యదర్శులు	:	శ్రీమతి వి.ఎన్. ప్రసన్న కుమారి
		శ్రీ ఇ. సంజీవరావు
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి బి. ప్రమీల
		శ్రీమతి ఎస్. నాగమణి
		శ్రీ డి. శ్రీనివాసులు
		శ్రీ ఎమ్. రఘుమారెడ్డి
		శ్రీ ఎ. సుధాకర్
		శ్రీ పి. శ్రీనివాస్
		శ్రీమతి ఎ. పద్మాసిని
		శ్రీమతి ఎస్.వి.వి. సత్యశ్రీ
		శ్రీ ఎన్. సుజిత్ కుమార్
		శ్రీ కె. భాస్కర శ్రీనివాస్
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ జి. రాజేశ్వర రెడ్డి

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(2వ శాసన సభ)

(ఎనిమిదవ సమావేశపు నాల్గవ విడత సమాగమం: మొదటి రోజు)

శుక్రవారం, ఫిబ్రవరి 04, 2023

(సభ ఉ.గం.10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్షస్థానం వహించారు)

సభా సమక్షంలో పెట్టే పత్రం

మిస్టర్ స్పీకర్ :- అందరికీ నమస్కారములు. All the Papers included in today's agenda are deemed to have been laid on the Table of the House.

PAPER PLACED

A Copy of the report on the "Decisions of the Business Advisory Committee" taken at its meeting held on 3rd February, 2023.

PAPERS LAID

1. A copy in each of the 1st, 2nd and 3rd Annual Reports of the Telangana State Trade Promotion Corporation Limited for the years. 2014-15 (From 02.06.2014 to 31.03.2015), 2015-16 and 2016-17 respectively, as required under Section 395(1)(b) of the Companies Act, 2013, along with reasons for delay.

2. A copy of the 4th Annual Report of the Telangana State Forest Development Corporation Limited for the year, 2018-19, as required under Section 394(2) of the Companies Act, 2013.

3. A copy in each of the 1st 2nd, 3rd and 4th Annual Reports & Accounts of the Telangana Drinking Water Supply Corporation Limited for the years ended 31st March, 2016, 31st March, 2017, 31st March 2018, and 31st March 2019 respectively, as required under Section 394(2) of the Companies Act, 2013 along with reasons for delay.

4. A copy in each of the Annual Reports of the Telangana State Food Commission for the years 2017-2018, 2018-19, 2019-2020 and 2020-2021 respectively, as required under Section 16(6)(f) of the National Food Security At, 2013.

5. A copy of the Telangana State Waqf Rules, 2022 issued vide G.O.Ms.No. 43, Minorities Welfare (Estt) Department, dated 20.07.2022, as required under Section 111 of the Waqf Act, 1995.

ANNOUNCEMENT

MR.SPEAKER:- I am to announce to the House that I have nominated the following Members to be on the Panel of Chairmen for the Fourth Meeting of Eighth Session:

1. Sri Dharam Soth Redya Naik
2. Sri Mohd Moazam Khan
3. Sri Hanmanth Shinde
4. Sri Manchireddy Kishan Reddy

I have to acquaint the House that on 3rd February, 2023, the Governor was pleased to address the Members of this House. A true copy of the Address has been laid on the Table of the House.

I have to announce to the House that amendments to the Motion of Thanks to the Address by the Governor will be received by the Secretary, Legislature upto 11.30 A.M. today, the 4th February, 2023.

గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే ప్రతిపాదన

MR.SPEAKER:- Now, I request Sri Sandra Venkata Veeraiah to propose Motion of Thanks on Address by the Governor.

SRI SANDRA VENKATA VEERAIAH:- Sir, I beg to move:

That the Address be presented to the Governor as follows:-

"That the Members of Telangana Legislative Assembly assembled at this Fourth Meeting of Eighth Session are deeply grateful to the Governor for the Address which she has been pleased to deliver to the Members of Second Telangana Legislative Assembly on 03.02.2023".

MR.SPEAKER:- Now, I request Sri K.P. Vivekananda to second the Motion of Thanks on Address by the Governor moved by Sri Sandra Venkata Veeraiah.

SRI K.P. VIVEKANANAD:- Speaker Sir, I second the Motion of Thanks on Address by the Governor as proposed by Sri Sandra Venkata Veeraiah garu.

MR.SPEAKER:- Motion moved.

శ్రీ సండ్ర వెంకటవీరయ్య(సత్తుపల్లి) :- అధ్యక్షా, నిన్న శాసనసభలో గవర్నర్ గారు చేసిన ప్రసంగాన్ని నేను పూర్తిగా బలపరుస్తూ, తెలంగాణ అభివృద్ధి సంక్షేమం కళ్లకు కట్టినట్లుగా, అక్షర సత్యాలుగా వారు ఏదెతే శాసనసభలో ప్రవేశపెట్టడం జరిగిందో, ఈరోజు తెలంగాణ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు యావత్ భారతదేశానికి రోల్ మోడల్‌గా ఉండటమనేది జరుగుతోంది.

రాష్ట్రం ఏర్పడిన కొత్తలో నీళ్లు లేని ఎడారిగా మారిన తెలంగాణ నేడు కేసీఆర్ గారి నాయకత్వంలో సిరుల గడ్డగా, జీవనదిగా మారిపోయింది. ఒకనాడు తెలంగాణ కరువుకు, వలసలకు నిలయం. నేడు దేశానికే అన్నం పెట్టే అన్నపూర్ణగా మారిపోయింది. తెలంగాణ వస్తే ఏమొస్తుంది అని అడిగిన వాళ్లకు తెలంగాణ నుంచి భారతదేశానికి ఎదిగిన తీరే(టిఆర్ఎస్ నుంచి బిఆర్ఎస్) ఈరోజు జవాబిస్తున్నది. ఆ నాటి పాలకులు తెలంగాణను తీవ్రంగా అవమానించేది. అటువంటిది నేడు తెలంగాణ రోల్ మోడల్‌గా అభివృద్ధి చెందుతోంది. నేడు తెలంగాణ ఆచరిస్తున్నది – దేశం అనుసరిస్తున్నదని చెప్పి ఒక గొప్ప నానుడి ఉంది. యావత్తు దేశం తెలంగాణ పథకాలను అక్కడ రోల్ మోడల్‌గా అమలు చేయడమంటే, దాని వెనుక ముఖ్యమంత్రి గారి యొక్క కఠోరమైన కృషి ఉన్నది. యావత్తు మంత్రివర్గంతోపాటు తెలంగాణ యంత్రాంగం మొత్తం చేస్తున్న కృషి వల్ల ఇది సాధ్యమైంది. ఈరోజు తెలంగాణలో ఆచరిస్తున్న ప్రతి పథకాన్ని దేశం అనుసరిస్తుందంటే దానికి కారణం మన ముఖ్యమంత్రి గారి యొక్క కఠోర శ్రమ అని ఈ సందర్భంగా తెలియ జేస్తున్నాను.

ఈ మధ్యకాలంలో జనవరి 18వ తేదీన ఖమ్మం సభకు సాక్షాత్తు ఢిల్లీ, పంజాబ్, కేరళ ముఖ్యమంత్రులతో సహా ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి గారు కూడా రెండవ దశ కంటి వెలుగు ప్రారంభానికి వచ్చారు. ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన పథకాల యొక్క స్ఫూర్తి దేశం మీద ఏ విధంగా ప్రభావితం చూపిస్తుందో నేను ఖమ్మం సభలో ఆ ముఖ్యమంత్రులు మాట్లాడిన సందర్భాన్ని ఈ యొక్క సభ ద్వారా మీకు చెప్పదలచుకున్నాను. ఆ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన తీరుని వారు చూడటం జరిగింది. ఎవరెతే దృష్టి లోపంతో ఇబ్బంది పడుతూ, కంటి పరీక్షలు చేసుకున్న వారికి ముఖ్యమంత్రి గారు కళ్లజోళ్లు తొడిగిన తర్వాత వారి ఆనందబాష్పాలను చూసి, ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని మా పంజాబ్, ఢిల్లీల్లో ప్రారంభిస్తామని చెప్పడమంటే, ముఖ్యమంత్రి గారి యొక్క పథకాల స్ఫూర్తి భారతదేశంలో ఏ రకంగా చెరగని ముద్ర వేస్తోందో ఇంతకంటే మించిన ఉదాహరణ లేదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ముఖ్యమంత్రిగారు తీసుకున్న అకుంఠిత దీక్షతోనే ఇవన్నీ సాధ్యం కావడం జరిగింది.

తెలంగాణ వస్తే చీకటవుతుందని ఆరోజు పాలకులు చెప్పడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి 7,778 మెగావాట్లు మాత్రమే ఉన్న విద్యుత్తు స్థాపిత సామర్థ్యం ఈ ఎనిమిది సంవత్సరాల కాలంలో 18,453 మెగావాట్లకు పెరగడమే కాదు దేశంలోనే తలసరి విద్యుత్తు వినియోగంలో తెలంగాణ మొట్టమొదటి స్థానంలో ఉందంటే దీనికి కారణం మన ముఖ్యమంత్రి గారి యొక్క దూరదృష్టి. తెలంగాణ వచ్చిన కొత్తలో మీకు కరెంటు ఉండదు, మీకు పరిపాలన చేతకాదు అని చెప్పిన ఆ పెద్ద మనుషుల రాష్ట్రాల్లోనే ఇవ్వాళ కరెంటు లేని స్థితి ఏ విధంగా ఉందో ప్రజలందరూ గమనించడం జరుగుతోంది.

భారతదేశంలో రైతుల ఆత్మహత్యలు లేని ఏదైన రాష్ట్రం ఉందంటే అది తెలంగాణ రాష్ట్రమని పార్లమెంటు సాక్షిగా స్వయంగా కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి గారు ప్రకటించడం జరిగిందంటే, మరి దీనికంటే గొప్పదనం ఈ పరిపాలనకు ప్రజలకు అందుతున్న సంక్షేమం ఏమిటని ఈ సందర్భంగా అడుగుతున్నాను. తెలంగాణ విద్యుత్తు రంగంలో సాధిస్తున్న పురోభివృద్ధిని, అలాగే ఇవ్వాళ భద్రాద్రి ప్లాంట్‌తోపాటుగా కొద్ది రోజుల్లోనే యాదాద్రి ప్లాంట్‌ను కూడా శరవేగంగా పూర్తి చేసి రైతాంగానికి ఈ కొద్దిపాటి కరెంటు కోతలు లేకుండా చేసే దిశగా ఇవ్వాళ విద్యుత్తు రంగంలో తెలంగాణ ప్రభుత్వం ప్రగతిని సాధిస్తోంది. గతంలో కరెంటు కోసం ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతే రైతాంగం ఏ విధంగా ఆందోళనలు చేసే వారో, తెలంగాణ ఏర్పడక ముందు మన తెలంగాణ సమాజం చూసింది.

10.10 ఉ. ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో రైతాంగానికి ఇబ్బంది లేని నాణ్యమైన కరెంటు సరఫరా జరుగడానికి కారణం మన ముఖ్యమంత్రి గారు చేపట్టిన విద్యుత్తు రంగంలోని సంస్కరణల ఫలితం అని చెప్పవచ్చు. ప్రస్తుతం రైతాంగానికి 24 గంటల ఉచిత విద్యుత్తు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ ప్రభుత్వం అని గర్వంగా తెలియజేస్తున్నాను. వ్యవసాయ రంగంలో ఇది స్వర్ణయుగంగా ఉంది. తమరు కూడా వ్యవసాయ మంత్రిగా చేశారు, ఇపుడు నిరంజన్ రెడ్డి గారు ఉన్నారు. ముఖ్యమంత్రి గారు తీసుకున్న రెండు గొప్ప సంస్కరణల ఫలితంగా వ్యవసాయ రంగంలో ఆత్మహత్యలు లేని తెలంగాణ రాష్ట్రంగా, దేశానికి తిండి పెట్టే రైతు ఆత్మ గౌరవంతో బతకాలని ముఖ్యమంత్రి గారు తీసుకున్న గొప్ప నిర్ణయం వల్ల ఈరోజు దేశానికే అన్నం పెట్టే అన్నపూర్ణగా మన తెలంగాణ కావడమే కాకుండా రెండు కోట్ల పదిహేను లక్షల ఎకరాలలో వ్యవసాయం సాగు కావడానికి కారణం ముఖ్యమంత్రి గారు తీసుకున్న మిషన్ కాకతీయ, కాళేశ్వరం ప్రాజెక్టు, ఇంకా ఖమ్మం జిల్లాలో పెద్దఎత్తున నిర్మాణం జరుగుతున్న సీతారామ్ సాగర్ ప్రాజెక్టు గాని, మహబూబ్‌నగర్ జిల్లాలోపాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు గాని, ఈవిధంగా నీటి రంగంలో వారు తీసుకున్న సంస్కరణల కారణంగా తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రంగం పురోభివృద్ధి చెందుతున్నది.

అదే విధంగా రైతాంగానికి ప్రధానంగా రైతుబంధు, రైతుబీమా, దేశానికి రోల్ మోడల్‌గా మనం తీసుకున్న సంస్కరణలు కేంద్రప్రభుత్వం కాపీ కొట్టినప్పటికీ మన రాష్ట్రంలో అమలు జరిపే విధంగా రైతుల అకౌంట్లలో డబ్బులు వేయలేని పరిస్థితి ఏ రకంగా కనుపడుతుందో మనకు తెలుసు. వ్యవసాయం మీద ఆధారపడిన రైతు దురదృష్టవశాత్తు చనిపోతే ఆ కుటుంబం రోడ్డున పడకుండా కాపాడేందుకు రైతు బీమాను ప్రవేశపెట్టిన మానవతావాది మన కేసీఆర్ గారు. మన ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టే ప్రతి పథకం వెనుక మానవీయ కోణం ఉంటుంది కాని రాజకీయ కోణం ఉండదని ఈ సందర్భంగా మీకు తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు ఏ పథకం ప్రవేశపెట్టినా పేదరికమే గీటురాయిగా చేస్తారు తప్ప

రాజకీయ కోణం ఉండదు. కులం లేదు, మతం లేదు, వర్గం లేదు, వారు ప్రవేశపెట్టిన అనేక పథకాలకు పేదరికమే గీటురాయిగా ఉన్నాయి. గతంలో ఉమ్మడి పాలనలో ఎమ్మెల్యే కోటా, మంత్రుల కోటా అని ఉండేవి. ఈరోజు కేసిఆర్ గారు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇచ్చినా, షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి గాని, ఆసరా ఫించన్లు ఇచ్చినా పేదరికమే గీటురాయిగా ఉంది. రాజకీయ కోణం లేని గొప్ప మానవాతాకోణం ఉన్న ఏకైక వ్యక్తి మన ముఖ్యమంత్రిగారు అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. వారు ఏ పథకం ప్రవేశపెట్టినా పేదలను దృష్టిలో పెట్టుకొని చేస్తారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 5వేల కోట్ల 558 రూపాయలు పెన్షన్స్‌కు ఇస్తే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 2014 నుండి 2022 వరకు 10 రకాల పెన్షన్స్‌కి 52వేల కోట్ల రూపాయలు ఆసరా ఫించన్ల మీద తెలంగాణ ప్రజలకు ఇస్తున్న గొప్ప మానవాతావాది మన కేసిఆర్ గారు. తెలంగాణ సమాజానికి నేను విజ్ఞప్తి చేస్తున్నదేమంటే తెలంగాణ ఏర్పడక ముందు, తెలంగాణ ఏర్పడిన తరువాత మన గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పాలనను మీరు బేరీజు వేసుకోవాల్సిన అవసరం ఉంది. కొంతమంది రాజకీయ స్వార్థంతో విమర్శలు చేయవచ్చు కాని తెలంగాణ సమాజం ముందు కేసిఆర్ గారు చేపడుతున్న ప్రతి కార్యక్రమం కూడా ప్రజల హృదయాలలో వెలుగుతూ ఉన్నాయి. ప్రత్యేకంగా చెప్పాలంటే భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా 57 సంవత్సరాలకే ఆసరా ఫించన్లు ఇవ్వాలని ఆలోచించిన గొప్ప వ్యక్తి మన ముఖ్యమంత్రి గారు అని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఈరోజు వ్యవసాయ రంగం, విద్యుత్తు రంగం, సంక్షేమ రంగం వంటివి ఏది తీసుకున్నా ఎన్ని వేల మెగావాట్లకు తెలంగాణ వచ్చింది. ఉమ్మడి పాలనలో 5 వేల కోట్ల రూపాయలుగా ఉన్న సంక్షేమ పాలన, ఆసరా ఫించన్లు ప్రస్తుతం ఒక్కతెలంగాణలోనే తెలంగాణ ఏర్పడిన తరువాత 52 వేల కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి గారు కేటాయించడం జరిగింది. ఇంతకంటే మానవీయకోణం ఏముంటుందో దయచేసి ప్రజలుగా మీరు అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. రాజకీయ పక్షాలు ఎవరెత్తే కేసిఆర్ గారిని విమర్శిస్తున్నారో వారు అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను.

వ్యవసాయ రంగానికి సంబంధించి తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు చూస్తే భారతదేశంలో రైతుల దగ్గర నుండి నేరుగా వ్యవసాయ ఉత్పత్తులను సేకరిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని చెప్పడానికి గర్వపడుతున్నాను. పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వం రేషన్ బియ్యంకి సరిపడే ధాన్యాన్ని మాత్రమే రైతుల నుండి సేకరిస్తారు. కానీ తెలంగాణలో రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసే విధంగా ఒక నిర్ణయం తీసుకోవడమే కాకుండా తెలంగాణ రైతులకే డబ్బులు చెందే విధంగా మన బార్డర్‌లో చెక్‌పోస్టులు పెట్టడం జరిగింది. ఎందుకంటే అక్కడ రైతులు ధాన్యం కొనుగోలు చేయకపోతే మన బార్డర్‌లో వచ్చి రైతుల పేర్ల మీద ధాన్యం అమ్మే పరిస్థితి ఉంది. తెలంగాణ బార్డర్‌లో ఉన్నటువంటి గ్రామాలు కాని జిల్లాల ప్రభావం చూస్తే మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్ర రైతులు మన రాష్ట్రంలోకి వచ్చి ధాన్యం అమ్మకుండా చెక్‌పోస్టులు పెట్టి నిరోధించాల్సిన అవసరం ఏర్పడటానికి కారణం మన తెలంగాణ రైతులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో చేస్తున్నాము. రైతుబంధు, రైతు బీమా, ధాన్యం కొనుగోలుతోబాటుగా మారుతున్న కాలానికి అనుగుణంగా పంటల మార్పిడీ విధానాన్నిప్రవేశపెట్టి ఈ రోజు 10 లక్షల ఎకరాలలో పామ్ ఆయిల్ సాగు చేయడానికి కేంద్రప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరించకపోయినా రాష్ట్రప్రభుత్వమే పామ్ ఆయిల్ సాగుపై దృష్టిపెట్టి మారుతున్న కాలానికి అనుగుణంగా

వంటల మార్పిడివైపు రైతులను మళ్లిస్తూ వ్యవసాయ రంగాన్ని స్వర్ణయుగంగా మార్చిన గొప్ప ముఖ్యమంత్రి మన కేసిఆర్ గారు అని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఈరోజు ఇరిగేషన్‌లో కాళేశ్వరం, సీతారామ్ సాగర్ ప్రాజెక్టు, పాలమూరు-రంగారెడ్డి, మిషన్ కాకతీయ వంటి పథకాల వల్ల వ్యవసాయ రంగం పూర్తి స్థాయిలో స్వర్ణయుగంగా మారి ఆత్మహత్యలు లేని తెలంగాణ రాష్ట్రంగా ఆవిష్కృతం అయ్యిందంటే దానికి కారణం మన ముఖ్యమంత్రి గారు. నిన్ననే పార్లమెంటులో కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి గారే స్వయంగా భారతదేశంలో ఆత్మహత్యలు లేని రాష్ట్రం ఏదైనా ఉంది అంటే అది తెలంగాణ రాష్ట్రం అని చెప్పి సగర్వంగా ప్రకటించారు. అంటే మన ముఖ్యమంత్రి గారి పథకాల యొక్క స్ఫూర్తి ప్రజలకు ఏవిధంగా అందుతుందో దీనిని బట్టి అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. తెలంగాణ సమాజంలో దళితవర్గం పెద్దఎత్తున ఉంది. ముఖ్యమంత్రి గారి ఆశయం ఏమిటంటే అసమానతలు లేని తెలంగాణ కావాలనే ఆకాంక్షతో భారతదేశంలో ఎవరూ చేయని సాహసాన్ని బ్యాంకుకు సంబంధించిన అవసరం లేకుండా, డబ్బుకు గ్యారంటీ లేకుండా, లబ్ధి చేకూర్చే పథకాన్ని, పూర్తిగా సబ్సిడీ క్రింద రాష్ట్ర ప్రభుత్వమే "దళిత బంధు" పథకం కింద నేరుగా 10 లక్షల రూపాయలను దళితుల అకౌంట్లలో వేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం. దళితులలో ఆత్మ విశ్వాసం పెరగడం, వారి కాళ్ల మీద వారు నిలబడడం, స్వయం శక్తి సాధించడం, ఆత్మగౌరవంతో బతకడం, తద్వారా సమాజానికి ఇతరత్రా ఉపయోగపడే విధంగా సమాజంలో అశాంతి, అసమానతలు లేకుండా అన్ని వర్గాల ప్రజలు సమానంగా బ్రతికే విధంగా ఉండడం కోసం "దళిత బంధు" కార్యక్రమం చేపట్టడం జరిగింది.

కేంద్రంలో చాలా మంది పెద్దలు ఉన్నారు. వారు దళితుల గురించి మాట్లాడుతున్నారు కాని ఒక్కరోజు కూడా దళితుల కోసం తెలంగాణలో ప్రవేశపెట్టిన ఏ స్కీములు కూడా ప్రవేశ పెట్టాలనే ఆలోచన కూడా చేయలేదు. ఉత్తర భారతదేశంలోనే కాక చాలా చోట్ల దళితుల మీద దాడులు జరుగుతున్నాయి. దళితులు ఆత్మగౌరవంగా బ్రతికేందుకు ఈ స్కీం రక్షణ కవచంగా, భరోసాగా ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. కొన్ని నియోజక వర్గాలను మోడల్‌గా తీసుకోవడం, కొన్ని మండలాలను మోడల్‌గా తీసుకోవడం, నియోజకవర్గాలలో కొన్ని స్కీంలు ఇచ్చి దశలవారీగా వాటిని పూర్తి చేసే కార్యక్రమాలు చేస్తుంటే వీటిని కూడా కొంతమంది రాజకీయ స్వార్థంతో విమర్శిస్తున్నారు. కొంతమంది కోర్టులకు వెళ్లి అడ్డుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు. ఈ సభా వేదిక ద్వారా వేడుకునేదేమంటే కొంతమంది కొన్ని వర్గాలను రెచ్చగొట్టే ప్రకటనలు చేస్తూ దళితులలోనే బీదవారు ఉన్నారా? ఇతర వర్గాలలో లేరా అని మాట్లాడుతున్నారు. ముఖ్యమంత్రి గారు మనసులో ఉన్నది సమాజంలో అట్టడుగున ఉన్నది దళిత వర్గాలు, ఊరికి దూరంగా, చివరలో దళిత కాలనీలు ఉంటాయి. వేరే కులంలో పేదలు లేరని నేను చెప్పడం లేదు. దళితులలో ముందుగా పేదరికం నిర్మూలించిన తరువాత మిగతా వర్గాల వారికి కూడా అమలు చేయాలని ఆలోచిస్తున్నారు అనడానికి కళ్యాణలక్ష్మి పథకం మనం ఉదాహరణగా తీసుకోవచ్చు. ఎస్.సి,ఎస్.టిలకే ప్రారంభించబడిన ఈ కార్యక్రమం బీసీలకు కూడా వర్తింపజేశారు. షాదీ ముబారక్ పేరు మీద ముస్లిం మైనారిటీ సోదరులకు కూడా అమలు చేస్తున్నారు. అగ్రవర్ణాలలో ఉన్న నిరు పేదలకు కూడా ఈ కళ్యాణలక్ష్మి పథకం వర్తిస్తుంది. "దళిత బంధు" పథకం కూడా దళితులు పూర్తయిన తరువాత ఇతర వర్గాలలోని గిరిజనులకు, బీసీలకు, ఓసీలలో ఉన్న నిరుపేదవారందరికి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ ఏవిధంగా అయితే వర్తించిందో అదే విధంగా దశల వారీగా అందించే బాధ్యత నాది అని సభాముఖంగా తెలియచేసిన గొప్ప

మహానుభావుడు కేసిఆర్ గారు. రాజకీయ నాయకులు ప్రతిపక్షాల విమర్శల ఉచ్చులో ప్రజలు పడవద్దని సభాముఖంగా సగర్వంగా విజ్ఞప్తి చేస్తున్నాను. కళ్యాణలక్ష్మి పథకాన్ని ఎస్.సి, ఎస్.టిలతో మొదలు పెట్టి ఓ.సిలో ఉన్న నిరుపేదల వరకు ఏవిధంగా అందించారో "దళిత బంధు" కూడా ఇతర కులాలలో ఉన్న నిరు పేదలకు ఇవ్వడం జరుగుతుందని ముఖ్యమంత్రి గారి స్ఫూర్తిని అర్థం చేసుకోవాలని ఎవరెతే ఈ కార్యక్రమాలను విమర్శిస్తున్నారో, కోర్టుల చుట్టూ తిరిగి ఆపాలని చూస్తున్నారో, పథకాలు అమలు చేయలేదని నిమర్శించే నాయకుల ఉచ్చులో పడవద్దని ఇతరవర్గాల వారికి, దళిత వర్గాల వారికి ఈరోజు ఒక దళిత శాసన సభ్యుడిగా శాసన సభా వేదిక ద్వారా హృదయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

10.20 ఉ. అదేవిధంగా ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ యొక్కస్ఫూర్తి భారతదేశ వ్యాప్తంగా అంటుకుందని భయపడి కొన్ని పక్షాలు దీన్ని తప్పుడు పద్ధతిలో అన్వయించే ప్రయత్నం చేస్తున్నారు. కానీ యావత్ దళిత మేధావులు, ఇతర రాష్ట్రాల ప్రజాప్రతినిధులు మొన్ననే కరీంనగర్ జిల్లా వచ్చారు. కొన్ని దళితవాడలు ఎక్కడైతే దళితబంధు అమలు జరిగిందో ఆ పథకాల యొక్కస్ఫూర్తి, ప్రేరణ వారి మాటల్లోనే మనము చూడడం జరిగింది. మా రాష్ట్రాల్లో ఎందుకు అమలు కావడంలేదు, అంటే ఒక విజన్ ఉన్న నాయకుడు దేశానికి నాయకత్వం వహిస్తే రోల్ మోడల్‌లా ఆ పథకాలు అమలవుతాయని చెప్పి వారు మాట్లాడడం జరుగుతుందంటే ఆ పథకాల యొక్కవిశిష్టత ఏంటో దయచేసి అర్థం చేసుకోమని ఈ రాష్ట్రంలోని ప్రజలకు ప్రతిపక్షాలకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఎవరెతే విమర్శలు చేస్తున్నారో వాళ్లు అర్థం చేసుకొని దళితుల యొక్క ఆత్మ గౌరవాన్ని పెంచే ఈ కార్యక్రమాన్ని రాజకీయ సుడిగుండంలో నెట్టవద్దని ఈ సందర్భంగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

ముఖ్యమంత్రిగారు ఇక్కడితోనే ఆగలేదు. ఇవాళ 125 అడుగుల అంబేద్కర్‌గారి విగ్రహాన్ని నూతన సెక్రటేరియట్ పక్కన పెట్టి యావత్ జాతికి ఒక స్ఫూర్తి నింపుతున్న గొప్ప అభినవ అంబేద్కర్ మన కెసిఆర్‌గారు అని చెప్పి నేను ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. వారు తీసుకున్న స్ఫూర్తి కొద్ది నెలల్లోనే ప్రశాంత్ రెడ్డిగారు, కొప్పుల ఈశ్వర్‌గారి పర్యవేక్షణలో సెక్రటేరియట్ పక్కన పెద్ద ఎత్తున అమలు చేయడడమే కాకుండా దేశానికి ఒక స్ఫూర్తిదాయకంగా నూతనంగా నిర్మిస్తున్న సెక్రటేరియట్‌కు భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి పేరును పెట్టడం జరిగిందంటే వారి స్ఫూర్తిని, రాజ్యాంగ స్ఫూర్తిని దళితుల యొక్క ఆత్మగౌరవాన్ని పెంచే కార్యక్రమాన్ని చేయడం జరిగిందో యావత్ దేశం గమనిస్తోంది. అందుకనే ముఖ్యమంత్రిగారి స్ఫూర్తిగా నూతనంగా కడుతున్న పార్లమెంటుకు కూడా మీరు(కేంద్ర ప్రభుత్వం) అంబేద్కర్ గారి పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు మాటలతోను, అందమైన, ఆకర్షనీయమైన పథకాలతోనో కడుపునింపే ప్రయత్నం చేయొద్దు. మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే దళితబంధు లాంటి పథకాన్ని పెట్టండి. 125 అడుగుల విగ్రహాన్ని ఏరకంగా పెడుతున్నామో అట్లాంటి ప్రయత్నం చేయండి. నూతన సెక్రటేరియట్‌కు ఏదెతే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి పేరును పెట్టి యావత్ సమాజం యొక్క దృష్టిని, దేశ ప్రజల యొక్క దృష్టిని ఆకర్షించడం జరిగిందో మీకు చిత్తశుద్ధి ఉంటే నూతన పార్లమెంటుకు కూడా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టాలని ఈ శాసనసభా వేదికగా కేంద్రప్రభుత్వాన్ని, పెద్దలకు కూడా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. వాళ్లను కూడా ఈ సభా ముఖంగా అడుగుతున్నాను. మనము ఉపన్యాసాలు చెప్పడం కాదు, మీరు చెప్పే పథకాలు చాలా గొప్పగా ఉంటాయి కానీ, ఆచరణలో అవి కడుపు నింపేవిగా లేవు.

ముఖ్యమంత్రిగారు ప్రవేశపెడుతున్న ప్రతి పథకం పేదరిక నిర్మూలనకే తప్ప రాజకీయ కోణం లేదు. ఆ

విషయాన్ని మీరు ఆలోచించాల్సిన అవసరముంది. కేంద్రప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తే అందులో లాటరీ సిస్టమ్ పెట్టారు. కేంద్ర ప్రభుత్వం నిబంధనలు అనేక పథకాల గైడ్‌లైన్స్ మేము స్టడీ చేసినప్పుడు వారి దగ్గర ఏ పథకానికి కూడా లాటరీ సిస్టమ్ లేదు. ఎమ్మెల్యేల జోక్యం వద్దు, పేదలకు నిర్భయంగా ఎట్ల జవాబుదారీతనంతో అధికారులే డ్రా తీసే విధంగా డబుల్ బెడ్రూం ఇవ్వాలన్నారు. కళ్యాణలక్ష్మి పథకం వచ్చిందంటే పేదరికమే గీటురాయి అని చెప్పి, ఇవాళ రైతుబందు పథకం వస్తుందంటే ఎమ్మెల్యేలకు ఎటువంటి సంబంధంలేకుండా రైతుల అకౌంట్లలో నేరుగా డబ్బులు జమచేసే విధంగా అనినీతికి తావులేకుండా ఈ రోజు ముఖ్యమంత్రిగారు రాజకీయ కోణం లేకుండా మానవీయకోణంతో పెడుతున్న ఈ పథకాలను యావత్ దేశం గమనిస్తుంది. ఆ విషయాన్ని ఇతర పెద్దలు కూడా గమనించాల్సిన అవసరం ఉందని నేను ఈ సభా వేదిక ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

ముఖ్యమంత్రిగారి స్ఫూర్తిని భారత ప్రభుత్వం తీసుకోవాలి. ఇవాళ ఏదైతే నూతనంగా పార్లమెంటు కడుతున్నారో దానికి మీరు అంబేద్కర్ గారి పేరును పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాము. అంబేద్కర్ ఒక గొప్ప రాజ్యాంగ నిర్మాత, మేధావి. ఆయన పుట్టింది దళితులలో అయినా ఆయన జాతి నాయకుడు, కుల నాయకుడు కాదు. అట్లాంటి గొప్ప మహానాయకుడి యొక్క స్ఫూర్తిని మీరు తీసుకొని దేశానికి ఆదర్శంగా ఉండకపోతే దేశ ప్రజలు, చరిత్ర మిమ్మల్ని క్షమించదని కూడా ఈ సందర్భంగా చెబుతున్నాను. గిరిజన సంక్షేమానికి సంబంధించి ముఖ్యమంత్రిగారి నిర్ణయం వల్ల మా తండాలను మేము పరిపాలించుకుంటున్నాము, మాకు స్వయంపాలన కావాలని, వారు కోరినట్లుగా గొప్ప స్ఫూర్తితో ఈ రోజు 2,471 పంచాయతీలను చేయడమేకాకుండా మొత్తంగా 3,146 పంచాయతీలలో గిరిజన సోదరులు రాజ్యాధికారం చేసే గొప్ప అవకాశం కల్పించడం జరిగింది. దానితోపాటుగా గౌరవ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుగారు ఈ మధ్యకాలంలోనే నూతన బిల్డింగులకు నిధులు ఇవ్వడం జరిగింది. దానితోపాటుగా తెలంగాణ ఏర్పడిన తర్వాత గిరిజన జాతి జనాభా పది శాతంగా ఉంది, తప్పనిసరిగా ఆరుశాతం నుంచి పదిశాతం రిజర్వేషన్ పెంచాలని చెప్పడమే కాదు దానికి జీవో ఇచ్చి అమలు జరిగే విధంగా, గిరిజనుల జీవితాలలో వెలుగులు నింపిన గొప్ప ముఖ్యమంత్రి మన కేసీఆర్ గారు. అందుకనే కేంద్ర ప్రభుత్వం పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రాజ్యాంగం కల్పించిన హక్కుల ప్రకారం,దేశంలో పెరిగిన ఎస్సీ, ఎస్టీ జనాభా ప్రకారం పార్లమెంటులో చట్టం చేసి, ఎస్టీ జనాభా ఆరు నుంచి పదిశాతం పెరిగినప్పుడు వారికి ఏ విధంగా రిజర్వేషన్లు కల్పించారో ఈ ఎస్సీ జనాభాకు కూడా అదే విధంగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం కింద భారతదేశంలోని ఎక్కడా లేని విధంగా రూ.1,00,116 ఇస్తూ పన్నెండు లక్షల కుటుంబాలకు సుమారు పదివేల కోట్ల రూపాయలు పెళ్లి సహాయం చేయాలని ఆలోచన వచ్చిన గొప్ప ముఖ్యమంత్రి మనకెసిఆర్‌గారు. ఆడపిల్ల పుడితే భారం కావద్దని చెప్పి ఎస్సీ, ఎస్టీలతో ప్రారంభించబడిన ఈ పథకం సమాజంలోని నిరుపేదలందరికీ వర్తిస్తుంది. పన్నెండు లక్షల మంది పెళ్లిళ్లు అయితే పదివేల కోట్ల రూపాయలు సహాయం చేసిన గొప్ప పథకం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం. ఇట్లాంటి పథకాలను భారతదేశంలో మీరు(కేంద్ర ప్రభుత్వం) ఎక్కడైనా అమలు చేశారా? ఎక్కడైనా చేయాలనే ఆలోచన వచ్చిందా? గతంలో ఏ పాలకుడికైనా ఇట్లాంటి గొప్ప మనసుందా? దయచేసి తెలంగాణ సమాజం ఆలోచించమని చెబుతున్నాను. వాళ్లు పడుతున్న బాధనుంచి ముఖ్యమంత్రిగారు ఒక పెద్ద కొడుకుగా కుటుంబానికి భరోసా ఇస్తున్నారు. ఇళ్లకు చెక్కులు తీసుకెళ్లి ఇస్తుంటే లబ్ధిదారుల

ఆనందానికి అవధులు లేకుండా పోయింది. ఇంతటి మంచి పథకాన్ని ప్రవేశపెట్టినా ఇట్లాంటి పథకాలకు కేంద్రప్రభుత్వం నుండి సహాయం లేదు. ఇవాళ కొత్తగా ఏర్పడిన ఈ రాష్ట్రాన్ని ప్రోత్సహించాలనే ఆలోచన కూడా కేంద్రప్రభుత్వానికి లేదనే విషయాన్ని తెలియజేస్తున్నాను.

ఇట్లాంటి పథకంతోపాటుగా ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన మరో మంచి పథకం "మన ఊరు-మన బడి, ఇవాళ నిరుపేద పిల్లలు చదువుతున్న పాఠశాలల రూపురేఖలను మార్చాలని, విద్యావ్యవస్థలో నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టిన గొప్ప ముఖ్యమంత్రి మన కెసిఆర్ గారని తెలియజేస్తున్నాను. రెండు రోజుల కిందట మన "మన ఊరు-మన బడి" పథకం కింద నూతనంగా నిర్మించిన పాఠశాలలను సందర్శించాము. అవన్నీ కూడా ప్రాథమిక పాఠశాలలే. అత్యంత నిరుపేదలు చదువుతున్న ఆ పాఠశాలలలో కొంత మంది రంగులు వేస్తే ఏమైందని మాట్లాడారు. వాళ్లకు కేవలం పాఠశాలలకు వేసిన రంగులు కనపడవచ్చు కానీ నిరుపేద విద్యార్థుల కళ్లలో ఆనందబాష్పాలను మేము చూశాము, ఆ విషయాన్ని గమనించాలి. ఇవాళ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేట్ పాఠశాలలవైపు వెళ్లకుండా కార్పొరేట్ స్థాయిని మించి ప్రభుత్వ పాఠశాలల్లో క్వాలిటీ బల్లలు, కరెంట్ సౌకర్యం, టాయిలెట్స్ మన ఇళ్లలో కూడా అంతగొప్పగా టాయిలెట్స్ ఉండవు. ఇవాళ ప్రాథమిక పాఠశాలలో ఉన్న టాయిలెట్స్‌గానీ, పది రకాల సౌకర్యాలను మెరుగుపరిచి విద్యార్థులు డ్రాపౌట్స్ కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన జరగాలని మన మాతృ భాష తెలుగు అయినప్పటికీ మారుతున్న కాలానికి అనుగుణంగా ఇంగ్లీష్ మీడియంలో కూడా విద్యాబోధన ఈ సంవత్సరం నుంచే చేస్తున్నాము. మొదటి దశలో పదివేల కోట్ల రూపాయలతో దీనికి కావాల్సిన సదుపాయాలను కల్పించడమేకాకుండా ఈ రోజు కొన్ని వేల పాఠశాలలకు మహర్దశ పట్టించిన గొప్ప ప్రభుత్వం కెసిఆర్‌గారి నాయకత్వంలోని ప్రభుత్వం. మొన్న కెటిఆర్‌గారు, మంత్రి సబితా ఇంద్రారెడ్డిగారు కేజీ టు పీజీ పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని టీవీలో చూస్తే ప్రపంచంలోనే పెద్ద యూనివర్సిటీలో ఏవిధంగానైతే ఉంటుందో అంత గొప్పగా కేజీ టు పీజీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మా నియోజకవర్గంలోని ఒక ట్రైబల్ విలేజ్‌లో ప్రారంభించాము. కొన్ని వందలమంది అక్కడున్న మౌలిక వసతులను అక్కడున్న పాఠశాలలో "మన ఊరు-మన బడి" పథకం కింద అమలు చేస్తున్న అనేక కార్యక్రమాలను చూస్తున్నాము. విద్యా వ్యవస్థను బాగుపరచాలని చెప్పి పేదరికంలో మగ్గుతున్నవారికి కూడా ఆర్థిక స్తోమత లేకపోయినా కాన్వెంట్ల వైపు వెళ్లేవాళ్లను ఆపి ప్రభుత్వ పాఠశాలలో ఒక ఆహ్లాదకరమైన వాతావరణం ఉండాలని చెప్పి ప్రవేశపెట్టిన గొప్ప పథకమే "మన ఊరు-మన బడి". ఇటువంటి పథకం ద్వారా పేదరికంలో మగ్గుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యా వ్యవస్థను నెలకొల్పుతున్న ప్రభుత్వం మన కెసిఆర్ గారి నాయకత్వంలోని ప్రభుత్వం అని చెబుతున్నాను.

10.30 ఉ. వైద్య రంగం గురించి చెప్పాలంటే గతంలో ప్రభుత్వాసుపత్రికి వెళ్లాలంటే ప్రజలు భయపడేవారు. మా ఖమ్మం జిల్లా హెడ్‌క్వార్టర్స్ ఆసుపత్రి ఎంత గొప్పగా ఉన్నదంటే.. అందులో డెలివరీలు కావాలని అత్యంత ఉన్నతంగా ఉన్నవారు కూడా ప్రభుత్వాసుపత్రికి డెలివరీల కోసం వస్తున్నారంటే కేసీఆర్ గారి నాయకత్వంలో ప్రభుత్వాసుపత్రులలో మెరుగైన సేవల కారణంగా ప్రజలకు ఎంత ఆత్మ విశ్వాసం పెరిగిందనేది అర్థం చేసుకోవాలి. కేంద్ర ప్రభుత్వం అందజేసే అనేక అవార్డులు మా ఖమ్మం ఆసుపత్రికి మాత్రమే కాకుండా రాష్ట్రంలోని అనేక ప్రభుత్వాసుపత్రులకు కూడా అవార్డులు రావడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో హరీష్‌రావు గారు సమర్థవంతంగా పల్లె

దవాఖానాలు, బస్తీ దవాఖానాలు ఏర్పాటుచేయడంతోబాటు ప్రతి జిల్లా కేంద్రంలో ఒక నూతన మెడికల్ కళాశాలను ఏర్పాటుచేసి, ప్రతి నియోజకవర్గంలో ఒక వంద పడకల ఆసుపత్రిని ఏర్పాటుచేసి వైద్య రంగాన్ని విస్తృతపర్చడమే కాకుండా అవసరమైనంత మంది డాక్టర్లను, సిబ్బందిని నియమించడం జరిగింది.

కిడ్నీ జబ్బులతో బాధపడుతున్న నిరుపేదలకు డయాలసిస్ సౌకర్యాన్ని ప్రభుత్వాసుపత్రులలో కల్పించడమే కాకుండా న్యూట్రిషన్ కిట్ ఇవ్వడమే కాదు, షుగర్, బిపి వంటి వ్యాధులతో బాధపడుతున్న వారికిఒక ప్రత్యేకమైన బ్యాగులో అన్ని రకాల ట్యాబ్లెట్లను పెట్టి ప్రజల ఆరోగ్యానికి భరోసా, భద్రత కల్పిస్తున్న గొప్ప ప్రభుత్వం కేసీఆర్ గారి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వమైనందుకు రాష్ట్రంలోని నిరుపేదలందరూ ఈ ప్రభుత్వానికి రుణపడి ఉండాల్సిన అవసరమున్నది.

గతంలో ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నా కొడుకును బ్రతికించుకోవడానికి ఎన్నో కష్టాలు పడేవారు. ఇవ్వాళ ప్రభుత్వ రంగంలోనే ఆరోగ్యశ్రీతోబాటుగా నిమ్స్ ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేయడం, హైదరాబాదు నగర పరిసరాల్లో నాలుగు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి జిల్లా కేంద్రంలో ఒక మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయడం, నియోజకవర్గ కేంద్రంలో వైద్య విధాన పరిషత్తు ఆసుపత్రిని ఏర్పాటు చేయడం, మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయడం, మూడు గ్రామాలకు ఒక సబ్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం, పల్లె దవాఖానాలను ఏర్పాటు చేయడం, పట్టణాలలో బస్తీ దవాఖానాలను ఏర్పాటుచేసి వైద్యాన్ని ప్రజల ముందుకు పంపించిన గొప్ప ప్రభుత్వం కేసీఆర్ నాయకత్వంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు ఈ రకమైన సౌకర్యాలు ఉన్నాయా అని అడుగుతున్నాను. గతంలో మెడికల్ కళాశాలల సంఖ్య ఎంత, మెడికల్ సీట్ల సంఖ్య ఎంత అని అడుగుతున్నాను. ఇప్పుడు హైదరాబాదు నగరంతోబాటు వరంగల్ నగరంలో నిర్మిస్తున్న ప్రపంచంలోనే ఎత్తయిన టవర్ నిర్మాణమే మన గౌరవ ముఖ్యమంత్రి గారికి వైద్య రంగం పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమనేది రాష్ట్రప్రజలు గమనించాలి.

దురదృష్టవశాత్తూ కొత్తగా ఏర్పడిన మన తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం సహకరించకపోగా, ఒక జాతీయ హోదా ఇవ్వకపోగా, కావలసిన పథకాలకు ప్రత్యేక నిధులు ఇవ్వకపోగా, బడ్జెట్‌లో ఏ మాత్రం కేటాయింపులు చేయకపోగా ఈరోజు మన రాష్ట్రప్రభుత్వాన్ని అనేక రకాల ఇబ్బందులు పెడుతున్నా రాష్ట్రంలో ఉన్న వనరులను సమీకరించి, రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం .. రెండూ జోడెద్దుల మాదిరిగా నడవాలని ఒక విజన్‌తో, ఒక దూరదృష్టితో గౌరవ ముఖ్యమంత్రి గారు అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. ఈ పథకాల కారణంగా మన తెలంగాణ సరిహద్దులో ఉన్న మహారాష్ట్రలో తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలను వారికి కూడా అమలు చేయాలి లేదంటే వారిని తెలంగాణ రాష్ట్రంలో కలపాలని అడుగుతున్నారు. కర్నాటక సరిహద్దు గ్రామాలలో తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలను వారి దగ్గర అమలు చేయకపోతే తిరుగుబాటు చేస్తాము తెలంగాణ పథకాలను అమలు చేయండి లేదంటే మమ్మల్ని తెలంగాణ రాష్ట్రంలో కలపాలని ఆ ప్రజలు అడుగుతున్నారని బిజేపి పార్టీ ఎమ్మెల్యే గారే చెప్పారంటే మన ముఖ్యమంత్రి గారి పథకాల యొక్క లక్ష్యం ఎంత తీవ్రతరంగా ఉన్నదనేది దయచేసి అర్థం చేసుకోవాలి. అందువల్లనే ముఖ్యమంత్రి గారి పథకాల యొక్క లక్ష్యాన్ని గమనించిన పక్క రాష్ట్రాల ప్రజలు, యావత్ దేశ ప్రజలు కూడా తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలు మొత్తం భారత దేశంలో అమలు కావాలి, మీరు తెలంగాణకే పరిమితం కాకుండా దేశానికే నాయకత్వం వహించాలని మన ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నారంటే అర్థం చేసుకోవాలి.

మన తెలంగాణ సరిహద్దులో ఉన్న మహారాష్ట్ర ప్రజలు గాని, కర్నాటక సరిహద్దు ప్రజలు గాని ఆంధ్రప్రదేశ్ ప్రజలు గాని మన ముఖ్యమంత్రి గారి స్ఫూర్తిని గమనించడం జరిగింది. అందువల్లనే టీఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్ పార్టీగా అవతరించి తెలంగాణ రాష్ట్రంలో అమలు జరుగుతున్న పథకాలను దేశానికి ఒక దిక్సూచిగా కేసీఆర్ గారి నాయకత్వం అవసరమని ప్రజలు భావించే పరిస్థితికి వచ్చారంటే కేసీఆర్ గారి పథకాల యొక్క నిబద్ధత, చిత్తశుద్ధి దేశ రాజకీయ పార్టీల మీద, ప్రజల మీద ఏ రకంగా పడిందో దీనిని బట్టే గమనించి కేంద్ర ప్రభుత్వం కూడా సహకరించాల్సిన పద్ధతిలో సహకరించాల్సిన అవసరమున్నదని ఈ సభా వేదిక ద్వారా విజ్ఞప్తి చేస్తూ, గవర్నర్ గారు తెలంగాణ రాష్ట్రంలో అమలు జరుగుతున్న పథకాలను అక్షర సత్యాలుగా నిరూపించి వారు తలపెట్టిన ఈ యొక్క గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ కె.పి.వివేకానంద్(కుత్బుల్లాపూర్):- అధ్యక్షా, గవర్నర్‌గారి ప్రసంగంపై చర్చించడానికి నాకు అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. సీనియర్ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్యగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను. నిన్న గవర్నర్‌గారి ప్రసంగంలోని మొదటి వాక్యమే "పుట్టుక నీది, చావు నీది, బ్రతుకంతా దేశానిది" అనే కాళోజీగారి మంచి మాటలతో ప్రారంభం చేశారు. వీరి స్టేట్‌మెంట్ మనకు నిలువెత్తు నిదర్శనం. మన కండ్లముందు కనిపించే నాయకుడు ఎవరంటే ఎలాంటి ఆలోచన లేకుండా లెజెండరీ లీడర్ కేసీఆర్‌గారని చెప్పక తప్పదు. వారు చావు నోట్లో తలపెట్టి ఎవరు అవునన్నా, కాదన్నా , ఎన్ని కాంట్రడిక్టరీ స్టేట్‌మెంట్లు విన్నా, ఆ రోజు తన ప్రాణాలను కూడా లెక్క చేయకుండా, తన ప్రాణం పోయినా సరే అని ప్రాణత్యాగానికైనా సిద్ధపడి చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, సాధించిన తెలంగాణ రాష్ట్రాన్ని "బంగారు తెలంగాణ"గా తీర్చి దిద్దుతూ తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే ఒక మోడల్‌గా తీర్చిదిద్దింది అనడానికి నేను గర్వపడుతూ, చాలా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు చేసే ప్రతి కార్యక్రమం, ప్రతి పని కూడా ఎంతో లోతుగా ఆలోచన చేసి దాని యొక్క ఫలితాలు ఏవిధంగా ఉండబోతున్నాయి, దాని యొక్క కష్టనష్టాలను బేరీజు వేసి దానితో ఎవరికైనా ఏమైనా ఇబ్బందులు ఉంటాయా అని లోతుగా అధ్యయనం చేసి నిర్ణయం తీసుకుని ముందుకు వెళుతుంటారు.

ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయాలు, కార్యక్రమాలన్నీ ఒక్కొక్కటిగా ఫలితాలు ఇస్తున్నాయి. మనకు అనేక సందర్భాలలో కండ్లకు కట్టినట్లుగా కనపడుతున్నాయి, మనం కూడా చూశాము. ప్రధానంగా మన దేశం వ్యవసాయాధారిత దేశం. రెండవది-మనం పరిశ్రమలపైన ఆధారపడుతాము. మూడవది- సర్వీసెస్‌పైన ఆధారపడుతాము. ఇవన్నీ బాగుండాలంటే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అనేది చాలా ముఖ్యమైన అంశం. మొట్టమొదట కేసీఆర్‌గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత విద్యుత్తు సరఫరాలో ఎలాంటి ఇబ్బంది కలుగకూడదని ఆరోజే నిర్ణయం తీసుకుని ఎన్ని కష్టాలు, నష్టాలు వచ్చినా సరే తెలంగాణ రాష్ట్రానికి నిరంతరంగా విద్యుత్తు సరఫరా చేయాలని నిర్ణయం తీసుకుని ముందుకు వచ్చిన తరుణంలో 2016 నుంచి ఇప్పటివరకు కూడా వ్యవసాయానికి, పరిశ్రమలకు, గృహావసరాలకు ఎక్కడ కూడా అంతరాయం లేకుండా విద్యుత్తును సరఫరా చేస్తున్న విషయాన్ని నేను గుర్తు చేస్తున్నాను. ఒక ఉదాహరణ చెబుతాను. గత మేవి కాలంలో దేశవ్యాప్తంగా అన్ని నగరాలలో మన దేశ రాజధాని ఢిల్లీతో సహా, సో కాల్డ్ గుజరాత్ మోడల్ అని చెబుతుంటారు, గుజరాత్‌లోని అహ్మద్‌నగర్, అహ్మదాబాద్ లేదంటే దేశంలో ఉన్న ప్రతి నగరంలో, ప్రతి రాష్ట్రంలో కరెంటు కోతలు ఉంటే, మన తెలంగాణ రాష్ట్రంలోని

తెలిపే ప్రతిపాదన

హైదరాబాద్ నగరంలో మాత్రం కరెంటు కోతలు లేవని చెప్పడానికి నేను గర్వపడుతున్నాను. విద్యుత్తు సరఫరా సరిగా లేదని, విద్యుత్తుకు అంతరాయాలు కలుగుతున్నాయని చాలా మంది నిన్న మాట్లాడుతుంటే నేను చూశాను. కొన్ని చోట్ల చిన్న, చిన్న ఇబ్బందులుండవచ్చు కానీ గత వేసవి కాలంలో విద్యుత్తు డిమాండు ఎక్కువ ఉన్న సందర్భంలో కూడా వాటన్నింటిని అధిగమించి విద్యుత్తును సరఫరా చేసిన సంగతిని గుర్తుచేస్తున్నాను.

10.40 ఉ. ఈరోజు పరిశ్రమలకు కానివ్వండీ, వ్యవసాయానికి కానివ్వండీ, గృహ అవసరాలకు కానివ్వండీ, ఇతరత్రా కమర్షియల్ అవసరాలకు కానివ్వండీ, ఎక్కడ కూడా విద్యుత్ అంతరాయం లేకుండా సరఫరా చేయడం జరుగుతోంది. 2016, 2017లో ఒక నానుడి ఉండేది. తెలంగాణ వచ్చాక అన్నీ బాగుపడ్డాయి కానీ, రెండే రెండు దీనావస్థకు చేరుకున్నాయని ఉండేది. వారు ఎవరంటే జనరేటర్స్, ఇన్‌వర్టర్స్ కంపెనీ వారు, మరోటి.. చెప్పుకుంటే బాగుండదు కానీ, అది కాంగ్రెస్ పార్టీ. అంటే మన ప్రభుత్వం అంత చక్కటి పరిపాలన అందిస్తూ ముందుకు పోతున్న సంగతి గుర్తు చేస్తున్నాను.

అధ్యక్షా, వ్యవసాయంలో కూడా ఎక్కడినుండి ఎక్కడి పోయాం. మీకు తెలుసు, గతంలో మీరు వ్యవసాయ మంత్రిగా పని చేశారు. ఇరవై లక్షల నుండి దగ్గర, దగ్గరగా కోటి ఎకరాలకు వెళ్లిపోయాం. గవర్నర్ గారి స్టేట్‌మెంట్‌లో కూడా చూశాం. రాబోయే రోజుల్లో తప్పకుండా కోటి ఎకరాల యొక్క లక్ష్యాన్ని కూడా చేరుకుంటామని చెబితే చాలా సంతోషం కలిగించింది. తప్పకుండా భగవంతుని యొక్క అనుగ్రహంతో, గౌరవ ముఖ్యమంత్రి గారి యొక్క కార్యదీక్షతో ఆ లక్ష్యం సాధ్యపడుతోందని నేను విశ్వసిస్తున్నాను.

అదేవిధంగా పరిశ్రమలను తీసుకుంటే – పరిశ్రమలు ఏ రకంగా అభివృద్ధి చెందుతున్నాయి, ఏ రకంగా విస్తరిస్తున్నాయి, ఏ రకంగా కొత్త పరిశ్రమలు మన దగ్గరికి వస్తున్నాయి. ఎంత వరకు మనకు ఉద్యోగ అవకాశాలు పెరిగాయి, ఉపాధి అవకాశాలు పెరిగాయనేది ఒకసారి ఆలోచిస్తే పరిశ్రమల రంగంలో గణనీయమైన అభివృద్ధి జరుగుతోందని తెలుస్తోంది. అనేకానేక పరిశ్రమలు దేశ నలుమూలల నుండే కాకుండా, ప్రపంచ నలుమూలల నుండి వచ్చి ఇక్కడ పరిశ్రమలు స్థాపిస్తున్నాయని చెప్పడానికి చాలా సంతోషిస్తున్నాను. అధ్యక్షా, ఒకవారం రోజుల క్రితం ముచ్చట చెబుతాను. గజ్వేల్ నియోజకవర్గంలో ఐటిసికి సంబంధించిన ఛైర్మన్ గారి స్టేట్‌మెంట్ చూశాక చాలా సంతోషం అనిపించింది. మేము ఇక్కడ పరిశ్రమలు స్థాపించడానికి చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నామని వారు చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, గౌరవ పరిశ్రమల మంత్రి గారు తీసుకున్న నిర్ణయాలు చాలా అనుకూలంగా ఉన్నాయి, తద్వారా చాలామందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని చెప్పడం జరిగింది. గజ్వేల్ నియోజకవర్గంలో ప్రారంభించిన ఒకే ఒక కంపెనీలో ప్రత్యక్షంగా మూడు వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయంటే అలాంటి పరిశ్రమలు రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని పరిశ్రమలు వస్తున్నాయో, వాటి ద్వారా ఎంతమందికి ఉపాధి అవకాశాలు అందుతున్నాయో ఒకసారి మనం ఊహించుకోవచ్చు.

ఐటి రంగంలో మనం చూసినట్లయితే, ఆనాడు ఎగుమతులు యాభైవేల కోట్లు ఉండేది. కానీ, ఈరోజు చూస్తే దగ్గర, దగ్గరగా లక్ష యాభై వేల కోట్లు, రెండు లక్షల కోట్ల వరకు వెళ్లిపోతున్నాం. కాబట్టి ఇవన్నీ సాధ్యపడుతున్నాయంటే ప్రభుత్వం యొక్క దూరపు ఆలోచన, ఒక కమిట్‌మెంట్, కార్యదీక్షత. రాష్ట్రం బాగుండాలి, రాష్ట్రప్రజలు బాగుండాలని చెప్పి ఏకైక ఆలోచనతో ముందుకు పోతున్నాం. కాబట్టి, అది సాధ్యపడుతోంది. ఇవన్నీ ఉండాలంటే మౌలిక వసతులు అనేవి చాలా ముఖ్యం. అలాగే మౌలిక వసతులతోపాటు లా

అండ్ ఆర్డర్ కూడా చాలా ముఖ్యం. విద్యుత్ సరఫరాతోపాటు నీటి వసతి, దానితోపాటు మౌలిక వసతుల సదుపాయాలు, రోడ్ల కనెక్టివిటీ సౌకర్యం కానివ్వండీ, పోలీస్ వ్యవస్థ కానివ్వండి. పది సంవత్సరాల క్రితం ఇతర దేశాలకు వెళ్లిన వారు తిరిగి ఇప్పుడు హైదరాబాద్ వచ్చినప్పుడు వారు ఇప్పుడున్న హైదరాబాద్ నగరాన్ని చూసి చాలా ఆశ్చర్యానికి గురవుతున్నారు. వారు ఎయిర్‌పోర్ట్‌లో దిగి ఎక్స్‌ప్రెస్ హైవేలో గచ్చిబౌలి వస్తుంటే హైదరాబాద్‌కే వస్తున్నామా? ఇంకా ఎక్కడికైనా వెళ్తున్నామా? అని అడుగుతున్నారు. అంటే అభివృద్ధి అనేది వారికి కండ్లకు కట్టినట్లు కనిపిస్తోంది. రోజు, రోజుకు నగర జనభా పెరుగుతోందని హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్‌ని నియంత్రించడానికై ఎస్ఆర్‌డిపి ప్రాజెక్టు కింద ఏ నలుమూలలకు పోయినా ఎన్నో ఫ్లైఓవర్స్ వేస్తున్నాం. ఎల్.బి.నగర్‌కు పోయినా, శేరిలింగంపల్లి కానీ, కుత్బుల్లాపూర్ గానీ, రాజేంద్రనగర్ కానీ, ఉప్పల్ గానీ ఎక్కడికి పోయినా చక్కటి ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌లతో చాలా సులభంగా ట్రాఫిక్ మూవ్ అవుతోంది. హైదరాబాద్‌లో వాహనాల యొక్క యావరేజ్ స్పీడ్ చూసుకుంటే, మెట్రో నగరాలైన ఢిల్లీ గానీ, చెన్నై, కోల్‌కత్తా, బెంగుళూరు లాంటి ఇతర ముఖ్య నగరాలతో పోల్చుకుంటే మనది బెస్ట్ యావరేజ్ స్పీడ్. ఇవన్నీ కూడా ఎలా సాధ్యపడుతున్నాయి అధ్యక్షా. ఖచ్చితంగా ప్రభుత్వం, గౌరవ మంత్రివర్యులు, ముఖ్యమంత్రి గారి యొక్క గైడెన్స్‌తోని ఒక్కటొక్కటి సాధ్యం చేసుకుంటూ ముందుకు పోతున్నాం.

ఇటీవల ప్రకటించిన అవార్డుల గురించి ప్రస్తావించుకుంటే, స్వచ్ఛ సర్వేక్షన్-2023 అవార్డులను చూసుకుంటే, ఫోర్ స్టార్స్‌లో చూసుకుంటే మొదటి మూడు జిల్లాలు In December 2023, under four star category, the top three districts which achieved high number of stars are from Telangana. మొదటి స్థానంలో రాజన్న-సిరిసిల్ల జిల్లా ఉంటే, రెండవది కరీంనగర్, మూడవది పెద్దపల్లి జిల్లాలు వచ్చాయి. ఇవన్నీ కూడా కేంద్రలో ఉన్నటువంటి కేంద్ర ప్రభుత్వం అందించినవే. వాటితోపాటు చాలా మున్సిపాలిటీలకు కూడా ఈయొక్క స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డ్స్ రావడం జరిగింది. గత సంవత్సరంలో దేశవ్యాప్తంగా బెస్ట్ గ్రామ పంచాయతీలుగా ఇరవై గ్రామ పంచాయతీలను ఎంపిక చేస్తే, ఒక్కటి కాదు, రెండు కాదు అధ్యక్షా, టాప్ ట్వంటీలో ఒకటి నుండి పందొమ్మిది అవార్డ్స్ మన రాష్ట్రానికే రావడం జరిగింది. రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అనడానికి ఇంతకంటే సాక్ష్యం ఇంకేమి కావాలి అధ్యక్షా. ఇచ్చింది ఎవరో కాదు. కేంద్రంలో ఉన్నటువంటి సంబంధిత మంత్రిత్వ శాఖనే. కాబట్టి, అవార్డ్స్, రివార్డ్స్ అందుకున్నటువంటి సందర్భంలో నిన్న గవర్నర్ గారి ప్రసంగంలో చెప్పినట్లు దేశమంతా కూడా తెలంగాణ అభివృద్ధి మోడల్ గురించి చర్చ జరుగుతోందనేది అక్షర సత్యం.

ఇంతకుముందే గౌరవ సభ్యులు శ్రీ సండ్ర వెంకట వీరయ్య గారు చాలా చక్కటి స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్నటువంటి కర్ణాటక, మహా రాష్ట్రాల్లోని ప్రజలు తమని తెలంగాణ రాష్ట్రంలో కలపాలని తీర్మానాలు చేయడం జరిగింది. ఆయా రాష్ట్రాల్లో పాలిస్తున్నది బిజెపి ప్రభుత్వాలే. ఐదో తేదీన నాందేడ్‌లో గౌరవ ముఖ్యమంత్రి గారి సభ ఉందని చెప్పి అక్కడి ఏర్పాట్లు చూద్దామనే కోరికతో నేను మరియు మా జిల్లా సీనియర్ శాసనసభ్యులు శ్రీ మైనంపల్లి హన్మంతరావు గారు కలిసి బాన్సువాడ, నిజామాబాద్ గుండా అక్కడికి వెళ్లాం. మేము అక్కడికి వెళ్తున్న సంగతి కొందరికి తెలుసు, కొందరికి తెలియదు. ప్రతి మండల మరియు మున్సిపల్ కేంద్రాల్లో పార్టీలకు అతీతంగా ఈ పార్టీ, ఆ పార్టీ అని కాకుండా కాంగ్రెస్, బిజెపి, ఎన్‌సిపి, శివసేన పార్టీల కార్యకర్తలు పెద్ద ఎత్తున అన్ని గ్రామాల సర్పంచ్‌లు, మండల పరిషత్ ఛైర్మన్‌లు అందరూ కలిసి వచ్చి మాకు స్వాగతం చెప్పడం జరిగింది. వారు స్వాగతం పలుకుతుంటే మేము

ఆశ్చర్యానికిగురయ్యాం. మన ఎక్కడికివెళ్తున్నాం, తెలంగాణలో ఉన్నామా, ఎక్కడున్నామని ఆశ్చర్యానికి గురయ్యాం. అంత ఘన స్వాగతం లభించింది. దాంతో చాలా గర్వపడ్డాం. మా నాయకుడు ఖచ్చితంగా జాతీయ స్థాయిలో మార్పు తేబోతున్నారు. ఆ ప్రజల స్పందన చూసి తప్పకుండా జాతీయ స్థాయిలో జెండా ఎగురవేస్తామని మాకు నమ్మకం, విశ్వాసం వచ్చింది. మా పార్టీపైన మా నాయకుడ్డిపైన ఎందుకు ఇంత ఇంట్రెస్ట్ చూపిస్తున్నారని అడిగితే,

نہیں نہیں صاحب! تلنگانہ میں بہت ترقی ہو رہی ہے اور بہت سی اسکیمات چلائی جا رہی ہیں، وہ ضرور ہر جگہ ہونی چاہئیں۔ ایک اور بڑی بات یہ ہے کہ آج کسانوں کے بارے میں سوچنے والا کوئی بھی قائد نہیں ہے، سب تو ترقی infrastructure اور development کے بارے میں بات کرتے ہیں لیکن آج کل کسانوں کے بارے میں سوچنے والی پارٹیاں بہت کم ہو گئی ہیں۔

అని చెప్పి చెప్పిన మాట వారి నోట వినడం జరిగింది. రెండు రోజుల క్రితం విశాఖపట్నంలో నా మిత్రుడి పెండ్లి ఉంటే అక్కడికి వెళ్లాను. అక్కడినుండి తిరిగి వస్తుంటే, ఫ్యాషన్ టెక్నాలజీ సంస్థను నడిపిస్తున్నటువంటి ప్రదీప్ అనే కుర్రాడు కలిశాడు. ఆయనకు హైదరాబాద్‌లో, విజయవాడలో మరియువైజాగ్‌లో సంస్థలున్నాయని తెలిసింది. అతను నా పక్కసీట్లో కూర్చున్నాడు. మామూలుగా నేను నా మిత్రుడు మాట్లాడుకుంటుంటే, అతను మమ్మల్ని చూసి మీరు ఎక్కడ అని పరిచయం చేసుకొని, మేము హైదరాబాద్ అని చెప్పగానే మీరు చాలా అదృష్టవంతులు సార్, హైదరాబాద్ చాలా బ్రహ్మాండంగా అభివృద్ధి చెందుతోంది. మాకు కెసిఆర్ లాంటి నాయకుడు ఉంటే చాలా బాగుండేది, కెటిఆర్ లాంటి నాయకుడు మాకు ఐటి మినిస్టర్‌గా ఉండి ఉంటే మా వైజాగ్‌కి కూడా అనేక ఐటి కంపెనీలు వచ్చేవని అతను చెప్పాడు. అవి మన మాటలు కాదు అధ్యక్షా. అదంతా ప్రజల్లో నుండి వస్తున్నటువంటి స్పందన అధ్యక్షా. ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి చెందుతోంది అంటుంటే, నిజంగానే కెసిఆర్ లాంటి నాయకుడు మా రాష్ట్రానికి ఉంటే పోలవరం లాంటి ప్రాజెక్ట్ ఈపాటికి ఎప్పుడో పూర్తయ్యేదని ఆంధ్రప్రదేశ్ ప్రజలు అంటున్నారు.

మీకు హైదరాబాద్ ఒకటే ఉంది. కానీ, మాకు విజయవాడ, రాజమండ్రి, కాకినాడ, తిరుపతి మరియు విశాఖపట్నం లాంటి నగరాలున్నాయి. అన్ని నగరాలు పెద్ద నగరాలే. కానీ, మేము అభివృద్ధి చెందలేక పోతున్నాం, మాకు నాయకత్వ లోపం ఉంది. కెసిఆర్ లాంటి నాయకుడు మా రాష్ట్రానికివస్తే ఖచ్చితంగా ప్రజల యొక్క ఆదరణ ఉంటుందని చెప్పడం జరిగింది. అధ్యక్షా, ఇవన్నీ కూడా మన పనితనానికి నిదర్శనమని నేను తెలియజేస్తున్నాను. ఇదేదో ఉత్తుత్తి మాటలతో వస్తున్నటువంటి స్పందన కాదు అధ్యక్షా.

10.50 ఉ. అధ్యక్షా, ఈ రోజు హైద్రాబాదు నగరం అంతర్జాతీయ స్థాయిలో అనేక ప్రశంసలు, అవార్డులు, గుర్తింపులు తెచ్చుకుంటున్న సంగతి ఈ సందర్భంగా మీకు గుర్తుచేస్తున్నాను. ఇటీవల సౌత్ కొరియా ప్రపంచ వ్యాప్తంగా ఉన్నటువంటి నగరాలలో పచ్చదనానికి ప్రాధాన్యత ఇస్తూ, పచ్చదనాన్ని ప్రోత్సహించి గ్రీన్ సిటీగా ఏ నగరం ముందు ఉంటుందో అని పోటీ పెడితే, ఆ పోటీలో Green City of the Worldగా మన హైద్రాబాదు నగరానికి అవార్డు వచ్చినందుకు నేను గర్వపడుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకువచ్చిన హరితహారం కార్యక్రమం ఫలితంగా ఈరోజు దేశవ్యాప్తంగానే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న నగరాలతో పోటీపడి అవార్డు తెచ్చుకున్నాము. దానికంటే గర్వకారణం ఇంకేముంటుందని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. అధ్యక్షా, ఇలా ఎన్నేన్నో అంశాలకి మనం ఆతిథ్యం ఇస్తున్నాము. రాబోయే 11వ తారీఖున మన నగరంలో జరిగే "ఫార్ములా ఈ-కార్ రేసింగ్"లో వరల్డ్ ఛాంపియన్ షిప్‌కి మనం ఆతిథ్యం ఇస్తున్నందుకు నేను చాలా సంతోషిస్తున్నాను, గర్వపడుతున్నాను. ప్రపంచంలో పెద్ద పెద్ద నగరాలలో జరిగేటువంటి ఆ పోటీలు మన భారతదేశంలో వేరే నగరాలలో కాకుండా హైద్రాబాదు నగరానికే తీసుకు వచ్చినందుకు, అందుకు కృషిచేసినటువంటి గౌరవ పురపాలక

శాఖా మంత్రులు, ఐటి శాఖా మాత్యులు శ్రీ కెటీఆర్ గారికి నేను మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అనేక దేశాల నుంచి వచ్చి ఈ పోటీల్లో పాల్గొంటారు. ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు వస్తుంది. నేను రెండు నెలల క్రితం ఆ పోటీలను చూడటానికి వెళ్ళినపుడు పోటీల్లో పాల్గొనడానికి చెన్నై, పూణే లాంటి అనేక నగరాలనుంచి వచ్చిన యువకులతో నేను సంభాషించాను. వారు మన తెలంగాణ ప్రభుత్వాన్ని ఎంతో పొగుడుతున్నారు అధ్యక్షా. మేము గతంలో విదేశాలకు వెళ్ళి ఎన్నో లక్షల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టుకుని ఈ పోటీల్లో పాల్గొనే వాళ్ళం, కానీ ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం మాకు ఈ చక్కటి అవకాశాన్ని కలిగిస్తున్నందుకు మా తరపున మీరు గౌరవ ముఖమంత్రిగారికి ధన్యవాదాలు చెప్పమని ఆ యువకులు చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా నేను మీకు గుర్తు చేస్తున్నాను అధ్యక్షా. అంతేకాదు ఇప్పుడు జి-20 సదస్సు జరుగుతోంది. దానికి మన దేశమే ఆతిథ్యం ఇస్తున్నది. దాని సన్నాహకసమావేశాలకు మన కేంద్రం హైద్రాబాదు నగరాన్ని ఎంచుకుందంటే అంతర్జాతీయంగా మన నగరానికి ఉన్న బ్రాండు ఏమిటో తెలుస్తుందని ఈ సందర్భంగా నేను మీకు మనవి చేస్తున్నాను. అధ్యక్షా, ఈ రకంగా ఒకటి కాదు రెండు కాదు, ఈ రోజు యాదాద్రి గురించి గవర్నరుగారి ప్రసంగంలో చెప్పారు. ఎప్పుడో పండగలప్పుడో లేదా వారాంతాలలో శని,ఆదివారాలలో మాత్రమే రద్దీగా ఉండే యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి ఆలయం ఇప్పుడు ప్రతి రోజూ భక్తులతో కిట కిట లాడుతుంది. ఎవరెనా టూరిస్టులు హైద్రాబాదుకు వస్తే మొదట యాదగిరిగుట్టకు వెళ్ళి లక్ష్మీనరసింహ స్వామిని దర్శనం చేసుకుని వస్తున్నారు. దీనికి కారణం మన ముఖ్యమంత్రిగారి లక్ష్మీనరసింహ స్వామి ఆలయ పున:నిర్మాణం అని చెప్పక తప్పదు. చక్కటి దివ్యక్షేత్రం. అది ఈరోజు దేశ వ్యాప్తంగానే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉన్నటువంటి భక్తులకు కూడా చక్కటి పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందేట్లు చేసిన ఘనత గౌరవ ముఖ్యమంత్రిగారికే దక్కుతుందని చెప్పకతప్పదు. అధ్యక్షా, కాళేశ్వరం ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు కలిగినటువంటి ప్రాజెక్టు. నీటిని 80 మీటర్లసముద్ర మట్టం నుంచి 600 మీటర్లసముద్ర మట్టానికి తీసుకువచ్చి లక్షల ఎకరాలకు సరఫరా చేస్తుంటే, ప్రతిపక్షాల వారు దానిలో ఉన్నటువంటి లోపాలు వెతికి దానిని అప్రతిష్ట పాలు చేయడానికి కోడిగుడ్డు మీద ఈకను పీకే ప్రయత్నాలు చేస్తున్నారు. ఆ ప్రయత్నాలను మానుకోవాలి. ప్రపంచమంతా గుర్తించి మన రాష్ట్రం నుంచి మెళకువలను నేర్చుకుంటూవుంటే, దానిని ప్రోత్సహించకపోగా ఆటంకాలు సృష్టించి, అప్రతిష్ట పాలు చేసే ప్రయత్నాలు చేస్తున్నారు. అది మంచి పరిణామం కాదు, మన రాష్ట్రానికి అది మంచిది కాదు అధ్యక్షా. ఈరోజు ప్రజలందరూ సంతోష పడుతున్నారు, ప్రతిఫలాలు వస్తున్నాయి, కానీ ఎందుకో ప్రతిపక్షాల కళ్ళల్లో రక్తం కారుతోంది,ఎందుకో అర్థం అవడంలేదు. ఇటువంటి మంచి ప్రాజెక్టులు ఉన్నప్పుడు మన రాష్ట్రం, మన ప్రజలు బాగుండాలి అని కోరుకోవాలి తప్ప, దాన్ని తప్పుగా మాట్లాడే ప్రయత్నం చేయకూడదు. రాజకీయంగా మాట్లాడొచ్చు కానీ తప్పులను ఎత్తి చూపడం, స్టేట్‌మెంట్లు ఇవ్వడం, కోర్టులకు పోవడం ఇవన్నీ కరెక్టు కాదు. ఎన్ని ఆటంకాలు, అడ్డంకులు వచ్చినా కానీ అన్నీ తెల్చుకుంటూ వచ్చాము అధ్యక్షా, ఒకటి కాదు రెండు కాదు. ఈరోజ యాదాద్రి కానీయండి, కాళేశ్వరం ప్రాజెక్టు కానీయండి, పోలీస్ కమాండ్ కంట్రోల్ కానీయండి, దాదాపు 9,80,000 సిసి కెమెరాలు హైద్రాబాదు నగరంలో పోలీస్ కమాండ్ కంట్రోల్ వారు అమర్చారు. భారతదేశంలో ఏ నగరంలో ఇలా లేదు. అధ్యక్షా, సెక్రటేరియట్‌ని కూడా ఎంతో బ్రహ్మాండంగా నిర్మిస్తున్నారు. సెక్రటేరియట్ వద్దు, దాన్ని కూల్చి కట్టడం అవసరమా, డబ్బులు వృధా అవసరమా? అన్నవాళ్ళు ఇప్పుడు ఏమి చేయాలో అర్థం కాక అనేక రకాలైన

అభాండాలు మోపే ప్రయత్నం చేస్తున్నారు. సెక్రటేరియట్ కట్టారు దాని లోపలకి ఎవరినీ రానీయరంట, ఒక్క ముఖ్యమంత్రిగారికోసమే దానిని కట్టారట.. అరే, ఏమిటిది అధ్యక్షా. ఇదంతా తప్పుడు ప్రచారం. చక్కటి సెక్రటేరియట్‌ని నిర్మించి దానికి బాబా సాహెబ్ అంబేడ్కర్ గారి పేరు పెట్టడం నిజంగా అందరూ కూడా హర్షించదగిన విషయం. త్వరలోనే అది ప్రారంభం కాబోతుంది, దానిని అందరం స్వాగతించాల్సిన అవసరం ఉంది. ఈ రోజు తెలంగాణ రాష్ట్రం విద్య, వైద్య అన్ని రంగాలలో రాణించుకుంటూ ముందుకుపోతున్నాము. Telangana State stands as the top most in the Country in the number of medical seats per lakh of population. ఈ రకంగా మనం ఆరోగ్యానికి కూడా ప్రాధాన్యత ఇస్తున్నాము. కేంద్రం నుంచి మనకు సహకారం లభించినా లభించకపోయినా గౌరవ ముఖ్యమంత్రిగారు మన రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకుంటూ పోతూ, పనరులను కూడా అభివృద్ధి చేసుకుంటూ, మనకు న్యాయంగా రావాల్సిన నిధులపై ఎన్ని అడ్డంకులు సృష్టించినా కూడా ఒకటొకటి చేసుకుంటూ ముందుకుపోతున్నారు. అధ్యక్షా, మొన్న ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో మనకు మినిమం 50 నుంచి 60 వేల కోట్లు పెడతారు అనుకున్నాను...

మిస్టర్ స్పీకర్ :- అది బడ్జెట్‌లో మాట్లాడండి.

శ్రీ కె.పి.వివేకానంద్ :- అధ్యక్షా, అప్పర్‌భద్రకు 5300 కోట్లు ఇచ్చారు. మనకు రూపాయి ఇవ్వలేదు. ఇవ్వకపోయినా మనది మనం సొంతంగా చేసుకుంటూ పోతున్నాము. బిజెపి వాళ్ళు కేంద్రంలో ఒట్టి మాటలే చెపుతారని నాకు అర్థమైంది అధ్యక్షా. ఎలాగో తెలంగాణా రాష్ట్రంలో బిజెపి గెలిచేది లేదు, ఒకటో రెండో సీట్లు వస్తాయి కాబట్టి ఆ రాష్ట్రానికి డబ్బులు ఇవ్వడం ఎందుకని వారు ఊరుకున్నారని నాకు అర్థం అయింది అధ్యక్షా. అంతేకాదు ఈరోజ ఐటి దాడులు– ఈ ప్రస్తావన ఖచ్చితంగా సభ దృష్టికి తీసుకురావాలి. కొన్ని రోజుల క్రితం ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి గాంచిన హిండన్‌బెర్గ్ అనే ప్రముఖ రీసెర్చ్ సంస్థ అదానీ కంపెనీ అవకతవకలపై ఒక ప్రకటన ఇచ్చింది. .. ఇంత ప్రశాంతంగా రాష్ట్రం ప్రగతి వైపు వెళుతూ, దేశానికి ఆదర్శవంతమైన రాష్ట్రంగా ముందుకు వెళుతుంటే, రాష్ట్రంలో రావలసిన నిధులు ఇవ్వకుండా అడ్డంకులు సృష్టించుకుంటూ రాజ్యాంగబద్ధంగా వచ్చే నిధులు ఇవ్వకుండా అడ్డంకులు సృష్టిస్తున్నారనే విషయం సభకు, ప్రజలందరికీ తెలుసు. అది కాకుండా ఈరోజు రాష్ట్రంలో ఐటి దాడులు జరుగుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాదు నగరంలోనే వ్యాపారం నడుస్తున్నది.

11.00 ఉ. **మిస్టర్ స్పీకర్** :- సబ్జెక్ట్ గురించి మాట్లాడండి.

శ్రీ కె.పి. వివేకానంద్ :- అధ్యక్షా, రాష్ట్రంలో ప్రగతి జరగకూడదు అని వాళ్లు భావిస్తూ, మన ప్రగతికి అడ్డుపడుతున్నారు. ఐటి దాడులు మన దగ్గరే ఎందుకు జరుగుతున్నాయి? మన రాష్ట్రం పురోగతి సాధిస్తున్నది. కేసీఆర్‌గారు దేశ రాజకీయాల్లో ముందుకు రాబోతున్నారు. ఇక్కడ అడ్డంకులు సృష్టించాలని ప్రయత్నాలు జరుగుతున్నాయి అధ్యక్షా. వాస్తవం చెబుతున్నాను. గుండెలు మండుతున్నాయి అధ్యక్షా.

వీళ్లకు ఆశీర్వాదమో, శాపమో తెలియదు కాని, కేసీఆర్‌గారు దేశ రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఖచ్చితంగా వారు ముందుకు వెళతారు. రాష్ట్రాలకు కేంద్రం చేస్తున్న అన్యాయాల గురించి ఎదిరించి, మాట్లాడిన నాయకుడు దేశంలో ఎవరన్నా ఉన్నారా అంటే అది మన కేసీఆర్‌గారు మాత్రమే. వారికి అడ్డంకులు సృష్టించే ప్రయత్నాలు నేడు కేంద్రం చేస్తున్నది. కేంద్రంలో నాయకులు గొప్పగా చెప్పుకుంటుంటారు మాకు ఇన్ని సీట్లున్నాయి, మాకు అన్ని సీట్లున్నాయి అని. వారు ఎక్కడనుంచి ప్రారంభం చేశారో తిరిగి వారిని అక్కడికి తీసుకెళ్లే సత్తా, సామర్థ్యం ఉన్న

నాయకుడు కేసీఆర్‌గారు. వాళ్లు 1984లో రెండు సీట్లతో స్టార్ట్ అయ్యారు. ఖచ్చితంగా మళ్లీ వాళ్లు అక్కడికే పోయే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని చెబుతున్నాను అధ్యక్షా. నేను ఐటి దాడుల గురించి ఎందుకు చెబుతున్నానంటే మనం ఇంత ప్రగతి సాధిస్తుంటే, ఈ రోజు మనం హిండెన్ బర్గ్ వాళ్లు చెప్పినదాని గురించి మాట్లాడుకోవాలి. ఈ సభలో చర్చించుకోవాలి అధ్యక్షా.

ఇప్పుడు కాదు అధ్యక్షా, మన దగ్గర హిండెన్‌బర్గ్ వాళ్ల స్టేట్‌మెంట్ రాకముందే మనం మనవి చేశాం. మనం ఎత్తి చూపాం. నవంబర్ 24, 2021లో ఫెర్నాండో అని శ్రీలంక ఎలక్ట్రిసిటి చీఫ్ అధ్యక్షా. చాలా క్లియర్‌కట్‌గా, ఓపెన్ స్టేట్‌మెంట్‌లో ఆయన ఏం చెప్పారంటే శ్రీలంక President summoned me and said India's Prime Minister Modi is pressurizing me to handover the project to Adani Group. అధ్యక్షా, సాక్ష్యాత్తు ప్రధాన మంత్రియే శ్రీలంక ప్రధాన మంత్రితోటి ఫైట్ చేసి, ఆ ప్రాజెక్టుని ఎవరికి ఇవ్వమంటున్నాడు? అదాని గ్రూప్‌కి ఇవ్వమంటున్నాడు అధ్యక్షా. ఇది సిగ్గుచేటు. దేశ ప్రజలని అవమానించినట్లు అధ్యక్షా.

మరొక స్టేట్‌మెంట్ అధ్యక్షా. Dow Jones had given the statement: Removal of Adani Enterprises from Dow Jones Sustainability Indices. Dow Jones Indices will make the following changes to the Dow Jones Sustainability Indices effective from Tuesday, the 7th day of February, 2023. వీళ్లని అంతర్జాతీయ స్థాయి కంపెనీలు తీసివేస్తుంటే, మన దేశంలో ఎందుకు రిజెక్ట్ చేయడం లేదు? ప్రధాన మంత్రిగారి జేబు సంస్థలకి మాత్రం ఈడీ దాడులు ఉండవు, ఐటి దాడులు ఉండవు. వారి మీద ఏ రకమైన ఎంక్వైరీలు ఉండవు. కాని కష్టపడి పూలు, పాలు అమ్ముకుంటున్న వాళ్లమీద, కాలేజీలు నడుపుకుంటున్న వారిపైన, పరిశ్రమలు నిర్వహిస్తున్న వారి పైన ఐటి దాడులు చేసుకుంటూ, బిల్డర్స్ మీద దాడులు చేసుకుంటూ ఇబ్బందులు పెడుతున్నారు. ఇది వారి కళ్లకు కనబడడం లేదా అని అడుగవలసిన అవసరం ఉందని మనవి చేసుకుంటున్నాను. రాష్ట్రంలో అలజడి సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. ఈరోజు దేశాన్ని నడిపించే మొదటి ఐదు రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్రం ఉందని చెప్పడానికి గర్వపడుతున్నాను అధ్యక్షా.

కాని మనకు న్యాయంగా ఇవ్వవలసిన వాటిని ఇవ్వకుండా, రావలసిన వాటిని ఆపుకుంటూ, ఫండ్స్ ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడం గురించి ఈరోజు ప్రశ్నించవలసిన అవసరం ఉంది అధ్యక్షా.

ఈరోజు గవర్నర్‌గారి ప్రసంగం చాలా స్పష్టంగా, చాలా క్లారిటిగా, ఉన్నది ఉన్నట్లు, కళ్లకు కట్టినట్లుగా ఉంది. ఈ విషయం దేశం అంతా అర్థం అవుతున్నది కాని, మన రాష్ట్రంలో ఉన్న విపక్షాలకు అర్థం కావడం లేదు. రాజకీయం చేయవచ్చుకాని, కనపడేది కనపడనట్లు చేయడం చాలా బాధాకరం అధ్యక్షా. అన్ని పనులు కూడా మనం దాదాపు ఇప్పటికే పూర్తి చేసుకుని, మంచి పేరు తెచ్చుకున్నాము. Conclusion of the Governor's Speech was: Telangana model development is being discussed everywhere in the Country.వారి నాయకత్వంలో పనిచేస్తున్నందుకు మేము గర్వపడుతున్నాము. దేశవ్యాప్తంగా కేసీఆర్‌గారి నాయకత్వాన్ని ప్రజలు కోరుకోవడం ఇప్పుడిప్పుడే మొదలైంది. తప్పకుండా మంచి రోజులు రాబోతున్నాయని మనవి చేసుకుంటూ, గవర్నర్‌గారి ప్రసంగాన్ని నేను సమర్థిస్తూ, మన సీనియర్ శాసన సభ్యులు శ్రీ సండ్ర వెంకట వీరయ్యగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ, నేను సెలవు తీసుకుంటున్నాను. జై తెలంగాణ, జై హింద్, జై కేసీఆర్.

SRI AKBARUDDIN OWAISI (Chandrayangutta) :- Hon'ble Speaker Sir, I take this opportunity to speak on the Motion of Thanks on the Governor's Address. Hon'ble Speaker Sir, the Governor's Address to the Joint Session of State Legislature is significant for several reasons. In the year 2022, we missed the Governor's Address for reasons known to one and all. Let bygones be bygones. It is a good beginning for the relationship between two top constitutional functionaries in the State. However, compared to her previous address to the State Legislature dt.15.3.2021 which consisted of 42 pages, her latest address is down to only 20 pages. I am sure in the last two years, Telangana has achieved significant progress but this has not been truly reflected in the current address of the Hon'ble Governor, which is quite brief on both facts and figures I would say. Moreover this address is notable not for what it says but for what is missing or omitted I would say. The Governor's Address which reflects the view of the State Government is silent on the step motherly treatment being meted out to Telangana State by the BJP Government at the Centre. This has not been mentioned Sir. There was not even a murmur of protest against deliberate targeting or injustice done to Telangana by BJP regime. I am so saddened to say that before me 2 speakers have spoken but none of them have spoken

کسی نے اس بات پر آواز نہیں اٹھائی کہ کس طریقہ سے تلنگانہ کا حق چھینا جا رہا ہے اور تلنگانہ کو اس کے حق سے محروم کیا جا رہا ہے۔ یہ بات بھی نہیں بتائی گئی کہ ٹیکسوں اور مختلف ذرائع سے کتنا پیسہ ریاست تلنگانہ سے مرکزی حکومت کو حاصل ہو رہا ہے اور پلٹ کر تلنگانہ کو کیا مل رہا ہے، اس کا بھی گورنر کے خطبہ میں نہ تذکرہ کیا گیا نہ بولا گیا۔

The Hon'ble Chief Minister and other functionaries have been quite vociferous and quite aggressive.

جب بھی ٹی وی میں آتے ہیں یا پبلک میٹنگس میں جاتے ہیں، بار بار کہتے ہیں۔۔۔

బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ఈ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉన్నది. అనేక రకాలైన కొత్త కార్యక్రమాలు తీసుకొచ్చామని గవర్నర్ గారి నోట చెప్పించారు. అందులో ఒకట్రెండు విషయాలను నేను మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకొస్తున్నాను. చాలా కాలం క్రితం రాష్ట్ర ముఖ్యమంత్రిగారి మాటలు నమ్మి గొల్ల కుర్మలందరికి గొర్రెలు, మేకలు పంపిణీ చేస్తారనే ఉద్దేశంతో డి.డి.లు కట్టి సుమారు మూడు,నాలుగు సంవత్సరాలుగా అనేకమంది గొర్రెల కాపలాదారులు ఎదురు చూస్తున్నారు. ఈ పథకానికి సంబంధించి గవర్నర్‌గారి ప్రసంగంలో రాకపోవడం అనే విషయాన్ని నేను మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను. నీటి సంపదను బాగా అభివృద్ధి చేస్తున్నాము, మత్స్యకారులను ఆదుకుంటున్నామని ఒకదశలో ముఖ్యమంత్రిగారు ఒకమాట అన్నారు. మీరు ప్రాజెక్టులు కడుతున్నారు కదా, వాటి వెంబడి కాలువలు వస్తున్నాయి కదా, ఈ కాలువలలో కూడా చేపల పెంపకానికి అవకాశం ఇస్తారా అని అడిగితే ముఖ్యమంత్రిగారు పెద్ద మనసుతో కాలువలలో కూడా చేపలను పెంచుకోవడానికి అవకాశం ఇస్తామని చాలా స్పష్టంగా ప్రకటించడం జరిగింది. రెండు సంవత్సరాల క్రితం నా నియోజకవర్గంలో నిర్మించిన మల్లన్నసాగర్ ప్రాజెక్టును గౌరవ ముఖ్యమంత్రిగారు వారి చేతుల మీదుగా ప్రారంభించి 10టిఎమ్‌సిల నీటిని ఆరోజు మల్లన్నసాగర్‌లోకి వదలడం జరిగింది. అది పూర్తైన ఏడాది

తర్వాత మరో 5 టిఎమ్‌సిల నీటిని మల్లన్నసాగర్‌లోకి వదలడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రాతినిధ్యం వహిస్తున్న సిద్ధిపేట జిల్లాలో రంగనాయకసాగర్ ప్రాజెక్టులో నాలుగు సంవత్సరాలక్రితం చేపలను వదిలారు. కానీ మత్స్యకారులకు చేపలను పట్టుకోవడానికి అవకాశం కల్పించడం లేదు. అదేరకంగా కొండపోచమ్మసాగర్‌లో కూడా చేపలు వేసుకోవడానికి మత్స్యకారులకు అవకాశం ఇచ్చారు. కానీ మల్లన్నసాగర్‌లో 12గ్రామపంచాయతీలు మునిగి 76 మత్స్యకారుల సొసైటీలు మునిగిపోయినా ఈ రోజుదాకా అందులో చేపలు వేసుకోవడానికి అవకాశం ఇవ్వడం లేదు. కొత్తమత్స్యకారుల సొసైటీలను రిజిస్టర్ చేయడానికి అవకాశం ఇవ్వడం లేదు. బడుగు,బలహీన వర్గాలకు సంబంధించి పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా 29వ రాష్ట్రంగా ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రం నూటికి ఎనభై అయిదు శాతం ఉన్న బి.సి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల సంక్షేమానికి పని చేస్తుందని గౌరవ ముఖ్యమంత్రిగారు జూన్,2014నాడు ఇదే నిండు సభలో చెప్పినట్లు ఆ రకంగా ఆయా వర్గాలకు సముచిత న్యాయం జరగట్లేదేమోననే విషయాన్ని మీ ద్వారా సభ దృష్టికి తీసుకొస్తున్నాను.

గత ఏడాది బడ్జెట్‌లో గౌరవ ఆర్థిక మంత్రివర్యులు సుమారు రూ.17,800కోట్లలను "దళిత బంధు" పథకానికి కేటాయించామని చెప్పడం జరిగింది. పెలైట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన ఒక్క నియోజకవర్గం మినహా మిగతా 118 శాసనసభ నియోజకవర్గాలలో, నియోజకవర్గానికి వంద మాత్రమే ఇచ్చారు. అందులో ఒకసారి ఎమ్మెల్యేగారిని లిస్ట్ ఇవ్వమంటున్నారు. మరొకసారి కలెక్టర్లకు అధికారం అని అంటున్నారు. ఈ విషయంలో ఇప్పటివరకు క్లారిటీ రావడం లేదు. ప్రతిపక్షశాసనసభ్యులు ఉన్న నియోజకవర్గాలలో అందుకు సంబంధించిన గైడ్‌లైన్స్ కూడా మరింత స్పష్టంగా వచ్చే విధంగా చూడాలని మీ ద్వారా నేను గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను. "దళిత బంధు" పథకాన్ని అన్ని నియోజకవర్గాలకు విస్తరింపచేసి అందరికి కూడా ఇవ్వాలని, ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన నియోజకవర్గంలో సెకండ్ ఇన్‌స్టాల్‌మెంట్ ఇంకా రాలేదనే విషయాన్ని కొంత మంది మా దృష్టికి తీసుకురావడం జరిగింది. ఎక్కడైతే పెద్దవాహనాలు కొనుగోలు జరిగాయో వాళ్లకు మాత్రమే ఇచ్చారు. కానీ పౌల్ట్రీ పెడ్స్ వేసుకున్న చోట, కిరాణాషాపులు పెట్టుకున్న దగ్గర లేదా ఇతర వస్త్ర వ్యాపార సముదాయాలు పెట్టుకున్న చోట ఇంకా రెండవ ఇన్‌స్టాల్‌మెంట్ రాలేదనే విషయాన్ని మీ ద్వారా గౌరవ పెద్దలందరికి తెలియజేయాలని కోరుతున్నాను.

73,74వ సవరణ ద్వారా గౌరవ స్థానికసంస్థల ప్రజాప్రతినిధులందరిని కూడా మనం బాగా చూసుకుంటామని పల్లెలు బాగుపడ్డ రోజే భారతావని బాగుంటుందని గతంలో గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు. స్థానికంగా వారు కోఆపరేటివ్ సొసైటీ ఛెర్మన్ నుంచి వారి రాజకీయ జీవితాన్ని ప్రారంభించి నాలుగు దశాబ్దాలుగా నేను ప్రజలలో ఉన్నాను, ప్రజల సమస్యలన్నీ తెలిసిన వ్యక్తిని నేను, అందరి సమస్యలను నేను అడ్రస్ చేస్తానని చెప్పిన గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ సభలో ఉండగానే తాము చేసిన పనులకు బిల్లులు రావడం లేదని తమ కుటుంబ ఆస్తులను తనఖా పెడుతున్నామని, దాని వల్ల ఇబ్బందులు వస్తున్నాయని కొంత మంది గౌరవ సర్పంచ్‌లు ఆత్మహత్య చేసుకోవడం అనేది ఈ ప్రభుత్వానికి శోభనీయదయ్యా! అదేరకంగా ప్రగతి భవన్ ముందుకు వచ్చి సొంత పార్టీకి సంబంధించిన సర్పంచ్‌గారు ఒకరు తన శ్రీమతి మీద పెట్రోలు పోసి అతను కూడా ఆత్మహత్య చేసుకోవాలనే ప్రయత్నం చేయడమనేది ఇంత బాగా అభివృద్ధి చెందిన బంగారు తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తుందేమో! ఇలాంటి అనేక అంశాలను గవర్నర్‌గారి

ప్రసంగంలో జోడించి ఉంటే ఇంకొంచెం బాగుండేదని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

నాకంటే ముందు మాట్లాడిన ఒకరిద్దరు సీనియర్ శాసనసభ్యులు చెప్పిన అంశాలలో ఒక అంశాన్ని నేను మీ దృష్టికి తీసుకొచ్చి ముగిస్తాను. ట్రైబల్ యూనివర్సిటీకి సంబంధించి భారతప్రభుత్వం మొన్న ప్రకటించిన బడ్జెట్‌లో ఉభయరాష్ట్రాలకు సంబంధించి ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు కోసం రూ.35కోట్ల రూపాయల నిధులను విడుదల చేసినట్లు సాక్షాత్తు బడ్జెట్‌లో మంత్రిగారు చదివి చెప్పారు. ఆ స్థలానికి సంబంధించిన సమస్య పూర్తి స్థాయిలో క్లియర్ అయితే ఆ ట్రైబల్ యూనివర్సిటీ ఎస్టాబ్లిస్‌మెంట్‌కు కూడా భారత ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలియజేస్తున్నాను. చివరగా వడ్ల కొనుగోలుకు సంబంధించి కూడా నా కంటే ముందు మాట్లాడిన కొంతమంది శాసనసభ్యులు భారతప్రభుత్వాన్ని బదనాం చేసే ప్రయత్నం చేశారు. గతంలో వ్యవసాయమంత్రిగా పనిచేశారు కాబట్టి ఈ విషయం తమరికి తెలుసు, సభ్యులందరికి కూడా తెలుసు. రాష్ట్రప్రభుత్వంలో ఉన్న పెద్దలకు,రైతన్నలందరికి ఈ మధ్యన ముఖ్యమంత్రిగారు చెప్పిన మాటలు అర్థమవుతున్నాయి. కేంద్రప్రభుత్వం ప్రతి వడ్ల గింజ కొనుగోలుకు సంబంధించి నంచులు, నూదులు, దబ్బాలు, కమీషన్లతో సహా ప్రతిదీ....

మిస్టర్ స్పీకర్:- రఘునందన్‌గారూ, పూర్తి చేయండి. చివరి అంశం అంటూ కొనసాగిస్తూనే ఉన్నారు.

శ్రీ ఎమ్.రఘునందన్‌రావు:- అధ్యక్షా, పూర్తి చేస్తాను. వడ్ల కొనుగోలుకు సంబంధించి భారతప్రభుత్వం పూర్తిగా తెలంగాణ ప్రభుత్వానికి సహకరిస్తున్నది. పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయడానికి భారతప్రభుత్వం తరపున రాష్ట్ర ప్రభుత్వానికి సంపూర్ణ సహాయసహకారాలు అందుతున్నాయనే మాట వాస్తవం. ఒక సభ్యుడు సూచన ఇచ్చారు. భారతప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఏమి ఇచ్చిందనే అంశం మీద చర్చ జరగాలని మేము కోరుకుంటున్నామన్నారు. మేము కూడా కోరుకుంటున్నాము But I feel that this is not the appropriate dais to debate on it. There is a Parliament and their Party Members are also there. They can also debate it on the Floor of the Parliament. ఈ శాసనసభలో అనేక రకాల..

మిస్టర్ స్పీకర్ :- రఘునందన్‌గారూ, మీరు కంక్లూడ్ చేయండి. ఇదే చివరి అంశం అంటూ కొనసాగిస్తూనే ఉన్నారు.

శ్రీ ఎమ్.రఘునందన్‌రావు :- అధ్యక్షా, కొత్తగా వచ్చిన సభ్యులకు అవకాశం ఇస్తే భవిష్యత్తులో సభకు మంచి జరుగుతుంది. అయ్యా ఆర్థికమంత్రిగారూ, రెండు నిమిషాలు సభాపతిగారు మాకు అవకాశం ఇచ్చారు. మాకు మాట్లాడానికి అవకాశం ఇవ్వండి. అధ్యక్షా, రెండు నిమిషాలు అవకాశం ఇవ్వండి.

MR.SPEAKER :- Please conclude.

SRI M. RAGHUNANDAN RAO :- I will try to conclude. ప్రతిపక్షం గొంతు బలంగా వినపడితేనే పాలక పక్షం..... ఈ దేశానికి స్వతంత్రం వచ్చినప్పుడు తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూగారు చెప్పిన మాట చెబుతాను. ఈ ఒక్క లైన్ చెప్పి ముగిస్తాను. పాలక పక్షంగా మేము ఇన్ని మంచి పనులు చేస్తుంటే మీరు ఎవరూ ఎందుకు చప్పట్లు కొట్టలేదని నెహ్రూ గారికి డౌట్ వస్తే, ఆ రోజు ఉన్న ప్రతిపక్షనాయకుడు ఏమి చెప్పారంటే–మీరు మాట్లాడిన ప్రతి మాటకు చప్పట్లు కొట్టడానికి ట్రెజరీ బెంచీలు ఉన్నాయి. మేము ఒక్కరమున్నా, ఇద్దరమున్నా, ఐదుగురం ఉన్నా మా గొంతు ప్రజల గొంతు, ప్రతిపక్షం గొంతు మీరు వినాలి నెహ్రూ గారూ అని భారత రాజ్యాంగనిర్మాత అంబేద్కర్ సాక్షిగా భారత పార్లమెంట్‌లో చెప్పారు.

12.40 మ. చివరగా నిరుద్యోగానికి సంబంధించి ఒక మాట అధ్యక్షా. కొన్ని నోటిఫికేషన్స్ ఇటీవల వచ్చాయి. ఆ నోటిఫికేషన్‌లో ఒకటి, రెండు సవరణలు చేస్తే మరింత మెరుగ్గా ఫలితాలొస్తాయనేది ఒక సూచన. దానివల్ల కానిస్టేబుల్, ఎస్సై ఎక్సైజ్ కానిస్టేబుల్ ఇట్లా రకరకాలైన పోస్టుల నియామకాలకి దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని రీతిలో లాంగ్ జంప్ 4 మీటర్లకు పెంచారని విద్యార్థుల్లో ఒక ఆందోళన ఉన్నది. అదే విధంగా 50, 60, 70గా ఉన్న కటాఫ్ మార్కుల విషయంలో కూడా రాష్ట్రప్రభుత్వ పెద్దలు ఆలోచించాలని, 3 ఈవెంట్స్‌లో క్వాలిఫై అయితే గతంలో వారు మెయిన్ పరీక్ష రాసుకోవడానికి అవకాశముండేది. ఈసారి కూడా నిబంధలను ఆ రకంగా సవరించి 10 నుండి 12 లక్షల నిరుద్యోగులు ఎవరైతే దరఖాస్తు చేసుకున్నారో, వారికి మెయిన్ పరీక్ష రాసుకోవడానికి అవకాశం కల్పించాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. 317 జి.ఓ.లో ఇబ్బంది పడుతున్న టీచర్లలలో భార్యభర్తలు ఒకరు ఒక చోట, ఒకరు మరో చోట 10 జిల్లాలను 33 జిల్లాలకు పెంచిన కారణం చేత మా సిద్ధిపేట జిల్లాలో భర్త పని చేస్తుంటే, నారాయణఖేడ్‌లో భార్య పని చేయవలసిన పరిస్థితి వస్తోంది.

Mr. SPEAKER :- No, because you are extending your speech. దయచేసి అర్థం చేసుకోండి రఘునందన్‌గారు. విద్యావంతులు తెలుసుకోవాలి కదా. Please conclude.

శ్రీ ఎం. రఘునందన్‌రావు :- తప్పులు మాట్లాడితే తమరు సవరిస్తారని ఆశిస్తూ, కొత్తగా శాసనసభ్యుడినైన నేను గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే ఈ తీర్మానంలో మాట్లాడే అవకాశమిచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. జై హింద్. జై భారత్.

శ్రీ పొడెం వీరయ్య(భద్రాచలం) :- అధ్యక్షా, గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే ఈ తీర్మానాన్ని ఆమోదిస్తూ, ముఖ్యంగా గవర్నర్ గారి ప్రసంగంలో పోడు భూములకు సంబంధించినవట్టా పాస్‌బుక్‌ల గురించి ప్రస్తావన రాలేదని తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ప్రత్యేకంగా గిరిజన ప్రాంతాలలో పోడు భూములకు దాదాపుగా 4 లక్షల చిల్లర దరఖాస్తులొచ్చాయి. ప్రభుత్వం కూడా హడావుడిగా ఇవన్నీ చేస్తామని చెప్పి, ఇప్పటి వరకు చేయకుండా ఆపడం జరిగింది. అంతేగాకుండా గౌరవ పంచాయతీరాజ్ మంత్రి గారికి నేను ఒకటి తెలియజేస్తున్నాను. మా భద్రాచలం పట్టణాన్ని 3 గ్రామ పంచాయతీలుగా విభజించారు. దానికి సంబంధించి తప్పకుండా 45 జి.ఓ.ని రద్దు చేసి, ఒకే గ్రామ పంచాయతీకి ఎలక్షన్స్ పెట్టాలని ఈ సందర్భంగా తమరి ద్వారా రాష్ట్రప్రభుత్వాన్ని కోరుతున్నాను. శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావు గారు మరియు మా జిల్లా మంత్రి శ్రీ పువ్వాడ అజయ్‌కుమార్ గార్లను కలిసి ఈ విషయం గురించి చెప్పడం జరిగింది. భద్రాచలం ఒక చరిత్రాత్మకమైన ప్రాంతం. భద్రాచలాన్ని 3 గ్రామ పంచాయతీలుగా చేశారు. మీరు కూడా దానిపైన ఆలోచన చేసి ఒక నిర్ణయం తీసుకొని పెద్ద గ్రామ పంచాయతీలోనే ఎలక్షన్స్ పెట్టాలని కోరుకుంటున్నాను.

అదేవిధంగా మా దగ్గర సీతమ్మ సాగర్ ప్రాజెక్టును కడుతున్నారు. దాదాపుగా 2 వేల చిల్లర ఎకరాలను ప్రభుత్వం ల్యాండ్ అక్విజిషన్‌లో తీసుకొని, 8 లక్షల రూపాయలే ఇచ్చారు. 900 ఎకరాలు కావాలని మళ్లీ ప్రభుత్వం ల్యాండ్ ఎక్విజిషన్ చేస్తున్నది. దానివల్ల గిరిజన రైతులు నష్టపోతున్నారు. దాదాపు 30 లక్షల రూపాయలు ఇచ్చినా దొరకనటువంటి భూములు అవి. మంచి ఫెర్టైల్ ల్యాండ్స్. దయచేసి వాటికి సరైన రేటు ఇప్పించవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అలాగే గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న మాలకాశినగరం అనే గ్రామం ఉంది. వారికి చాలా ఇబ్బందిగా ఉన్నది. వారికి

పునరావాసం కల్పించాలి. మొత్తం వారి భూములు ఆ ల్యాండ్ అక్విజిషన్‌లో పోతున్నాయి. సీతమ్మ సాగర్ ప్రాజెక్టులో వారందరికీ కొత్తగా పునరావాసం కల్పించి, హౌజింగ్ ప్రోగ్రాం కూడా చేసి వారికి ఏమేమి కావాలో అవన్నీ చేయవలసిన అవసరముందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

గిరిజన ప్రాంతాలలో సమస్యలన్నీ అలాగే ఉన్నాయి. మంచి నీటి సమస్య గురించి మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. వందలాది గూడెంలలో నీళ్లు రావడం లేదు. అక్కడ నీటి సదుపాయం కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా తమరి ద్వారా కోరుతూ, ఈ అవకాశమిచ్చినందుకు తమరికి, ప్రభుత్వానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

MR. SPEAKER :- Now, I request Sri. K.T. Rama Rao, Minister for Information Technology and Municipal Administration to give reply to Motion of Thanks on the Address of the Governor.

శ్రీ కె. తారక రామారావు(సిరిసిల్ల) :- ధన్యవాదాలు అధ్యక్షా. గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలో గౌరవ సభ్యులు సండ్ర వెంకటవీరయ్య గారు, కె.పి. వివేకానంద్‌గారు, అక్బరుద్దీన్ ఓవైసి గారు, జయప్రకాశ్ రెడ్డి గారు, రఘునందన్‌రావు గారు, పాడెం నీరయ్య గార్లు పాల్గొన్నారు, వారందరికీ ధన్యవాదాలు. మాట్లాడిన కొంత మంది సభ్యులు విలువైన సూచనలు చేశారు. వారికి కూడా ధన్యవాదాలు. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి సారథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత... ఎందుకంటే, ఈ సంవత్సరం చివరిలో ఎన్నికలున్నాయి. కాబట్టి రెండవ టర్మ్‌లో ఈ చివరి బడ్జెట్ సమావేశాల్లో గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం మీద ప్రభుత్వం తరపున సమాధానం చెప్పే అవకాశం నాకు ఇచ్చినందుకు ఇది నా అదృష్టంగా భావిస్తూ, గౌరవ పెద్దలు ముఖ్యమంత్రి గారికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ, ఈ ఎనిమిదిన్నర ఏళ్ల స్వపరిపాలన, సుపరి పాలన యొక్క ఫలాలు దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ ప్రగతి ప్రస్థానాన్ని మళ్లీ ఒకసారి పునశ్చరణ చేసుకునే అవకాశం కలిగినందుకు, కలిగించినందుకు తమరికి కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఈ ఎనిమిదిన్నర సంవత్సరాల్లో జరిగిన అభివృద్ధి, సంక్షేమం ఇతర కార్యక్రమాలను తమరి ద్వారా గౌరవ సభ్యుల దృష్టికి, రాష్ట్రప్రజల దృష్టికి కూడా తీసుకువెళ్లడం నా బాధ్యతగా నేను భావిస్తున్నాను. అధ్యక్షా, ప్రతిపక్షం అనే మాటలో ప్రతీ సందర్భంలో పక్షపాతంగా వ్యవహారం చేయాలి, ప్రతీ సందర్భంలో విమర్శ కోసమే విమర్శ చేయాలనేది ఏమీ లేదు. మా జయప్రకాశ్ రెడ్డి గారు ఇప్పుడు చెప్పారు. కొన్ని కార్యక్రమాలు బాగా జరుగుతున్నాయన్నారు. చాలా సంతోషం. వారికి ధన్యవాదాలు. గౌరవనీయులు...2**** అక్బరుద్దీన్ ఓవైసి గారు కూడా చెప్పారు. మంచి చేసినప్పుడు సమర్థిస్తాం.

حکومت اگر اچھا کام کرے تو ہم اس کی تعریف کریں گے اور اگر کچھ غلط ہوا تو اس کے بارے میں بھی ذکر کریں گے اور بتائیں گے۔

అని చెప్పారు. చాలా సంతోషం. దురదృష్టం ఏంటంటే, మా సోదరుడు కేంద్ర ప్రభుత్వానికి ఇక్కడ ప్రతినిధిగా వకాల్తా పుచ్చుకొని మాట్లాడుతున్న వకీల్‌సాబ్, గౌరవనీయులు రఘునందన్‌రావు గారి గురించి కొంత ఆశించాను. మొదటిసారి బడ్జెట్‌లో మాట్లాడుతున్నారు, వారి శాసనసభ పక్షానికి నాయకులు ఎవరో తెలియదు గాని, కాకపోతే మొదటిసారి మాట్లాడుతున్నప్పుడు ఏమైన చెబుతాడని అనుకున్నాను. ఆయన మాటలన్ని విన్న తర్వాత నాకు ఏమనిపించిందంటే, అందులో ఆయన రైతుల మీద కురిపించిన అపారమైన ప్రేమ, నిరుద్యోగుల మీద కురిపించిన

2**** expunged as order by the Chair.

కరుణ ఇవన్నీ చూసిన తర్వాత ముఖ్యమంత్రి గారు ఒక మాట అన్నారు. అది గుర్తొచ్చింది. కేంద్ర బడ్జెట్ చూసిన తర్వాత ముఖ్యమంత్రి గారు అన్న మాట. సరుకు లేదు, సబ్జెక్టు లేదు, బబ్రాజమానం, భజ గోవిందం అని అన్నారు. మీరు చెప్పింది కూడా అలాగే ఉంది. ఇప్పుడేమి లేదు. లేని ప్రేమను కురిపించి, లేనిదేదో ఉన్నట్లు చూపెట్టి ఊకదంపుడు ఉపన్యాసమిచ్చారు. మీకు కూడా ధన్యవాదాలు. చాలా గొప్పగా మాట్లాడారు. మీరు చెప్పినవన్నీ కూడా ఉన్నాయి. దుబ్బాక ఉప ఎన్నికల సందర్భంగా మీరు ప్రత్యేకంగా ప్రకటించిన మ్యానిఫెస్టో గురించి కూడా నేను చెబుతాను. గెలిచిన మరుక్షణం నుంచే ఏమేమి అమలు చేస్తామన్నారో అవన్నీ కూడా గుర్తు చేయాల్సిన బాధ్యత నా మీద కూడా ఉందని నేను అనుకుంటున్నాను.

అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పడమంటే ఇంతటి అభివృద్ధికి కారణమైన, ఇంతటి అభివృద్ధికి దోహదపడ్డ తెలంగాణ రాష్ట్రంలోని ప్రతీ వర్గం యొక్కప్రజలకు మనం హృదయపూర్వకంగా ధన్యవాదాలు చెప్పాల్సిన అవసరముందని నేను భావిస్తున్నాను. తెలంగాణ ఈరోజు భారతదేశంలో సముజ్వల స్థానానికి ఎదిగిందంటే భారతదేశానికే ఒక దిక్సూచిగా, పదేళ్లు దాటని ఈ పసిగుడ్డు ఈరోజు భారతదేశానికే దారిచూపే ఒక దీపస్తంభంలా, ఒక torch bearer గా మారిందంటే తప్పకుండా మనందరం కూడా తెలంగాణ ప్రజలుగా 4 కోట్ల మంది పార్టీలు ఏమైనా, కులాలు, మతాలు ఏమైనా గర్వపడాల్సిన అవసరమైతే ఉంది. Today, Telangana State is the role model for the rest of the Country.

12.50 మ. ఒకసమీకృతసమ్మిళిత సమగ్ర అభివృద్ధికి తెలంగాణ నేడు ఒక దిక్సూచి, ఒక దీప స్తంభం. ఈ విషయం నేను చెప్పడం కాదు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నీతి ఆయోగ్, కేంద్రప్రభుత్వంతోబాటు మరెన్నో అంతర్జాతీయ, జాతీయ సంస్థలు చెబుతున్నాయి. సమ్మిళిత, సమీకృత, సమగ్ర అభివృద్ధి అని నేను అన్నాను. Holistic, integrated and inclusive development ఇదేదో నేను ఆషామాషీగా వాడుతున్న మాట కాదు. గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చాలా ప్రభుత్వాలను చూశాము. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత గౌరవ ముఖ్యమంత్రి నాయకత్వంలోని ప్రభుత్వాన్ని కూడా మనం చూస్తున్నాము. ప్రాధాన్యాలు ఒక్కో ప్రభుత్వానికి ఒక్కో రకంగా ఉంటాయి. ఒకరు బిజినెస్ ఫ్రెండ్లీగా, ఐటి ఫ్రెండ్లీగా ఉంటే మరొకరు ప్రో పూర్‌గా, ప్రో ఫార్మర్ అన్నట్లుగా ఉండే ప్రయత్నం చేస్తారు. కానీ తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఏ ఒక్క వర్గాన్ని విస్మరించలేదు. Telangana is a rare case where rural development and urban development go hand in hand. Telangana is a rare state where information technology grows and at the same time agricultural exports also grow. Telangana is a rare state where industry is growing and at the same time environmental friendly measures are also taken. ఇలాంటి సమగ్రమైన, సమున్నతమైన, సమ్మిళితమైన సమగ్ర అభివృద్ధి నేడు భారతదేశంలోని 28 రాష్ట్రాలలో ఏ రాష్ట్రంలో కూడా లేదని నిర్వివాదంగా బల్ల గుద్ది చెప్పే సత్తా తెలంగాణ ప్రభుత్వానికి, తెలంగాణ ప్రజలకు ఉన్నది.

(అధికార పార్టీ సభ్యులు హర్షధ్వానాలు చేయసాగారు)

ఆనాడు గౌరవ పెద్దలు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌గారి నాయకత్వంలో ఉద్యమ శాస్త్రానికి ఆనాటి తెలంగాణ ఉద్యమం ఒక టీచింగ్ పాయింట్ అయితే, నేటి సముజ్వల తెలంగాణ ప్రగతి ప్రస్థానం ఖచ్చితంగా దేశంలోనే టాకింగ్ పాయింట్ అని చెప్పి కుండబద్దలు కొట్టినట్లు

చెప్పవచ్చు. నాయకుడికి విజన్ ఉండగానే సరిపోదు. గౌరవనీయులు పెద్దలు కేసీఆర్‌గారు గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన ఒక రైతు బిడ్డ కాబట్టి ఆయనకు పల్లె జనాలకు ఏమి కావాలో తెలుసు, సుదీర్ఘ రాజకీయ అనుభవం, సుదీర్ఘ ప్రజా జీవితం ఉన్నది కాబట్టి పట్టణాలకు ఏమి కావాలో కూడా తెలుసు. కానీ నాయకుడికి విజన్ ఉండగానే సరిపోదు. ఆ నాయకుడికి విజన్‌ను అమలు చేసే యంత్రాంగం ఉండాలి. అందుకే ప్రభుత్వ సంకల్పాన్ని పరిపాలనా సంస్కరణలను సమర్థవంతంగా అమలు చేసి సంక్షేమాన్ని ప్రతి గడపకు అభివృద్ధిని ప్రతి పల్లెకు, పట్టణానికి చేర్చిన మా లక్షలాది మంది ప్రభుత్వ ఉద్యోగులందరికి ఈ సందర్భంగా రాష్ట్ర శాసనసభ తరఫున నేను సలాం చెబుతున్నాను. కరువు నేలగా పిలువ బడ్డ తెలంగాణ ఈ రోజు దేశం కడుపు నింపే స్థాయికి ఎదిగింది అంటే మరి ఆ స్థాయికి తీసుకెళ్లిన మా వ్యవసాయ శాస్త్రవేత్తలను, వ్యవసాయశాఖ అధికారులను, ముఖ్యంగా మా రైతన్నలకు ఈ వేదిక ద్వారా సలాం చెబుతున్నాను. నేడు కంటికి రెప్పలాగా రాష్ట్రప్రజలను కాపాడుతున్న హోం గార్డు నుంచి మొదలు పెడితే పోలీసు డిపార్టుమెంటులోని ఉన్నతాధికారుల వరకు శాంతి భద్రతలను కంటికి రెప్పలా కాపాడుతున్నందుకు వారికి కూడా సలాం చెబుతున్నాను.

(అధికార పార్టీ సభ్యులు హర్షధ్వానాలు చేయసాగారు)

చంటి బిడ్డనుంచి వండు ముసలి వరకు ప్రతి ఒక్కరికి కోనా లాంటి విపత్కర కాలంలో కూడా అద్భుతమైన మెరుగైన వైద్యాన్ని అందించిన ఆరోగ్య సిబ్బందికి కూడా హృదయపూర్వకంగా నేను సలాం చెబుతున్నాను. రేపటి తెలంగాణ భవిష్యత్తుకు బంగారు బాటను నిర్దేశిస్తున్న ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్న మన ఊరు – మన బడి, మన గురుకులాల అధ్యాపకులకు మరియు టీచింగ్ సిబ్బందికి కూడా నేను హృదయపూర్వకంగా సలాం చెబుతున్నాను. ఉద్యోగ ఉపాధి రీత్యా దేశ విదేశాలలో ఉంటూ ఇదిరా మా సత్తా అంటూ తెలంగాణ ఘనతను నేడు వివిధ దేశాలలో ఎలుగెత్తి చాటుతున్న తెలంగాణ ఎన్ఆర్ఐ బిడ్డలకు కూడా నేను సలాం చెబుతున్నాను. ప్రాణాలకు తెగించి భూపొరల్లో నుంచి నల్ల బంగారాన్ని వెలికి తీసి రాష్ట్ర వ్యాప్తంగానే కాదు దక్షిణ భారతదేశంలో, ఇతర రాష్ట్రాల్లో కూడా వెలుగు జిలుగులు నింపుతున్న మా సింగరేణి కామ్రేడ్‌లకు నేను సలాం చెబుతున్నాను. పల్లెల్లో, పట్టణాల్లో రాష్ట్రానికి అవార్డులను సాధిస్తూ ప్రజలకు ప్రజారోగ్యాన్ని మెరుగైన పారిశుద్ధ్య సేవల ద్వారా అందిస్తున్న గ్రామ పంచాయతీల్లో ఉండే, పట్టణాలలో ఉండే సఫాయి అన్నలు, అక్కలందరికి కూడా నేను సలాం చెబుతున్నాను. యావత్ తెలంగాణ సమాజం ఏ రకంగా అయితే ఉద్యమంలో కేసీఆర్‌గారి వెంట నడిచిందో ఈ ఎనిమిదిన్నర సంవత్సరాల ప్రగతి ప్రస్థానంలో కూడా అదే పద్ధతుల్లో తెలంగాణ సమాజం నేడు నడుస్తున్నది. నాటి ఉద్యమ నాయకుడే నేడు దేశంలోనే ఉత్తమ పాలకుడని అన్ని రకాల సంస్థలు చెబుతున్నాయి. ఎవరు ఏమన్నా కేసీఆర్‌గారి సారధ్యమే తెలంగాణ రాష్ట్రానికి, తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలకు శ్రీరామ రక్ష అని గర్వంగా ఖచ్చితంగా చెప్పే స్థితిలో మేమందరం ఉన్నాము. ఎనిమిదిన్నర సంవత్సరాల పాలనను నాలుగు ముక్కలలో చెప్పాలంటే నేడు తెలంగాణ రాష్ట్రంలో కరెంటు కష్టం లేదు. తాగునీటి తనుకులాట లేదు. పేకాట క్లబ్బు, గుడుంబా గబ్బు లేదు, ఇంటి పర్మిషన్‌కు ఇబ్బంది లేదు, ఉగ్రవాదుల ఊసు లేదు, బాంబు పేలుళ్ల భయం లేదు. మత ఘర్షణల ముచ్చటే లేదు. కర్ఫ్యూల కలకలం అంతకంటే లేదు. గంగా జమునా తెహజీబ్‌కు ధోకా లేదు. పరిశ్రమలకు పవర్ హాలీడే లేదు. పెట్టుబడిదారులకు పైరవీకారుల బెడద లేదు. ఉపాధి అవకాశాల కోసం కష్టపడేవారికి తెలంగాణ రాష్ట్రంలో కొదవ లేదు. ప్రభుత్వంలో

పైరవీకారులకు అడ్రస్ లేదు. పథకాల కోసం ఆఫీసుల చుట్టూ చక్కర్లు కొట్టే అక్కర లేదు. సుస్తి చేస్తే ఏమవుతుందో అనే ఆందోళన బస్తీలలో లేదు. మంచం పట్టిన మన్యం అనే వార్తలు లేవు. పిల్లల చదువులపై తల్లిదండ్రులకు బెంగ లేదు. అభివృద్ధి పనులకు ఆటంకం లేదు. సంక్షేమంలో మన ప్రభుత్వానికి తిరుగులేదు. తెలంగాణ మోడల్‌కు ఈ దేశంలోనే సాటి మరొకటి లేదు. అందుకే దేశం చూపు తెలంగాణ రాష్ట్రం వైపు ఉన్నది. అందుకే దేశ ప్రజల చూపు కేసీఆర్ నాయకత్వం వైపు అనే మాట చెబుతున్నాను.

పెద్దలు కేసీఆర్‌గారు ఎప్పుడు ఒక మాట చెబుతుంటారు. నాయకుడికి విజన్ ఒకటి ఉంటే సరిపోదు. చిత్తశుద్ధి ఉండాలి. చిత్తశుద్ధితోబాటు, వాక్‌శుద్ధి ఉండాలి. వాక్‌శుద్ధితోబాటు లక్ష్య శుద్ధి కూడా ఉండాలి. అంటే ఎక్కడికి పోతున్నాము, ఏ విధంగా అక్కడికి పోవాలి, ఆ గమ్యాన్ని ఏ విధంగా చేరుకోవాలనే విషయంలో నిబద్ధత, ఏకాగ్రత, తదైక దీక్షతో పని చేస్తే లక్ష్యాలు నెరవేరుతాయి తప్ప ఊకదంపుడు ఉపన్యాసాలు, ఉత్తినే నాలుక ఉంది కదా, నోరు ఉంది కదా అని ఏదిపడితే అది మాట్లాడితే వాటితో ఏమి కాదు. వేషాడంబరాలు రోజుకు మూడు డ్రస్సులు మార్చడం, వాగాడంబరాలు, డైలాగులు కొట్టడమనేది చాలా సులువైన పని. కానీ దానితోనేమి కాదు. ఎక్కడున్నది అక్కడే ఉంటుంది. కానీ తెలంగాణలో నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదానికి స్ఫూర్తిగా కదంతొక్కి ఉద్యమంలో ఆనాడు ఏవిధంగా అయితే పని చేశామో దానికి అనుకూలంగా, అనుగుణంగా ఆత్మగౌరవం, స్వయం పాలన కోసం శ్రమించి నేడు వాటిని నెరవేర్చుకుంటున్నాము. తెలంగాణలో నీళ్ల ఘోష తీరింది. ఎవరు అవునన్నా కాదన్నా అది వాస్తవం ప్రజలు చూస్తున్నారు కాబట్టి వారికి కూడా తెలుసు. తెలంగాణలో నేడు నిధుల వరద పారుతున్నదని నేను చెబుతున్నాను. నియామకాల కల కూడా సాకారమవబోతున్నది. ప్రతిపక్షాల కలలు అందుకే సాకారం కాకుండా కలలు గానే మిగిలి ఉన్నాయి.

తెలంగాణ రాష్ట్రం కొత్తగా ఏర్పడిన నాడు ఏన్నో అనుమానాలు, అపోహలు ఉండేవి. కానీ ఆ అనుమానాలను, అపోహలను, ఎండిన గొంతులను, కరుపు నేలలను, కారు చీకట్లనన్నింటిని పటాపంచలు చేస్తూ నేడు దేశం ముందు సగర్వంగా ఒక కాంతి పుంజంగా తెలంగాణ రాష్ట్రం నిలబడిందని నిర్వివాదంగా చెప్పవచ్చు. సబ్బండ వర్గాల సంక్షేమం లక్ష్యంగా ముందుకు పోతున్నాము. ఒకనాడు పాటలు రాసుకున్నాము. పల్లె కన్నీరు పెడుతోంది అని 2004వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ వారు వారి ఎన్నికల అస్త్రంగా ఆ పాటను పాడుకొని మరీ అధికారంలోకి వచ్చారు. పల్లె కన్నీరు పెడుతోందని చెప్పి అనాటి పాలకుల మీద దాడి చేసి వచ్చారు. పల్లె కన్నీరు పెడుతోందని అనాడు వెలవెలపోయిన పల్లెలు నేడు నవచరిత్రకు నాంది పలుకుతున్నాయి. భారత ప్రభుత్వం అత్యుత్తమ 20 గ్రామపంచాయతీలు ఎక్కడున్నాయంటే, 19 గ్రామపంచాయతీలు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయంటూ చెబుతూ జయకేతనం ఎగరవేస్తున్నాయనే మాటను నిజ్జస్తి చేస్తున్నాను. బ్రతుకు చిత్రం భిద్రమైన చోటనే కొత్త ఆశలు ఆశయాలతో జీవితాల నిర్మాణం తిరిగి ప్రారంభమైనది. గాంధీ మహాత్ముడి గ్రామ స్వరాజ్యం అనే కల ఏదైతే ఉన్నదో ఆ దిశగా స్వయం సంవృద్ధితో స్వావలంబన దిశగా తెలంగాణ పల్లెల ప్రయాణం సాగుతున్నది.

మిత్రులు మాట్లాడుతూ, సర్పంచులకు నిధులు రావడం లేదన్నారు. ఆ విషయం కూడా నేను చెబుతాను. సాగు, తాగు నీళ్లనే కాదు, విధులను గుర్తు చేస్తూ, నిధులను ఇస్తూ గడపగడపకు, పల్లెపల్లెకు నిధులను పంపిణి చేసిన

ఘనత తెలంగాణ ప్రభుత్వానిది, కేసీఆర్‌గారి నాయకత్వానిదే అనే మాట నేను చెబుతున్నాను. పల్లె బాగుంది కాబట్టే తెలంగాణ చల్లగా ఉన్నది. పల్లె ప్రజల జీవితాలకు ఆయువుపట్టు అయిన వ్యవసాయానికి, వ్యవసాయ రంగానికి గౌరవ ముఖ్యమంత్రిగారు ఎంత చేశారో బహుశా 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఏ నాయకుడు కూడా అంత పని చేయలేదు అన్న మాట గర్వంగా చెప్పుకోవచ్చు. స్వయంగా రాష్ట్రాన్ని పరిపాలించే నాయకుడే రైతుబిడ్డ అయితే ఫలితాలు ఏ విధంగా ఉంటాయి అనేందుకు తెలంగాణ వ్యవసాయ రంగమే గొప్ప ఉదాహరణ అని చెప్పవచ్చు. పది సంవత్సరాలు కూడా లేని పసికూన తెలంగాణ నేడు వ్యవసాయంలో కొత్త పుంతలు తొక్కుతూ దేశ చరిత్రలోనే కొత్త కొత్త విజయాలను నమోదు చేస్తున్నది. ఇవన్నీ నేడు ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా వారి మనసులకు మాత్రం ఆ విషయం తెలుసు. ఒకనాటి పాటలు గుర్తుకొస్తున్నాయి. పల్లెపల్లెనా పల్లెర్లు మొలిచేనా పాలమూరులోనా నా తెలంగాణ లోనా అని ఉద్యమ కాలంలో పాట రాసుకున్నాము. ఈ రోజు ఆ పరిస్థితి నుంచి ఇటీవల పాలమూరులోని నారాయణపేటకు నేను మా వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డిగారు కలిసి వెళ్లాము. అదే పాలమూరులో నేడు పదకొండు లక్షల ఎకరాలల్లో పంటలు పండుతున్నాయంటే మా కడుపులు, మా గుండెలు సంతోషంతో నిండిపోయాయి.

1.00 మ. ఆనాడు గోరేటి వెంకన్న గారిపాట సేతానం ఏడుందిరా తెలంగాణ చేలన్నీ బీళ్లాయెరా అని పాట రాశారు. ఈ రోజు ఆ పాటలు గుర్తు చేసుకుంటుంటే ఆశ్చర్యం అనిపిస్తోంది. ఎక్కడి నుంచి ఎక్కడికి వచ్చినము. ఒకనాడు పాటలు రాసుకున్నారు. పురుగులమందే పెరుగన్నమైనదా అని చెప్పి బాధతోని తెలంగాణ కవులు రాశారు. ఈ రోజు గర్వంగా చెప్పవచ్చు ఇది నా కవిత్వం కాదు. ఎందుకంటే మావాళ్లు కొంతమందికి అనుమానాలు ఎక్కువ. నా కవిత్వం కాదు ఇక్కడే నాబార్డు నివేదిక ఉంది. కావాలంటే తమరి ద్వారా వారికి ఆ నివేదికలను పంపిస్తాము. నాబార్డు నివేదిక ప్రకారం భారతదేశంలో ఈ రోజు వ్యవసాయ ఉత్పత్తుల్లో రాష్ట్రం ఏర్పడ్డనాడు 26వ స్థానంలోవున్న తెలంగాణ, ఈ రోజు పంజాబ్, హర్యాణ తర్వాత మూడో స్థానానికి ఎగబాకిందంటే ఇది తెలంగాణ యొక్క సమర్థనాయకత్వం కాదా, తెలంగాణ రైతుల యొక్క దక్షత కాదా అని నేను అడుతున్నాను. నాబార్డు నివేదికను కూడా ఆమోదించరా అని నేను అడుగుతున్నాను.

ఒకనాడు తెలంగాణ రాష్ట్ర పరిస్థితి ఏమిటంటే ఒకనాడు కరువు కాటకాలకు చిరునామా తెలంగాణ. కానీ ఈ రోజు దేశం కడుపునింపుతున్న అన్నపూర్ణ తెలంగాణ. ఈ రోజు ఆకలి కేకలు లేని దేశం కోసం ధాన్యం గుమ్మిగా మారింది నా తెలంగాణ అని గర్వంగా చెప్పవచ్చు. మహాకవి దాశరథిగారు ఒకనాడు అన్నారు.. నా తెలంగాణ కోటి రతనాల వీణ అని. ఈ రోజు తెలంగాణ కోటి ఎకరాల పైచిలుకు మాగాణంగామారిందని గర్వంగా తెలంగాణ బిడ్డలుగా మనం చెప్పుకోవచ్చు. పార్టీలేవైనా కావచ్చు రాజకీయపార్టీలు వస్తాయి పోతాయి, మనం తెలంగాణ సాధించిన విజయాల్ని తక్కువ చేసుకుంటే మన రాష్ట్రాన్ని మనమే తక్కువ చేసుకున్నట్లు అయితది. దయచేసి ఆ రకంగా చేయవద్దని కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. విమర్శలు చేయదలుచుకుంటే చేయండి తప్పేమీ లేదు. కానీ సద్విమర్శ చేయండి.. రాష్ట్రాన్ని కించపరిచకండి. రాష్ట్రాన్ని చిన్నగా చేసి మాట్లాడవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను. ఒక్కమాటలో చెప్పాలంటే ఇది తెలంగాణ రైతులు సాధించిన విజయం. పుట్ల కొద్ది వడ్లు ఎట్లా పండుతున్నాయంటే కళ్లం నిండా గింజలు, పళ్లెం నిండా మెతుకులు అన్నట్లు తిండి గింజలు పండించే స్థాయికి పోయింది తెలంగాణ అంటే ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ ప్రకారం ఏ సంస్థనైతే నేను ధాన్యం కొనాలో ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వాళ్లే ఆఖరికి చేతులు ఎత్తివేసిన పరిస్థితి. ఇక మా వల్ల కాదు మేము కొనలేము అనే

స్థాయికి తెలంగాణ పోయిందంటే ఇది మామూలు విజయమా ఆలోచించమని నేను కోరుతున్నాను. పంజాబ్‌తో, హర్యానాతో ఫస్ట్ గ్రీన్ రెవల్యూషన్‌తో అద్భుతమైన విజయాలను సాధించిన రాష్ట్రాలతో పోటీపడుతూ ఈ రోజు నాబార్డు లెక్కల ప్రకారం చిన్నమాట చెబితే మీకు అర్థమవుతుంది. తెలంగాణలో 2015లో ఆహారధాన్యాల ఉత్పత్తి 68.17 లక్షల మెట్రిక్ టన్నులు ఉంటే.. పోయిన సంవత్సరం రెండు కోట్ల రెండు లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగింది తెలంగాణలోని ఆహారధాన్యాల ఉత్పత్తి అంటే ఇది అభివృద్ధి కాదా? ఇది కళ్లుండి చూడలేరా అని నేను అడుగుతున్నాను. బియ్యం ఉత్పత్తిలో పదవస్థానంలో వుంటిని, నాల్గవ స్థానానికి పెరిగినం. ఆనాడు నలభై లక్షల టన్నులు ఉంటే ఇప్పుడు కోటి రెండు లక్షల టన్నులైంది. 2014 వానాకాలంలో వరిసాగు 22,74,000 ఎకరాల్లో ఉంటే, 2022 వానాకాలంలో 65 లక్షల ఎకరాలకు పైగా వరినాట్లు పడ్డ విషయం వాస్తవం కాదా? నేను చెప్పేది అసత్యమా, సత్యదూరమా ఆలోచించమని నేను కోరుతున్నాను. ఈ ఎనిమిదన్నర ఏండ్లలో తెలంగాణ ప్రభుత్వం సేకరించిన ధాన్యం సుమారు 6.70 కోట్ల టన్నుల ధాన్యం. దాని విలువ లక్షా ఇరవైవేల కోట్ల రూపాయలని విజ్ఞప్తి చేస్తున్నాను. అంటే ఎక్కడి తెలంగాణ ఎక్కడికి పోయింది దీనితో అర్థం చేసుకోవచ్చు.

కరోనా సమయంలో ఏడు వేల కొనుగోలు కేంద్రాలు పెట్టి కళ్లంకాడికే పోయి వడ్లు కొనుగోలు చేసిన ప్రభుత్వం భారతదేశంలో ఇంకోటుందా. ఎక్కడైనా ఉన్నదా.. వారు పరిపాలిస్తున్న రాష్ట్రాల్లో ఎక్కడన్నా కళ్లంకాడికేపోయి ఏడు వేల కొనుగోలు కేంద్రాలు పెట్టి కరోనాలాంటి విపత్కర సమయంలో కూడా ముందుకు వచ్చిన రాష్ట్రం ఏదైనా వున్నదా ఆలోచించమని నేను కోరుతున్నాను.

వ్యవసాయరంగంలో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంలో భారతదేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉన్నదని నేను చెప్పడం కాదు, కేంద్ర వ్యవసాయ శాఖ 2021వ సంవత్సరం నివేదిక తేల్చింది. ఆ నివేదిక కూడా వారికి పంపిస్తాను చూసుకోమని చెప్పండి. గౌరవ ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో ఎనిమిదిన్నర సంవత్సరాల ప్రస్థానం గమనిస్తే మా ముఖ్యమంత్రిగారు తీసుకున్న ప్రతి నిర్ణయం వెనుక మానవీయత, ఆర్తి, ఆపేక్ష ప్రజల పట్ల ప్రేమ ఉంటుంది. అందుకే 75 సంవత్సరాల్లో ఎంతో మంది ప్రధానమంత్రులు, ముఖ్యమంత్రులు ఈ దేశాన్ని పరిపాలించారు. మహామహా నాయకులు ఆకుపచ్చ కండువా నెత్తికి చుట్టుకొని, ఆకుపచ్చ రుమాలు మెడలో వేసుకొని గొప్ప గొప్ప స్పీచులు ఇచ్చిన వాళ్లు ఎంతోమంది ఉన్నారు. కానీ ఈ 75 ఏండ్లలో ఏ నాయకుడికి ఆ ఆలోచన రాలేదు. ఈ రోజు గర్వంగా చెప్పవచ్చు 75 ఏండ్ల భారతదేశ స్వాతంత్ర్యం అనంతరం ఒక ముఖ్యమంత్రి, ఒక రాష్ట్రనాయకుడు అరవై అయిదు లక్షలమంది రైతులకు, అరవై అయిదు వేల కోట్ల రూపాయలను వారి ఖాతాల్లో జమచేసిన ఒకే ఒక నాయకుడు కెసిఆర్‌అని నేడు గర్వంగా చెప్పుకోవచ్చు.

రైతుబంధు అనే కార్యక్రమం అసాధారణమైన కార్యక్రమం, అసాధారణమైన నాయకులకే అటువంటి ఆలోచనలు వస్తాయి తప్ప సాధారణమైన నాయకులకు అటువంటి ఆలోచనలు రావు. ఎందుకంటే సాధారణమైన నాయకులకు సాధారణమైన రాజకీయ ఆలోచనలు చేస్తారు తప్ప ఇట్లాంటి ఆలోచనలు చేయలేరు.. వారి కల్పనకు, ఊహాజనిత శక్తికి కూడా అందవు. తెలియని వారు ఏదేదో మాట్లాడతారు, వాటిని గురించి నేను మాట్లాడను. నేను ఒకటే అడుగుతున్నాను.. ఇంతమంది నాయకులకు 75 ఏండ్లలో రైతుబంధులాంటి పథకం పెట్టాలని ఒక్కరికి అన్నా ఆలోచన వచ్చిందా.. ఎంతో మంది పని చేశారు కదా.. పదిహేనువంది ప్రధానమంత్రులు, వందలమంది ముఖ్యమంత్రులు ఎవ్వరికీ అటువంటి ఆలోచన రాలేదు..

కెసిఆర్ వచ్చే వరకు. దాన్నిబట్టే చెప్పవచ్చు నాయకుడికి మనసుంటే, పరిపాలకుడికి ఆపేక్ష, ప్రజలమీద ప్రేమ ఉంటే ఇట్లాంటి కార్యక్రమాలు వస్తాయి. ఈ కార్యక్రమాన్ని నచ్చని నేత లేడు, మెచ్చని ఆర్థికవేత్త లేడు. 28 రాష్ట్రాల రైతు సంఘం ప్రతినిధులు వచ్చి ముఖ్యమంత్రిగారితో సమావేశమయ్యారు. మీరు దేశమంతా ఈ పథకాన్ని అమలు చేస్తే రైతులు మీ కాళ్లు కడిగి నెత్తిన పోసుకుంటారు అని అన్నారు, అంతకంటే గొప్ప ప్రశంస ఏముంటది?

(అధికార పక్ష నేతల హర్షధ్వనులు)

అశోక్ గులాటి, అరవింద్ సుబ్రమణ్యన్, దేవేందర్ శర్మ, అన్నా హజారే, రంగరాజన్, ఎస్‌కే సింగ్ లాంటి ఎంతోమంది వ్యవసాయ నిపుణులు, ఆర్థికవేత్తలు, ఆగ్రోనమిస్ట్‌లు అందరుకూడా ప్రశంసించారు. ప్రపంచంలోనే వినూత్న పథకంగా ఐక్యరాజ్య సమితి కూడా ప్రశంసించింది.. ఈ రైతుబంధు పథకాన్ని అన్న విషయాన్ని మిత్రులందరికీ ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అయితే రైతు బంధుమీద కూడా కొన్ని చిల్లర, మల్లర విమర్శలు చేస్తావుంటారు. రైతుబంధు అనగానే ఒకాయన ఇదంతా పెద్దపెదోల్లకే పోతున్నది. చాలామంది పెద్దపెద్ద వాళ్లు తింటున్నారు. అని అడ్డోలుగా మాట్లాడుతున్నారు. మంచిని మంచిగా చూసే సమాజం లేదు, చాలా విచిత్రమైన సమాజం. ముఖ్యంగా మా ప్రతిపక్షాలు. అందుకు వారికి, వారి ద్వారా ప్రజలకు తమరి ద్వారా అందరికీ చెప్పాలనుకుంటున్నాను. రెతుబంధు అనే కార్యక్రమం ద్వారా ఎవరికి పోతున్నాయి ఈ నిధులు. సంవత్సరానికి రూ.15,500 వేల కోట్ల నిధులు అంటే డెబ్బైశాతంపైగా నిధులు బడుగు బలహీన వర్గాల రైతుల ఖాతాల్లోనే పడతా ఉన్నాయి. రైతు బంధుకు ఇస్తున్న మొత్తంలో బీసీ రైతులకు 48 శాతం, ఎస్సీలకు 9 శాతం, ఎస్టీ రెతులకు 13 శాతం చేరుతా ఉంది. కొంతమంది సభ్యులు ఇంకోమాట అంటున్నారు. వందల ఎకరాలు ఉన్నవాళ్లకు ఇస్తున్నారని మాట్లాడుతున్నారు. రాష్ట్రంలో సీలింగ్ చట్టం అమలులో ఉంది. దానితోపాటు వారికి నేను గుర్తు చేసేదేనిటంటే పది ఎకరాలపై చిలుకు ఉన్న రైతులు ఈ రాష్ట్రంలో 1.39 శాతం మాత్రమే, చిన్న సన్నకారు రైతులే 98.61 శాతం ఉన్నమాట గుర్తించాలని నేను మిత్రులను కోరుతా ఉన్నాను. చిన్న సన్నకారు రైతులకు ఈ పథకం వరప్రదాయిని. అందుకే ఈ ప్రభుత్వం నిబద్ధతతో ఇప్పుడిప్పుడే నీళ్లు వస్తున్నాయి, కరెంట్ బాగుపడ్డది, తెలంగాణలో వ్యవసాయం కొత్త పుంతలు తొక్కుతున్నది. కాబట్టి పాబంది పెట్టి ఇబ్బంది పెట్టకూడదన్న ఉద్దేశంతో తప్ప మాకు వేరేది లేదు. రైతులందరినీ రైతులుగా కులాలకు, మతాలకు అతీతంగా చూడడమే ఈ ప్రభుత్వం యొక్క విధానం. రైతుబంధు ఒకటే కాదు, నిజంగా కూడా ఎంత గొప్ప ఆలోచన అంటే నా నియోజకవర్గంలో బదనకల్ అనే ఒక ఊరు ఉంటుంది, ముస్తాబాద్ మండలం. ఒకసారి ఒకరైతు చనిపోతే 2009-10 ఆ ప్రాంతంలో అది మా రఘునందన్ గారి సొంత ఊరు అనుకుంటా.. బహుశా అది వారి సొంత ఊరో, వారి చుట్టాలు ఎవరో ఉంటారు. రైతు చనిపోతే ఆ ఊరికి పోయాను. చనిపోయిన రైతు కులం రెడ్డి. ఆ రైతు కడు బీదరికంలో ఉన్నాడు. మా కార్యకర్తలు, నాయకులు నన్ను తీసుకెళ్లారు. అక్కడికి వెళ్లి చూస్తే నిజంగా చాలాచాలా హృదయ విదారకరమైన దృశ్యం. చనిపోయిన రైతుకు ఇళ్లు లేదు. అద్దె ఇంట్లో ఉంటున్నారు. చనిపోయిన రైతుకు భార్య, ముగ్గురు పిల్లలున్నారు. పిల్లలు పెరుగుతున్నారు. ఆ కుటుంబం రోడ్డున పడే పరిస్థితి. ఎకరం కూడా పాలంలేదు. చనిపోయిన రైతు పేరు రెడ్డి, పెద్ద కులమే కావచ్చు, కానీ తెలంగాణలో ప్రజల జీవితం సమైక్యపాలనలో చిద్రమైపోయింది. పేరేదైనా కావచ్చు, కులమేదైనా కావచ్చు, ఒక ఎకరం కాకపోతే నాలుగు ఎకరాలు ఉండవచ్చు కానీ నీళ్లు

లేని కాడ ఒక ఎకరం ఉంటే ఏంది నాలుగు ఎకరాలు ఉంటే ఏంది అందుకే ఈ రోజు ముఖ్యమంత్రిగారు ఆలోచన చేసి రైతుబంధుతోపాటు, ఒకవేళ రైతు చనిపోతే రైతు కుటుంబం రోడ్డున పడొద్దు, అప్పులపాలు కావద్దని ఆలోచించి ఆ కుటుంబానికి ధీమానిచ్చే విధంగా లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా సంవత్సరానికి రూ.14,050 కోట్లు కడుతూ లక్షలాదిమంది రైతులకు రైతు బీమా అందిస్తున్న ఒకే ఒకనాయకుడు, ఒకే ఒక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం.

1.10 మ. భారతదేశంలో కాదు ఈ స్కీం ప్రపంచంలోనే ఎక్కడా లేదు. దేశంలో ఎక్కడైనా రైతులకు లైఫ్ ఇన్సూరెన్స్ ఉన్నదా అని అధ్యయనం చేస్తే ఎక్కడా లేదు. ఇప్పటివరకు 94,500 కుటుంబాలకు 4,725 కోట్ల రూపాయలు రైతు బీమా ద్వారా అందించి వారిని ఆదుకున్న మాట వాస్తవం కాదా, నేను చెబుతున్నది సత్య దూరమా అనేది ఆలోచించమని కోరుతున్నాను. దేశంలోని 28 రాష్ట్రాలలో ఎక్కడైనా రైతు బీమాను అమలు చేస్తున్నారా? ఎక్కడైనా లక్ష మంది రైతులు చనిపోతే ఆ కుటుంబాలను ఆదుకున్న సంస్కారవంతమైన ప్రభుత్వం ఉన్నదా అని అడుగుతున్నాను.

ఈ మధ్యనే మా చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే రవి శంకర్ గారు వారి నియోజకవర్గంలో ఒక బిజెపి కార్యకర్త చనిపోతే అతను రైతు కాబట్టి మా ఎమ్మెల్యే గారు ఆయన ఇంటికి వెళ్లి 5లక్షల రూపాయల చెక్కు ఇవ్వడం జరిగింది, ఇది మా సంస్కారం. పార్టీలు చూడలేదు, రాజకీయాలు ఆలోచించలేదు, రైతును రైతుగా చూశాం కాబట్టే ఇలాంటి కార్యక్రమం చేశాము. 51 శాతం బిసిలకు, ఎస్.సిలకు 19 శాతం, ఎస్.టిలకు 16 శాతం, మైనారిటీలకు 11 శాతం ఇప్పటివరకు రైతు బీమా ద్వారా ప్రయోజనం చేకూర్చడం జరిగింది.

మేం వ్యవసాయాన్ని బాగు చేయాలి, వ్యవసాయాన్ని పండగ చేయాలి, మానవీయంగా ఆలోచించాలని అనుకుంటున్నాము. కొంత మంది పెద్ద, పెద్ద మాటలు చెబుతారు గాని వాళ్లు చేసే పనులు ఎలా ఉంటాయంటే రైతును కూలీ చేస్తాం, వ్యవసాయాన్ని ఖూనీ చేస్తాం, పండించిన పంటలకు మద్దతు ధర ఇవ్వం, ధాన్యం కొనుగోలు చేయమంటే దగా చేస్తం, మోటర్లకు మీటర్లు పెట్టాలి, డిస్కంలను ప్రైవేటీకరించాలి అని ఈ రకంగా చావగొడుతున్నారు. వ్యవసాయానికి సంబంధించి మూడు నల్ల చట్టాలను తెచ్చి 700 మంది రైతుల ప్రాణాలను తీసింది ఈ ప్రధానమంత్రి కాదా? అట్లాంటి ప్రధానమంత్రి గతంలో ఎవరైనా పనిచేశారా? 700 మంది రైతులు చనిపోయారంటే వారు నాకోసం చనిపోయారా అని అన్న నాయకుడు ఎవరైనా ఉన్నారా అంటే ఇప్పుడున్న ప్రధానమంత్రి తప్ప ఎవరూ లేరు. ఇంత దుర్మార్గమైన ప్రధానమంత్రి నాకు తెలిసి ఈ దేశంలోనే కాదు ఇతర దేశాలలో కూడా ఉండరు. ఇంత అన్యాయంగా రైతుల పట్ల కక్ష కట్టినట్లు, కసితో ఆఖరికి వాళ్ల నాయకుడు ఒకాయన ఉత్తరప్రదేశ్‌లోని లకీంపూర్‌లో ఆందోళన చేస్తున్న రైతుల మీద జీపును ఎక్కించి 8 మంది రైతులను తొక్కి చంపిన దుర్మార్గులు ఇవ్వాళ హంతకులే సంతాపం తెలిపినట్లు రైతుల గురించి వాళ్లు శాసనసభలో మాట్లాడితే మేం వినాల్సి రావడం ఒక రకంగా అది మా ఖర్మ.

మేం రైతు రాజ్యం కావాలని అంటున్నాము. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం బాగుండదు, రైతు ఏడ్చిన రాజ్యం బాగుండదని అంటున్నాం. వాళ్లకేమో కార్పోరేట్ రాజ్యం, కార్పోరేట్ వ్యవసాయం కావాలి. ఎందుకు డిస్కంలను ప్రైవేటీకరించాలనేది రైతాంగం గమనించాలి. ఎందుకు మోటర్లకు మీటర్లు పెట్టాలి, ఎందుకు వాటికి లింకు పెట్టి ఈరోజు రాష్ట్రానికి ఇచ్చే అప్పుల్లో కూడా ఫిట్టింగులు పెడుతున్నారని అడుగుతున్నాను. ఏ కారణంచేత, ఎవరి ప్రయోజనాల కోసం, ఎవరి కోసం ఈ కేంద్రం పని చేస్తున్నదని నేను అడుగుతున్నాను. అందుకే మా నాయకుడు మొన్ననే

చెప్పిందేమంటే ఈ కార్పోరేట్ల బాధ ఎక్కువైపోయింది కాబట్టి "అబ్‌కీ బార్ కిసాన్ సర్కార్" అనే నినాదాన్ని గౌరవనీయులు పెద్దలు కేసీఆర్ గారి నాయకత్వంలో దేశం మొత్తం వినిపిస్తాం, ఖచ్చితంగా దేశం మొత్తం చెబుతాం, ఒక రాష్ట్రంలో అభివృద్ధి జరిగినప్పుడు దేశం మొత్తం ఎందుకు జరగదు అని ఖచ్చితంగా అడుగుతాం, ప్రజలను జాగృతులను చేస్తాం, చైతన్యవంతులను చేస్తాం, ప్రధాన ప్రతిపక్షం విఫలమవుతున్న ఈ నేపథ్యంలో ఖచ్చితంగా ఒక ప్రత్యామ్నాయంగా ఉద్భవిస్తాం, మా నాయకుడి నేతృత్వంలో తప్పకుండా కదం తొక్కుతాం, ఈ విషయంలో ఎవరికీ అనుమానం లేదు.

ఇందాక మిత్రుడు విద్యుత్తు గురించి మాట్లాడారు. విద్యుత్తుకు సంబంధించి అదే దుబ్బాకలో, అదే సిద్ధిపేటలో, అదే సిరిసిల్లలో.... 2009లో నేను ఎమ్మెల్యే అయ్యాను, హరీష్‌రావు గారు 2002లోనే ఎమ్మెల్యే అయ్యారు. కాబట్టి మాకు ఆ అనుభవం, అక్కడి కష్టం తెలుసు. ఎందుకంటే ఆనాడు అక్కడ కాలువలు లేవు, ప్రాజెక్టులు లేవు, బోరుబావులు తప్ప దిక్కులేదు. ఆఖరికి కరెంటు ఎంత దారుణమంటే మా దగ్గర సెస్ (CESS-Cooperative Electric Supply Society) అని ఉంటుంది. కొన్ని కొన్ని విషయాలను చెబుతుంటే కళ్ల నుంచి నీళ్లు వస్తాయి. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు గ్రామాలలో ఎవరైనా చనిపోతే కరెంటు అధికారులకు ఫోన్ చేసి ఒక అరగంట సేపు కరెంటు ఇవ్వండి, మేం అంత్యక్రియలు చేసి స్నానాలు చేయాలని అడుక్కునే దౌర్భాగ్యపు పరిస్థితి ఉండేది. ఇవ్వాళ అలాంటి కాంగ్రెస్ పార్టీ వాళ్లు కూడా మాట్లాడుతారా అని అడుగుతున్నాను. ఒక్క మాటలో చెప్పాలంటే నాడు తెలంగాణ అంటే కాలిపోయే మోటర్లు, పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్లు, బోర్లా పడ్డ బ్రతుకులు, బోర్ల రాంరెడ్డి లాంటి బిరుదులు. ఫెయిల్ అయిన బోర్లే ఇంటి పేరుగా మారిపోయిన పరిస్థితి ఉండేది. మా సోదరుడు కంచెర్ల భూపాల్‌రెడ్డి ఇక్కడ ఉన్నారు. మూసంపల్లి అనే ఒక గ్రామంలో రాంరెడ్డి అనే ఒక రైతు కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో 57 బోర్లు వేస్తే ఆఖరికి ఒకటో, రెండో బోర్లు సక్సెస్ అయ్యాయి. ఎలాంటి పరిస్థితి అంటే చివరికి ఆయన పేరే బోర్ల రాంరెడ్డిగా మారిపోయింది. అంటే బోర్ల పడ్డ బ్రతుకులు, బొక్కబోర్ల పడ్డ వ్యవసాయం ఆనాడు ఉండేది. అలాంటి పరిస్థితి నుంచి తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మూలిగే నక్కమీద తాటిపండు పడినట్లు అప్పటికే విద్యుత్తు కొరతతో అలమటిస్తున్న తెలంగాణకు చావు దెబ్బ కొట్టింది కేంద్ర ప్రభుత్వం కాదా అని అడుగుతున్నాను. ఆనాడు ఏడు మండలాలను అనాగరికంగా, I am using this word very consciously, రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడాలనే సంస్కారం కూడా లేకుండా ఏకపక్షంగా ఆర్డినెన్స్ తెచ్చి ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో కలపడంతోబాటుగా సీలేరు విద్యుత్తు కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్‌కు కట్టబెట్టింది కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం కాదా అని అడుగుతున్నాను. ఇలాంటి వీళ్లు రైతుల గురించి, విద్యుత్తు గురించి మాట్లాడటానికి కొంచమైనా ఆలోచించాలి.

ఉమ్మడి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అడుగడుగునా పవర్ హాలీడేలు ఉండేవి కానీ ఇప్పుడు తెలంగాణలో ఎక్కడ చూసినా పవర్ ఫుల్ డేస్, ఎక్కడా కరెంటుకు ఇబ్బంది లేదు. ఆనాడు కాంగ్రెస్ పాలనలో కరెంటు ఉంటే వార్త, ఇప్పుడు కరెంటు పోతే వార్త అనేది వాస్తవమా కాదా అని అడుగుతున్నాను.

సభ్యులు రఘునందన్ గారు ఇందాక చాలా గొంతు చించుకొని మాట్లాడుతూ బిజెపి పాలిత రాష్ట్రాలలో చాలా అద్భుతాలు జరుగుతున్నాయి, మోదీ గారు ఛూ మంత్రం అనగానే మొత్తం అయిపోయిందని చెప్పారు. గుజరాత్‌లో అక్కడుండే విద్యుత్తుశాఖ మంత్రి ఖానూబాయ్ దేశాయ్ గారి

ఇంటిని రైతులు చుట్టుముట్టి కరెంటు ఇస్తావా, చస్తావా అంటే వారు ఆ రైతులకు చెప్పిన మాట ఏమిటంటే పదిహేను రోజుల్లో సమస్య పరిష్కారం చేస్తాను, ఏమనకండి అని బ్రతిమిలాడుకున్నారనేది వార్త.

(ఈ సందర్భంలో సదరు వార్తాపత్రిక ప్రతిని సభలో చూపించారు)

Gujarat Government mandates industries to shut a day every week. గుజరాత్‌లో పరిశ్రమలకు పవర్‌హాలిడేలు. 27 ఏండ్ల పరిపాలన తరువాత గుజరాత్ మోడల్, గుజరాత్ మోడల్ అని ఊక దంపుడు ఉపన్యాసాలిచ్చారు. వాస్తవ పరిస్థితి మాత్రం ఇలా ఉన్నది. గుజరాత్ "ఊర్జా వికాస్ నిగం" అంటే అక్కడి డిస్కం, ఆ డిస్కం ఇచ్చిన లెటర్ ఇది. కచ్‌లో ఎప్పుడు, రాజ్‌కోట్‌లో ఎప్పుడు, అహ్మదాబాద్‌లో ఎప్పుడు, ఏ రోజు ఎక్కడ పవర్ కట్ అనేది ఈ లేఖ ద్వారా అర్థమవుతున్నది.

(ఈ సందర్భంలో సదరు ప్రతిని సభలో చూపించారు)

ఇవే 27 ఏండ్ల పరిపాలన అద్భుత ఫలితాలు, గుజరాత్ మోడల్ యొక్క ఘనత! కేవలం ఒక్క కరెంటు గురించే కాదు, ఆ రాష్ట్రంలో నీళ్ల పథకం ఏదో చేశామని చెబితే నేను, మా సహచర మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి గారు అక్కడికి వెళ్లి చూస్తే అక్కడ ఏం లేదు ఊపర్ పేర్వానీ, అందర్ పరేషానీ అన్నట్లుగా పైకి బిల్డప్ తప్ప లోపల ఏమీ లేదు.

ఈరోజు పరిస్థితి చూస్తే Gujarat stares at acute water shortage. ఈ రకంగా మన తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడైనా నీళ్ల సమస్య ఉన్నదా అంటే ఎక్కడ చూసినా పచ్చటి పైర్లు, ఇండ్ల ముందట బ్రహ్మాండంగా నీళ్లు కనబడతాయి. ఇక మధ్యప్రదేశ్‌కి సంబంధించి అక్కడి బిజెపి ఎమ్మెల్యే నారాయణ్ త్రిపాఠి గారి నియోజకవర్గమైన మైహర్‌లో కరెంటు పరిస్థితి చక్కదిద్దకపోతే రైతుల తరపున నేను ఆందోళన షురూ చేస్తున్నానని అక్కడి బిజెపి ముఖ్యమంత్రికి వార్నింగ్ ఇచ్చిన పరిస్థితి.

(ఈ సందర్భంలో సదరు వార్తాపత్రిక ప్రతిని సభలో చూపించారు)

ఇలాంటి పార్టీ నాయకులు ఇక్కడ కూర్చొని మాకు నీతులు చెబుతారు. ఇంకా చెప్పాలంటే చాలా ఉన్నాయి, వాటి గురించి కూడా చెబుతాను. నిన్న, మొన్న మా రాజేందరన్న మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటల విద్యుత్తు సరఫరా చేస్తే ముక్కు నేలకు రాస్తానని చెప్పారు. రాజేందరన్న మా పార్టీలో ఉన్నప్పుడు బాగుండేవాడు, ఆ పార్టీలోకి వెళ్లిన తరువాత కొంచెం ఎటో అయ్యిండు. ఆ పార్టీలోకి వెళ్లగానే మనుషులు మొత్తం మారిపోతారు. బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాష్ట్రంలో కరెంటే వస్తలేదని అంటే మా రవాణాశాఖ మంత్రిగారు చెప్పిన సమాధానం ఏమంటే– కరెంటు వస్తలేదని అంటున్నావు కదా, మరి కరెంటు తీగలను యాడ పట్టుకుంటవో పట్టుకో, బరాబర్‌గా దేనిది దానికి తేలిపోతదని అన్నారు. నేను ఆ మాట ఇక్కడున్న సభ్యులను పారపాటున కూడా అనను, ఎందుకంటే వారిద్దరూ బాగుండాలని కోరుకునే వాడిని. ఆ పార్టీకి మిగిలిందే ఇద్దరు సభ్యులు కాబట్టి వారిద్దరూ బాగుండాలని కోరుకుంటాను. ఒక రంగాన్ని, ఒక విభాగాన్ని సమర్థవంతంగా నడపాలి, దానికి న్యాయం చేయాలంటే నాయకుడు నటించొద్దు, అందులో లీనమై పనిచేయాలి, అందులో జీవించాలి.

1.20 మ. మా ముఖ్యమంత్రి గారు సమయం అని, ఇవీ చూడరు. ఎవరికో కాదు, మా రాజేందర్ గారికి కూడా తెలుసు. ఈరోజు అక్కడ ఉండవచ్చు కానీ, అన్నకు కూడా తెలుసు. ఐపాడ్‌లో రాత్రి రెండు, మూడు దాకా డిస్కాం ఫెయిల్ కావద్దని, 15 గ్రిడ్ సైకిల్స్ తిరగాలని, లోడ్ పెడ్డింగ్ విషయం గానీ, ఇంకోటి గానీ, ఇంకోటి గానీ అన్నింటినీ నిరంతరం పర్యవేక్షిస్తూ విద్యుత్‌ను బాగు చేసింది కెసిఆర్

కాదా అధ్యక్షా. ఇది ఎవరైనా కాదంటారా? కెసిఆర్ రాకముందు ఎలా ఉండే కరెంటు, వచ్చినాక ఎలా ఉంది గది తెలియదా. వాస్తవం కాదా చెప్పండి, నేను కాదంటానా. ఇదివరకు ఎలా ఉండేది, ఈరోజు ఎలా ఉంది. 7,778మెగావాట్ల నుండి 18,000 మెగావాట్లకు ఉత్పత్తిని పెంచితే, అదేదో కాదన్నట్లు, దానిని గుర్తించనట్లు మొత్తం కష్టాలున్నాయి, కరెంటు చీకట్లున్నాయని మాట్లాడితే ఎట్లా అధ్యక్షా.

అధ్యక్షా, ఇంకా దారుణమైన విషయం ఏమిటంటే, మేము ప్రభుత్వంలోకి వచ్చేనాటికి 19,03,000 వ్యవసాయ కనెక్షన్లు ఉండేవి. ఈరోజు 27,13,000 ఉన్నాయి. అంటే దాదాపు 8లక్షల కొత్త కనెక్షన్లు వచ్చాయి. దానితోపాటు మోటార్లకు మీటర్లు పెట్టాలని అంటారు. కొన్ని చెబితే ఎంత గలీజు అంటే, ఎంత బాధ అనిపిస్తుంది అంటే, మీరు చూడండి. అధ్యక్షా, వారు వ్రాసిన ఉత్తరం ఇది (ఉత్తరాన్ని సభలో ప్రదర్శించడం జరిగింది). మోటార్లకు మీటర్లు అని చెప్పే విషయంలో వారు ఎంత గొప్ప వారంటే, వారి ఆలోచన పరిధి ఎంత గొప్పది అంటే, సమాజాన్ని, రైతులను అర్థం చేసుకునే కేంద్ర ప్రభుత్వం ఎంత గొప్పది అంటే – 2021, జూన్ 9న Ministry of Finance, Government of India నుంచి ఇక్కడ ఉన్నటువంటి మన Additional Chief Secretary గారికి వారు ఉత్తరం వ్రాయడం జరిగింది. "Additional borrowing of 0.5% of GSDP linked to performance in power sector". పవర్ సెక్టార్‌లో రిఫామ్స్ తేవాలి అని చెప్పి ఉత్తరం వ్రాశారు. దానివల్ల సంవత్సారానికి ఆరువేల కోట్లు, ఐదేండ్లల్లో ముప్పై వేల కోట్లు మనకు వస్తాయని వ్రాశారు. వ్రాస్తే విద్యుత్ శాఖ మంత్రి వర్యులు మరియు ఆర్థిక శాఖ మంత్రి వర్యులు గౌరవ ముఖ్యమంత్రి గారితో కూర్చొని లోతుగా అధ్యయనం చేయడం జరిగింది. పైన ఒకటి ఉంటుంది, ఫైన్ ప్రింట్ ఒకటి ఉంటుంది అనలు ఇది ఏమిటని అధ్యయనం చేశాం. దీనిని మీద్వారా గౌరవ సభ్యులకు కూడా పంపిస్తాం. అందులో ఏముందంటే, Performance evaluation Criteria, అంటే ఏ ప్రాతిపదికన ఇస్తారంటే, సబ్సిడీ పేమెంట్ విషయంలో full marks , if there is no power subsidy for agriculture connections in the State. అంటే, సంవత్సరానికి పదివేల కోట్లు ఖర్చుపెట్టి ఏదైతే ప్రభుత్వం రైతులకు కరెంట్‌ను ఉచితంగా అందిస్తున్నదో, అది లేకపోతే కేంద్ర ప్రభుత్వం మాకు full marks, వేస్తుందంట. అనలు ఏమన్న ఇది పద్ధతా అధ్యక్షా? రైతులను ఆదుకునే ఆలోచన గిట్ల ఉంటుందా. దీనిని తమరిద్వారా వారికి పంపిద్దాం, వారిని జాగ్రత్తగా చదువుకోమనండి. ఒక్కటి కాదు అధ్యక్షా. ఇందులో వారు ఎంత బాగా వ్రాస్తారంటే, ఎంత నీట్‌గా వ్రాస్తారంటే, payment of incentive to farmers for reduction in power consumption will also be considered. For this, connection should be metered. కనెక్షన్‌కు మీటర్ పెట్టాలే, పెట్టి మెజర్ చేయాలని బరాబర్ వ్రాశారు అధ్యక్షా. ఇంకా నిస్సిగ్గుగా బయట వారి అధ్యక్షుల స్టేట్‌మెంట్స్ చూస్తుంటాను. ఏ మేమేడ అన్నాం, మేము అన్నే, అన్నే. ఏమన్న అంటే బుకాయించుడే అధ్యక్షా. బుకాయించుడు, దబాయించుడు నేర్చుకున్నారు. ఇని కేంద్ర ప్రభుత్వం వ్రాసిన ఉత్తరాలు కాదా? వీటిని కూడా disown చేసుకుంటారా? గింత నిస్సుగ్గుగా వారే ఉత్తరాలు వ్రాసి, వారే అబద్ధాలు చెప్పి, కాగితాల్లో కేంద్ర ప్రభుత్వం వ్రాసిన ఉత్తరాలని కూడా కాదంటారా? ఇది వారిదే అధ్యక్షా. మీద్వారా వారికి పంపిస్తాను.

అధ్యక్షా, ఇట్లా వీళ్లవి ఎన్ని ఉన్నాయంటే, వీళ్లు రైతుల గురించి మాట్లాడటం, మేము వినడం. నిజంగా కూడా మా ఖర్మ అనుకోవాలి తప్ప, ఇంకోటి కాదు. అధ్యక్షా, మా గవర్నర్

గారు నిన్న చెప్పారు. రైతాంగ ప్రయోజనాలకు వ్యతిరేకంగా, విరుద్ధంగా మోటార్లు పెట్టాలని మీరు చెప్పినా, వారు ఆదేశించినా అవసరమైతే రూ.30,000కోట్లు కాదనుకుంటాం. కానీ, ఎట్టి పరిస్థితుల్లో ఆ పని చేయం అని కుండ బద్దలు కొట్టినట్లు చెప్పాం. ఈరోజు కూడా చెబుతున్నాం, బరాబర్ చెబుతాం. రేపు కూడా చెబుతాం. వారు ఎన్ని రకాలుగా, ఎంతమంది గుత్తేదారులకు కొమ్ముకాసినా, ప్రైవేటు కంపెనీల తరఫున వకాల్తాలు పుచ్చుకొని, శ్రీలంకలో చెప్పినట్లుగా వారికి ప్రాజెక్టులు ఇవ్వాలని పైరవీలు చేసినా ఇక్కడ మాత్రం తెలంగాణలో కెసిఆర్ ఉండగా పప్పులు ఉడకవ్. కెసిఆర్ గారు ఉన్నంత కాలం తెలంగాణ రాష్ట్ర రైతుల ప్రయోజనాల విషయంలో రాజీ ఉండదని నేను చెబుతున్నాను.

అధ్యక్షా, ఇది కూడా నా లెక్క కాదు. కేంద్ర ప్రభుత్వంలో విద్యుత్ శాఖ ఉంటుంది. విద్యుత్ శాఖ లెక్క అధ్యక్షా. విద్యుత్ వినియోగం అనేది ఒక కొలమానం, ఒక ప్రాతిపదిక. ఒక నగరం గానీ, ఒక పట్టణం గానీ, ఒక రాష్ట్రం గానీ, ఒక దేశం గానీ ఆర్థికాభివృద్ధి సాధించిందా లేదా అనే కొలమానంలో critieriaలో, consumption of power is one important criteria. భారతదేశంలోనే 2014-15లో Telangana per capita consumption of power is 1356 units. ఈరోజు 2,126 యూనిట్లతో రాష్ట్రాల్లో నెంబర్ వన్ స్థానాల్లో తెలంగాణ ఉన్నమాట వాస్తవం కాదా? అని నేను అడుగుతున్నాను. Is it not a barometer of growth? ఇది వాస్తవం కాదా? ఇది కూడా కాదంటారా? అధ్యక్షా, అది మాత్రమే కాదు. ఈవాళ్ళ కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఒక టార్గెట్ ఇచ్చింది. 2000 మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్‌ను, అంటే renewable energy ఇవ్వాలని చెప్పారు. 2000 వేలే కాదు అధ్యక్షా, 250శాతం అధికంగా అంటే, 5078మెగావాట్ల ఉత్పత్తికి చేరుకున్నామనే మాట ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అంటే we are responsible Government. విద్యుత్తును ఎటు పడితే అటు కాకుండా, ఈ పద్ధతిలో పునరుత్పాదక విద్యుత్ ద్వారా ఉత్పత్తి చేస్తున్నాం. కానీ, వారిది ఎలా ఉంది. మేమేమో బాధ్యతగా పనిచేస్తున్నాం. వాళ్లది ఎట్లా అంటే అధ్యక్షా. ఎంత దారుణం అంటే, మిర్యాలగూడ నియోజకవర్గంలో యాదాద్రి Ultra Mega Power Project కడుతున్నాం. భవిష్యత్తులో రాష్ట్రజనాభా పెరుగుతుంది, దానిద్వారా విద్యుత్ అవసరాలు పెరుగుతాయని విద్యుత్ ప్రాజెక్టులు కడుతున్నాం. ఎంత అన్యాయం అంటే, Power Finance Corporation (PFC)కి ఫోన్ చేసి బెదిరిస్తారు. మీరు రుణాలు ఇవ్వవద్దు, మంజూరు అయినవాటిని కూడా ఆపండి, తెలంగాణ ప్రభుత్వానికి మంచి పేరు వస్తోంది, అక్కడ కరెంట్ కోతలు షురూ అయితేనే ప్రభుత్వం మీద వ్యతిరేకత వస్తుంది అని ఆర్ఈసికి ఫోన్ చేసి బెదిరిస్తారు. ఆఖరికి ఏమైందంటే, కేంద్ర ప్రభుత్వంలోని పరిశ్రమల మంత్రి, శ్రీ మహేంద్రనాథ్ పాండే అని ఒక మంచాయన ఉన్నారు. బిహెచ్ఈఎల్ సంస్థ ఆయన క్రిందకే(భారీ పరిశ్రమల శాఖ) వస్తుంది. దాంతో ఈ బిహెచ్ఈఎల్ సంస్థ అధికారులు కేంద్ర పరిశ్రమల మంత్రివర్యుల దగ్గరకు వెళ్లి, కెసిఆర్ గారి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రైవేట్ వారికి అప్పజెప్పకుండా Ultra Mega Power Projectను మా బిహెచ్ఈఎల్‌కు ఆర్డర్ ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను అమ్మే ప్రయత్నం చేస్తుంటే ఆయన కాపాడే ప్రయత్నం చేస్తున్నాడు, కాపాడే రాష్ట్రానికి కూడా రుణాలు ఇవ్వకుండా ఇలా ఇబ్బంది పెడితే, గోస పెడితే ప్రాజెక్టు ఆగిపోతుంది, బిహెచ్ఈఎల్ నష్టపోతుందని కేంద్ర మంత్రివర్యులకు మొరపెట్టుకోవడం జరిగింది. దాంతో

బిహెచ్ఈఎల్ అధికారుల ఒత్తిడివల్ల ఈ మహేంద్రనాథ్ పాండే గారు వారి ప్రభుత్వంలోని ఇంకో విద్యుత్ శాఖ మంత్రివర్యులైన శ్రీ ఆర్.కె. సింగ్ గారికి ఇది మంచిది కాదు, రుణాలు ఆపుడు మంచిది కాదు, ఇట్లాంటి విధానం బందు చేసుకోండి, దేశ పురోగమనంలో ఇదొక ముఖ్యమైన ప్రాజెక్ట్ అని ఉత్తరం వ్రాయడం జరిగింది. అంటే, గింత కక్ష, గింత పగ. తెలంగాణలో విద్యుత్ వెలుగులు ఉంటే, కెసిఆర్ గారికి మంచి పేరు వస్తుంది. రైతులు సంతోషంగా ఉంటే కెసిఆర్‌కు మంచి పేరు వస్తుంది, ప్రజలు సుఖంగా ఉంటే, కెసిఆర్ గారికి మంచిపేరు వస్తుంది. ఆ మంచిపేరు రానివ్వద్దు. ఏదైనా చేసి ఇచ్చగొట్టాలే. ఇంకా దుర్మార్గం ఏమంటే, మా రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కోరుకంటి చందర్ గారు ఇక్కడే ఉన్నారు. విభజన చట్టం ప్రకారం National Thermal Power Corporation(NTPC) కి సంబంధించి 4,000 మెగావాట్ల Ultra Mega Power Projectను రామగుండంలో నిర్మించాలి. కట్టారా అధ్యక్షా? 2019 వరకే విభజన చట్టం ప్రకారం.. ఆయన పది ఏండ్లు అయింది అన్నారు ఇందాక. అవును దీనికి తొమ్మిది ఏండ్లు దగ్గర పడ్డాయి. మరి తొమ్మిది ఏండ్లల్లో ఎన్‌టిపిసికి 1600 మెగావాట్ల ప్రాజెక్టును కట్టడానికి వారికి చాతనైతలేదా? చట్టంలో ఇచ్చిన మాట నిలబెట్టుకొనేందుకు 2019 కల్లా పూర్తి చేయాలి వారు. చేయలేదు, అందుబాటులోకి రావాలి. కానీ, రాలేదు. ఇగో ఇదీ వాళ్ల పనితీరు. ఒకవైపేమో మేము దక్షతతో పనిచేసుకొంటూ ముందుకు పోతుంటే, ఇక్కడేమో ఇబ్బందులు పెడుతూ, లోన్లు ఇవ్వకుండా ఆపుతూ, బ్లాక్‌మెయిల్ చేస్తూ, ఈ రాష్ట్రరైతుల మీద పగబట్టినట్లు చేస్తూ, రాష్ట్రంమీద కత్తిగట్టినట్లు చేస్తూ, మరొకవైపు వాళ్లు చేయాల్సిన పనులు చేయకుండా ఎన్‌టిపిసిని కూడా ఆపుతున్నారు. ఈ రకంగా కారుచౌకగా మనకు వచ్చే విద్యుత్‌ను కూడా గండికొడుతోంది కేంద్ర ప్రభుత్వం, ఇది వాస్తవం.

అధ్యక్షా, వాళ్లు ఏమనుకున్నా సరే, వాళ్లు ఎట్లా చేసుకున్నా సరే. కానీ, మళ్లీ వాళ్ల సంస్థలే నివేదికలు ఇస్తాయి. నీతి ఆయోగ్ ఇచ్చిన నివేదికను చూపిస్తాను(నివేదికను సభలో ప్రదర్శించడం జరిగింది). ఏమంటారంటే, affordability, access, reliability లో, లభ్యత, విశ్వసనీయత, ధరల్లో ఈ మూడు అంశాల్లో భారతదేశంలోనే రెండవ సమున్నత స్థానంలో తెలంగాణ విద్యుత్ రంగం ఉందని నీతి ఆయోగే స్వయంగా రిపోర్ట్ ఇచ్చింది. కావాలంటే అది కూడా వాళ్లకు పంపిస్తాను, చూసుకోమనండి.

అధ్యక్షా, విద్యుత్ రంగంలో తెలంగాణ సాధించిన అభివృద్ధి గురించి ఒక్క మాటలో చెప్పాలంటే, ఉమ్మడి రాష్ట్రంలోని కాంగ్రెస్ పరిపాలనలో మొత్తం జిల్లాల్లోని peak demand was 13,162MW. కానీ, ఈరోజు ఇప్పుడున్న తెలంగాణలో, ఆనాటి పది జిల్లాల్లోని ఇప్పుడున్న 33 జిల్లాల peak demand was 14,160MW అనే విషయాన్ని నేను గుర్తు చేస్తున్నాను. మరి ఎక్కడి తెలంగాణ ఎక్కడికి పోయింది. ఇంకా గమ్మత్తు ఏమిటంటే, వాళ్ల ఎన్‌టిపిసి విద్యుత్ కేంద్రాలు కూడా నడుస్తుంటాయి, మన సింగరేణివి కూడా నడుస్తుంటాయి. కెసిఆర్ గారి నాయకత్వంలో, సింగరేణి ఎం.డి., శ్రీధర్ గారి నాయకత్వంలో మన సింగరేణి విద్యుత్ కేంద్రాలు ఎంత అద్భుతంగా నడుస్తున్నాయంటే.. భారతదేశంలోని 250 ప్రైవేట్ రంగంలోని, పబ్లిక్ సెక్టార్‌లోని థర్మల్ పవర్ స్టేషన్లతో పోటీపడుతూ గత ఆరు సంవత్సరాలుగా highest plant load factor 91.15% తో నెంబర్ వన్ అవార్డు తీసుకుంటున్నది మన సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రాలు అనే మాట ఈ సందర్భంగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. అంటే, నాయకుడు నటించవద్దు, లీనమైపని చేయాలని ఎందుకు అన్నానంటే ఇవన్నీ సూక్ష్మంగా గమనిస్తే గానీ అర్థం కావు అధ్యక్షా. ఊకదంపుడు ఉపన్యాసాలు చెబితే అంతకంటే కాదు అధ్యక్షా.

1.30 మ. అధ్యక్షా, ఒక నాడు మా కరీంనగర్‌లో నల్లోజుల సదాశివుడనే కవి గారు ..తలాపున పారుతుంది గోదారి, మన చేను, మన చెలక ఎడారి అని ఒకపాట రాశారు. అనాడు ఉద్యమ కాలంలో చాలా ప్రసిద్ధి గాంచి, అందరికీ తెలిసిన పాట ఇది. ఆరోజ దశాబ్దాలుగా దగా పడ్డ తెలంగాణ, దశాబ్దాలుగా ఉద్దేశపూర్వకంగా వెనుకకు నెట్టేయబడ్డ తెలంగాణ సాగునీటి రంగం ఈరోజ గౌరవ ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో ముందుకు దూసుకుని పోతావుందని గర్వంగా చెప్పొచ్చు. నేను చెప్పడం కాదు, ఇంటికి పోయిన తరువాత మీ పిల్లలను అడగండి. గూగుల్‌లో కొట్టమనండి, ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఎక్కడ ఉందని గూగుల్‌ని అడిగినా భారతదేశంలోని తెలంగాణ రాష్ట్రంలో ఉందని చెపుతుంది. మీకు అనుమానాలు ఉండొచ్చు కాని వాళ్లకు లేవు. అనాడు నత్తలే సిగ్గుపడే స్పీడుతో వీళ్ళు ప్రాజెక్టులు నడిపితే, ఈ రోజు పెండింగు ప్రాజెక్టులన్నిటినీ రన్నింగు ప్రాజెక్టులుగా చేసి కాలంతో పోటీ పడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద కాళేశ్వరం ప్రాజెక్టును కట్టి అద్భుతంగా ముందుకు తీసుకుని పోతున్నాము. ఈ రోజ తెలంగాణ విజయం ఏ స్థాయిలో ఉందంటే – మా రాజన్న సిరిసిల్ల జిల్లా ఒకనాడు కరువుకు, కాటకాలకు మెట్ట ప్రాంతంగా పేరుపడ్డ జిల్లా. ఆ జిల్లాలో ఈరోజు భూగర్భ జలాలు ఆరు మీటర్లు పైకి వచ్చాయి. మిషన్ కాకతీయ వల్ల, కొత్తగా కట్టిన రిజర్వాయర్ల వల్ల కాళేశ్వరం ప్రాజెక్టు పుణ్యమా అని నీళ్ళు ఆరు మీటర్లు పైకి వచ్చి, బోర్లు ఉల్టా కొడుతున్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని భూగర్భ జలాల సంరక్షణ, నీటి సంరక్షణ విధానాలు ఈరోజు యువ ఐ.ఏ.ఎస్., ఐ.పి.ఎస్ అధికారులకు పాఠాలు చెప్పే ముస్సోరీలోని లాల్ బహదూర్ శాస్త్రి అకాడమీలో పాఠ్యాంశంగా మారినవి అంటే ఇది మన ఘనత కాదా? మన తెలంగాణకు ఇది గర్వ కారణం కాదా అని నేనడుగుతున్నాను. ఇది వాస్తవం కాదా? అధ్యక్షా, తెలంగాణ ఏర్పడక ముందు ఆనాడు 2004 సం. నుంచి 2014 సం.వరకు మొత్తం సాగునీటి ప్రాజెక్టుల మీద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పది సంవత్సరాలలో ఖర్చు చేసింది రూ.38,405 కోట్లు మాత్రమే. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత గత తొమ్మిది సంవత్సరాలలో భారీ, మధ్యతరహా ప్రాజెక్టులమీద మన ప్రభుత్వం ఖర్చు చేసింది రూ.1,46,000 కోట్లు. అధ్యక్షా, కాళేశ్వరం ఎంతపెద్ద ప్రాజెక్టు అంటే, దాన్ని వీళ్ళు గుర్తించరు, ఆ ప్రాజెక్టు గురించి మాట్లాడరు. కానీ డిస్కవరీ ఛానెల్ గుర్తించింది. Lifting a river, 80 మీటర్లు సముద్ర మట్టం నుంచి 618 మీటర్లకు ఒక నదినే మలుపుతున్నారని తెలంగాణ ప్రభుత్వాన్ని, ఆ ప్రభుత్వంలోని ఇంజనీర్లను శ్లాఘిస్తూ, మన ముఖ్యమంత్రిగారి పనితనాన్ని కీర్తిస్తూ మన ప్రభుత్వాన్ని ప్రస్తుతిస్తూ, మన రాష్ట్రం యొక్క గొప్పతనాన్ని డిస్కవరీ ఛానెల్ మొత్తం ప్రపంచానికి చూపించింది అధ్యక్షా. ఇది గర్వకారణం కాదా? దురదృష్టం ఏంటంటే దీన్నికూడా ప్రతిపక్షంలోని వారు, కేంద్రంలోని వారు గుర్తించడం లేదు. అధ్యక్షా, ఒక సంవత్సరం క్రింద సురభి వాణిదేవి గారి ఎం.ఎల్.సి ఎలక్షన్ ప్రచారంలో భాగంగా నేను మా ఎం.పి రంజిత్‌రెడ్డి గారి ఇంటికి వెళ్ళాను. ఆయన ఇంట్లో విద్యా సంస్థల యజమానులతో మీటింగు పెట్టాము. ఆ మీటింగుకు అందరూ వచ్చారు. వారికి అల్పాహారం పెట్టి వాణిదేవి గారికి ఓటు వేయండి, మా ప్రభుత్వాన్ని సమర్థించండి అని నేను అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. అక్కడ ఒక పెద్దమనిషి కొంచెం సీరియస్‌గా, గంభీరంగా కూర్చుని ఉన్నాడు. ఏమైంది సార్, మీరు ఏమి చెప్పడం లేదు, ఏమీ మాట్లాడటం లేదని అడిగితే, ఒక్కసారి నాకు మైకు ఇస్తారా అని మైకు తీసుకుని ఆయన ఎంత గొప్పగా మాట్లాడాడంటే – నా పేరు కృష్ణారెడ్డి, నేను దాదాపు రెండు దశాబ్దాల క్రితం ఎస్.వి.ఎస్ అనే ఒక మెడికల్ కాలేజీని మహబూబ్‌నగర్‌లో పెట్టాను. నా సొంత ఊరు జడ్చర్ల నియోజకవర్గంలోని

ఐతవోలు. ఒకనాడు నన్ను నీ చేను ఎక్కడవుంది అని అడిగినపుడు చెరువు క్రింద ఉంది అని చెప్పేవాడిని, కానీ కెసిఆర్ గారు వచ్చిన తరువాత ఈరోజు నీ చేను ఎక్కడ వుందని అడిగితే చెరువు క్రింద చేనుందని చెప్పడం లేదు చేను క్రిందకి చెరువు వచ్చింది, చెరువు క్రింద చేను కాదని చెపుతున్నానని చెప్పిండధ్యక్షా ఆయన. నేను ఆశ్చర్యపోయి, నేను ఇక్కడికి వచ్చానని అలా చెపుతున్నావా లేక నిజమేనా అని అడిగితే, ఆయన అన్న మాట ఏంటంటే, ఇప్పుడు నీళ్ళు ఎక్కువైపోయి రొయ్యల చెరువు వేయాలా లేదా చేపల చెరువు వేయాలా అని మేము ఆలోచించుకుంటున్నాము అని చెప్పాడు. అధ్యక్షా, ఎక్కడ జడ్చర్ల, ఎక్కడ మహబూబ్‌నగర్, ఎక్కడ చేపల చెరువులు, ఎక్కడ రొయ్యల చెరువులు! అంటే ఇవన్నీ ఒక కొలమానం. ఇవన్నీ ప్రతిపక్ష నాయకులకు కనపడదు. కేంద్రప్రభుత్వానికి వినపడదు. జాతీయ ప్రాజెక్టులను ప్రక్కన ఉన్న కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ఇస్తారు. మనకు ఇవ్వరు. నిన్నటికి నిన్న బడ్జెట్‌లో అప్పర్‌భద్రకు రూ.5,300 కోట్లు ఇచ్చారు. ఇక్కడ ఉన్న ఎం.పిలకు చీమ కుట్టినట్టు కూడా ఉండదు. వారి నుంచి ఏమీ స్పందన ఉండదు. ఇంకా విచిత్రం ఏమిటంటే 2017వ సంవత్సరంలో 1,75,000 మంది సభ్యులు కలిగిన American Society for Civil Engineers మీటింగులో మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కాళేశ్వరం ప్రాజెక్టులపై ఒక ప్రజెంటేషన్ ఇచ్చాను. నెలరోజుల క్రితం ఆ ఇంజనీర్ల టీం మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టును చూడడానికి వచ్చారు. వారు చూసి this is an extraordinary engineering feat, ఇంతపెద్ద ఎత్తున నీళ్ళు పంప్ చేయడం అంటే సామాన్యమైన విషయం కాదు, మీ ముఖ్యమంత్రి గారైనా, లేదా మీ ఇంజనీర్లు కానీ మా అమెరికా సొసైటీ ఫర్ ఇంజనీరింగ్ యాన్యువల్ మీటింగుకు వచ్చి పూర్తయిన ఆ ప్రాజెక్టులపై ప్రజెంటేషన్ ఇవ్వండని ఆహ్వానించారు అధ్యక్షా. అంటే అంతర్జాతీయ సంస్థలు కూడా ఈరోజు తెలంగాణాలోని ప్రాజెక్టులను గుర్తిస్తున్నాయి. కానీ ప్రతిపక్షాల నాయకులు మాత్రం గుర్తించరు. ఓకల్ ఫర్ లోకల్ అని ఒక నాయకుడు అంటారు. అంటే మన ప్రభుత్వంలో జరిగే మంచి మంచి పనులను గురించి గొంతు చించుకుని చెప్పుకోవాలి అంటాడు. కానీ ఒక్కసారి కూడా ఆయన మన్-కీ-బాత్‌లో గానీ, ఇంకో బాత్‌లో గానీ తెలంగాణ ప్రస్తావన రాదు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఉన్నది తెలంగాణాలోనే అనే ప్రస్తావనే తీసుకురాడు. అసలు ఆయన నోటి నుంచి తెలంగాణ అనే పదం ఉచ్చరించడానికే ఎందుకో ఆయనకు మనసొప్పదు. ఆత్మనిర్భర్ భారత్ అంటాడు, ఇంకేదో అంటాడు, ఇంకేదో అంటాడు. కానీ ఇంత చిన్న రాష్ట్రంలో ఇంత పెద్ద ప్రాజెక్టును ఇంత స్వల్ప సమయంలో కడితే దానిగురించి ప్రస్తావనే ఉండదు, సపోర్టు ఉండదు.

అధ్యక్షా, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం - తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన ఐదవ రోజు, జూన్ 7వ తారీఖునాడు ముఖ్యమంత్రిగారు స్వయంగా ప్రధాన మంత్రిగారికి ఉత్తరం రాశారు. మాకు గోదావరి నదిలో ధోకా లేదు, క్రిష్ణానదితోనే సమస్య ఉంది. అక్కడే దేశంలోనే అత్యంత క్షామిత, దుర్భిక్షమైన మహబూబ్‌నగర్ జిల్లా ఉంది. దానితో పాటూ పక్కనే ఫ్లోరైడ్ పీడిత నల్గొండ జిల్లా, దానిపక్కనే రంగారెడ్డి జిల్లా, హైద్రాబాదు మహానగరం ఉన్నది. ఇవన్నీ క్రిష్ణాబేసిన్‌లోనే ఉన్నాయి. ఆనాడు ట్రిబ్యునల్ దాదాపు 811 టిఎంసిల నీళ్ళను కేటాయించింది. మీరు వెంటనే ట్రిబ్యునల్‌కు రెఫర్ చేయండని ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఐదవ రోజు ముఖ్యమంత్రిగారు స్వయంగా లేఖను రాసుకుపోయి ప్రధాన మంత్రిగారిని కలిసారు. ఎనిమిదిన్నర ఏండ్లు అయింది సార్, ఇప్పటికీ కూడా ప్రధానమంత్రిగారికి ఒక్క ఉత్తరం రాసేందుకు తీరిక లేదు. ఆయన చేసేది కూడా

ఏమీ లేదు. ఒక్క ఉత్తరం కూడా రాయలేదు. వాళ్ళ వాటర్ రిసోర్సెస్ డిపార్టుమెంటు– ఈ విషయం ఏదైనా తేల్చండి అని ట్రిబ్యునల్‌కు ఉత్తరం రాయాలి. అధ్యక్షా, ఒక కుటుంబంలోని అన్నాదమ్ములు ఇద్దరు వేరు పడితే తండ్రి ఏమి చేయాలి. పెద్దన్న పాత్రలో ఉన్న వాళ్ళు, తండ్రిపాత్రలో ఉన్న వాళ్ళు ఏమి చేయాలి? పెద్దోడు, చిన్నోడు తన్నుకోకుండా జాగ్రత్తగా ఆస్తుల పంపకాలు చేయాలి. మేము అదే అడుగుతున్నాం కదా? ఎనిమిదన్నరేళ్ళు సరిపోవడం లేదా వీళ్ళకు? ఒకవైపు సాయం చేయరు. జాతీయ ప్రాజెక్టు హోదా ఇవ్వరు. మీదికెళ్లి దుర్మార్గంగా నీటి వాటా కూడా తేల్చరు. పైగా అప్పుల పాలు చేస్తుండని మాట్లాడతారు వీళ్ళు. దానిగురించి కూడా చెప్తాను అధ్యక్షా. ఈ రకంగా సాగునీటి రంగంలో చాలా విజయాలు సాధించాము. ఒక్క మాటలో తెలంగాణ ఏమి సాధించిందో చెప్పాలంటే రివర్స్ పంపింగ్ కు కేరాఫ్‌గా కాళేశ్వరం మారితే, రివర్స్ మైగ్రేషన్ కు కేరాఫ్‌గా ఈరోజు మా మహబూబ్‌నగర్ పాలమూరు రంగారెడ్డి జిల్లా మారింది. ఒకసారి మా గద్వాల్ ఎం.ఎల్.ఎ క్రిష్ణమోహన్ రెడ్డి గారు ఒక కార్యక్రమం కోసం పిలిచారు. అక్కడకు వెళుతున్నప్పుడు కొంత సమయం ఉంటే దారిలో ఒక పత్తి చేను దగ్గర ఆగాము. ఆ చేనులో ఒక 60,70 మంది కూలీలు పనిచేస్తున్నారు. ఆ కూలీలు గద్వాల్‌వాళ్ళో, ఆలంపూర్‌వాళ్ళో అనుకున్నాం. ఆ కూలీలను మీరు ఎక్కడ నుంచి వచ్చారు అని అడిగినపుడు వారు ముసిముసి నవ్వులు నవ్వుకుంటూ మాది తెలంగాణ కాదు సార్, మాది కర్నూలు అని కొంతమంది, రాయచూర్ అని కొంతమంది చెప్పారు. ఎక్కడి తెలంగాణ ఎక్కడకి పోయింది సార్. ఒకప్పుడు దేశంలో ఎక్కడ నిర్మాణం పనులు జరుగుతున్నా, అక్కడ కూలీలను మీరు ఎక్కడి వాళ్ళు అని అడిగితే మాది పాలమూరు అనేవాళ్ళు. ఈరోజ ఆ పాలమూరుకు వెళ్ళి అక్కడ పనిచేస్తున్న కూలీలను మీరు ఎక్కడి వాళ్ళు అని అడిగితే మేము రాయచూర్, కర్నూల్ నుంచి వచ్చాము అనే పరిస్థితి ఉందంటే – రివర్స్ మైగ్రేషన్‌కి ఈరోజు పాలమూరు వేదిక అయింది. ఇది కాదా తెలంగాణ ప్రభుత్వం ఘనత అని అడుగుతున్నాను. అధ్యక్షా, ఈ రోజు తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన ఎన్నో విప్లవాత్మకమైన పథకాలలో నాకు, నాతోపాటూ చాలా మంది మిత్రులకు సంతృప్తినిచ్చిన పథకం 'దళిత బంధు' పథకం. ఈ దళిత బంధు పథకం అర్థం చేసుకునేవారికి, మనసున్న వారికి అర్థం అవుతుంది తప్ప ఉత్తగనే ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చి, పైపైన నాలుక చివరి మీదకెళ్లి దళితుల మీద ప్రేమ చూపించేవారికి అర్థం కాదు అధ్యక్షా. వారు అర్థం చేసుకుందాం అనుకున్నా, వారికి అర్థం కాదు. ఎందుకంటే మానవీయ కోణంలో ఇందాక మా వెంకటవీరయ్య గారు చెప్పారు. బాటమ్ ఆఫ్ ద పిరమిడ్ – ఆ బాటమ్ ఆఫ్ ద పిరమిడ్‌లో ఎవరున్నారు. అధ్యక్షా, ఈరోజు ఈ దేశంలో అత్యంత నిర్భాగ్య స్థితిలో, అత్యంత బీదరికంలో ఉన్నవాళ్ళు ఎవరు? ఏ గ్రామానికి పోయినా, ఏ పట్టణానికి పోయినా దళితులే ఉన్నారు. మరి ఎవరిని ఉద్ధరించాలి, ఎక్కడ నుంచి మొదలు పెట్టాలి? అక్కడ నుంచే మొదలు పెట్టాలి. అందుకే ఒక విప్లవాత్మకమైన కార్యక్రమాన్ని పెట్టి డా.బాబాసాహెబ్ చెప్పినట్టు రాజకీయంగా ఒక మనిషికి ఒక ఓటు, ఒక విలువ అనే సూత్రం ఉంది. కానీ సామాజిక, ఆర్థిక జీవనంలో మాత్రం ఒక మనిషికి ఒక విలువ రావాలి అంటే ఆర్థిక అసమానత తొలగాలని చెప్పాడు. ఆ ఉద్దేశ్యంతో మేమొక మంచి కార్యక్రమం పెడితే ఈరోజు దానికి కూడా వక్రీకరణ. హుజూరాబాద్ ఎలక్షన్ కోసం పెట్టారు అని ఒకాయన అంటాడు. వారు ఇక్కడ ఉన్నప్పుడే బడ్జెట్‌లో దళిత బంధు ఆమోదం జరిగింది. ఆ తరువాత ఎప్పుడో హుజూరాబాద్ ఎన్నిక వచ్చింది. దానికోసం పెట్టారని దురుద్దేశాలు ఆపాదించి... అధ్యక్షా, నేను ఈరోజు వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

1.40 మ. అధ్యక్షా, దళిత బంధు ద్వారా ఒకరు, ఇద్దరు కాదు, 38,511 యూనిట్లు ఆల్‌రెడీ గ్రౌండ్ అయినాయి. రూ.3911 కోట్లు ఇప్పటికే దీని క్రింద విడుదల అయినాయి. అందులో చింతకాని మండలం కూడా ఉంది. మరొక నాలుగు మండలాలు కూడా ఉన్నాయి. వారు అన్నారు ఎక్కడా లేదని. వాస్తవం కాదు. హుజూరాబాద్‌కి నేను మొన్న స్వయంగా వెళ్లి, పరిశీలించాను. 16 వేల యూనిట్లు గ్రౌండ్ అయినాయి. ఆగస్టు 16,2023కి రెండు సంవత్సరాలు నిండుతుంది, ఈ దళిత బంధు ప్రారంభించి. ఆరోజు కరీంనగర్ జిల్లాలో అద్భుతమైన రీతిలో దళిత బంధు సమ్మేళనం జరుపుతాం. తప్పకుండా లబ్ధిదారులందరినీ తీసుకువచ్చి, జాతీయ స్థాయిలో మేధావులందరినీ ఆహ్వానించి, ఈ అద్భుతమైన పథకాన్ని దేశం మొత్తం పరిచయం చేస్తాము. దీని కొరకు ఇప్పటి వరకు రూ.3,811 కోట్లు ఖర్చయినాయని నేను ఈ సందర్భంగా చెబుతున్నాను. కాని మేము ఏం చెబుతున్నామంటే ఆ 3,811 కోట్లతో ఎంత సంపద పునరుత్పత్తి అయింది, ఎంత రిటర్న్ ఆన్ ఇన్వెస్ట్‌మెంట్ వచ్చింది ఆ లెక్క కూడా తీయడానికే ఇక్కడ సెంటర్ ఫర్ ఎకనామిక్స్ అండ్ సోషల్ స్టడీస్(సెస్)కి అప్పజెప్పినాం ఆ పని. దళితుల జీవితాల్లో వెలుగు నింపే ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రానికి కూడా ఎంత సంపద వస్తున్నది అనేది అర్థం చేసుకోవాలి. కొంత మంది తెలవక మాట్లాడుతున్నారు అధ్యక్షా. ఇదేదో పంచిపెట్టే కార్యక్రమం, ఓట్ల కోసం చేసే కార్యక్రమం అని మాట్లాడుతున్నారు. తప్పు.

ఇంకా చెప్పాలంటే దళిత సంక్షేమం చాలా ఉంది. చాలా మంది పారిశ్రామికవేత్తలకు సబ్సిడీలు, యూనిట్లు ఇవన్నీ ఉన్నాయి అధ్యక్షా. నేను వాటి జోలికి పోను. డిమాండ్స్ టైములో వివరిస్తాను. బాధాకరం ఏమిటంటే-భారతదేశం ఈరోజుకి కూడా, గౌరవ ప్రధాన మంత్రిగారి నాయకత్వంలో తొమ్మిది సంవత్సరాల కాలంలో ఆయన సాధించిన విజయాల గురించి కూడా నేను ఒకసారి చెప్పాలి అధ్యక్షా. ఎందుకంటే చెప్పకపోతే కూడా తప్పు అయితది.

ఈ మహా నాయకుడి నాయకత్వంలో ఈరోజు ఏం జరిగిందంటే highest inflation in 30 years. అత్యధిక ద్రవ్యోల్బణం ముప్పై ఏళ్లలో గౌరవ ప్రధాన మంత్రిగారి నాయకత్వంలో, మోడీ గారి నాయకత్వంలో మన దేశం సాధించిన ఘనత. అంతేకాదు. Highest Unemployment in 45 years. నలభై ఐదేళ్లలో ఎన్నడూ లేనంత పతాక స్థాయికి నిరుద్యోగం. ఇది గౌరవ మోడీగారు సాధించిన మరొక విజయం. వారు ఇంకా సాధించిన విజయాలు చెప్పాలి అధ్యక్షా. ప్రపంచంలోనే హయ్యస్ట్ సంట గ్యాస్ సిలెండర్ ధర ఎక్కడుంది అధ్యక్షా? మోడీగారి నాయకత్వంలో ఈ హయ్యస్ట్ సిలెండర్ ధర, మా ఆడబిడ్డలకు వారిచ్చిన కానుక. 400 రూపాయల సిలెండర్ ధరను 1200 రూపాయలు చేశారు. ప్రపంచంలో మూడవ అతి ఎక్స్‌పెన్సివ్ పెట్రోల్ ధర ఎక్కడుంది అధ్యక్షా? ఇండియాలో. ఇక్కడ ఒక పాయింట్ చెప్పాలి అధ్యక్షా. హయ్యస్ట్ అన్ ఎంప్లాయ్‌మెంట్, హయ్యస్ట్ ఇన్‌ఫ్లేషను, హయ్యస్ట్ సిలెండర్ ధర, హయ్యస్ట్ పెట్రోల్ ధర. మొన్న మా రాజేందరన్న కేంద్ర బడ్జెట్ తరువాత ఒక మంచి మాట చెప్పాడు. విన్నాక చాలా బాధనిపించింది. మోడీగారు అలవిగాని హామీలు ఇవ్వడం, చాలా గొప్ప వ్యక్తి, అసాధారణమైన మనిషి, రుషి అని చెప్పాడు. నేను నిజమేనేమో అనుకుని, తెలవక గూగుల్‌ని అడిగాను. గూగుల్ ఏం చెప్పిందంటే మోడీగారట 2018లో మాటిచ్చాడట. P.M. promises farmers' income double by 2022. 2022కల్లా ఈ దేశంలో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తా అన్నది నరేంద్ర మోడీ.

ఇంకేం చెప్పాడంటే Bullet trains to be reality in India by 2022. అంటే 2022 కల్లా బుల్లెట్ రైళ్లు ఈ దేశమంతటా ఉరుకుతూనే ఉంటాయట. మీరు ఎక్కడ కావాలంటే అక్కడ ఎక్కొచ్చన్నాడు అధ్యక్షా. ఇంకా ఏమన్నాడంటే every Indian will have a house by 2022. అంటే 2022 కల్లా ప్రతి భారతీయుడికి ఇల్లు ఉంటది. యాభై ఏడు లక్షల ఇళ్లు కట్టిస్తా- నరేంద్ర మోడీ. 2022 కల్లా ప్రతి ఇంటికి కరెంటిస్తా- నరేంద్ర మోడీ. ప్రతి ఇంటికి, ఊరికి కాదు. 2022 కల్లా ఎకానమీ ఐదు ట్రిలియన్ డాలర్లు అయితది- నరేంద్ర మోదీ. 2022 కల్లా అంతరిక్షంలోకి భారతదేశం నుండి అస్ట్రోనాట్లని పంపుతా- నరేంద్ర మోదీ. అలవి కాని హామీలు ఇవ్వడు. మాకు తెలుసు.

అధ్యక్షా, ఈ విధంగా P.M. Promises to double the income, every Indian will have a house by 2022. ఇంకో గమ్మతు చెబుతా అధ్యక్షా. మేము లక్షలాది మంది రైతులకు మేలు చేసే కాళేశ్వరం ప్రాజెక్టు గురించి మాట్లాడితే, వీళ్లు మాట్లాడుతారు- లక్ష కోట్లు పెట్టి ప్రాజెక్టు కడతరా, అందులో ఎంత అవినీతి పొంగుతుందో అని సంస్థలను పంపుతా ఉన్నారు. వేట కుక్కలు తిరుగుతున్నాయి అధ్యక్షా, తెలంగాణలో. మా వివేక్ చెప్పాడు- తిరుగుతా ఉన్నయి. వీళ్లమీద పడి, వాళ్లమీద పడి, వాడిని కొట్టి, వీడిని గుద్ది ఏమన్నా దొరుకుతదేమో అని తన్లాడతా ఉన్నారు. నేనడుగుతా ఉన్నా అధ్యక్షా. లక్షా పదివేల కోట్ల రూపాయలతో ఈ దేశానికి బుల్లెట్ ట్రెయిన్ అవసరమా? అని ప్రతిపక్షం అడిగింది. ఆయన ఏమన్నడో ఎరికేనా? ఆయనంటడు those opposing bullet train project, should travel on bullock carts. బుల్లెట్ ట్రెయిన్ వద్దనేవాళ్లు ఎడ్లబండి మీద తిరగండి అని మహానుభావుడు మోదీగారు చెప్పడంతో పాటు, ఆయన ఏమంటాడంటే దాని గురించి ఆయన అన్న మాట- లక్షా, పది వేల కోట్లు, I am quoting Narendra Modi. నా సొంత కథ కాదు. This is negligible price. అంటే లెక్కపెట్ట దగ్గ కాస్టే కాదు, ఇటీజ్ నథింగ్. అదొక చిన్న మొత్తం. అహ్మదాబాద్ నుండి ముంబైకి పోవడానికి లక్షా పది వేల కోట్ల బుల్లెట్ రైలు అవసరం అని చెప్పిండు నరేంద్ర మోదీ.

అహ్మదాబాద్ నుండి ముంబైకి పోవడానికి లక్షా పది వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టొచ్చు కాని, 45 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే ప్రాజెక్టుకి లక్ష కోట్లు ఖర్చు చేస్తే తప్పయితదా? ఇదేనా నీతి? అంటే ఎవరి మీదున్నది మీ ప్రేమ? ఎవరి మీదున్నది మీ concern? అసలు వీళ్లకి దేశం ఏవైనా పట్టిందా? కార్పొరేటు దోస్తులు. బాధ ఎక్కడనిపిస్తుందంటే మేము పింఛన్లు ఇస్తున్నాం సార్. భట్టిగారు వాళ్ల ప్రభుత్వం ఉన్నప్పుడు ఐదువేల కోట్ల రూపాయలు ఇచ్చి, దానికే వీళ్లు ఒకటే ఊదరగొట్టుడు. అబ్బబ్బ... మా జగ్గారెడ్డి అన్న బాగా మాట్లాడాడు కాని, రెండు వందల రూపాయల పింఛన్‌కి వీళ్లు ప్రపంచంలోనే ఇంకెవ్వరూ ఇవ్వలేదన్నట్లు ఇందిరమ్మ పెన్షను, ఇదీ, అది అని ఓ హడావుడి చేశారు. కాని ఈ రోజు రెండువేల పెన్షన్లు, మూడు వేల పెన్షన్లు 44 లక్షల, 50 వేల మందికి ఈ ప్రభుత్వం ఇస్తున్నది. వారి హయాంలో సంవత్సరానికి 800 కోట్ల రూపాయలు ఖర్చయ్యేది. 27 లక్షల మందికి. కాని ఈ రోజు 44న్నర లక్షల మందికి ఇప్పటిదాకా 50 వేల కోట్ల రూపాయలు తెలంగాణ ప్రభుత్వం ఖర్చుపెట్టింది, కేసీఆర్‌గారి నాయకత్వంలో. ఈ పని మేం చేస్తున్నాం. అందులో అందరున్నారు. 17 లక్షల 74 వేల మంది వితంతువులున్నారు, లక్షా నలభై వేల మంది ఒంటరి మహిళలున్నారు, 4 లక్షల 20 వేల మంది బీడీ కార్మికులున్నారు. బీడీ కార్మికులకు పింఛను కమ్యూనిస్టు ప్రభుత్వాలు కూడా ఇవ్వలేదు అధ్యక్షా. మేము ఇస్తున్నాం ఈ

ప్రభుత్వంలో. మమ్మల్ని ఎవరూ అడగలేదు. డిమాండ్ చేయలేదు, ధర్నా చేయలేదు, దరఖాస్తు పెట్టలేదు. మేము మాటివ్వలేదు. అయినా ఇస్తున్నాం. దాంతోపాటు 5 లక్షల 13 వేల మంది దివ్యాంగులు, 66 వేల మంది గీత కార్మికులు, 37,500 మంది నేత కార్మికులు. మొన్న మా ఆరోగ్య శాఖ మంత్రిగారు డయాలసిస్ బాధితులు 4,500 మందికి పెన్షన్లు ఇప్పిస్తున్నారు. రెండువేల మంది కళాకారులకు పింఛన్లు ఇచ్చుకుంటున్నం. ఈ రకంగా మేము పోతున్నాం సార్.

పోతే, ఆయన, గౌరవ ప్రధాన మంత్రి అంటాడు అధ్యక్షా, దేశానికి ఉచితాలు మంచివి కావట. పేద వాళ్లని మంచిగా చూసుకుంటే సోమరిపోతులవుతారట. ఇది వాళ్ల విధానం. వాళ్ల విధానం ఒకటే– చాలా స్పష్టం. 12 లక్షల కోట్ల రూపాయలు వాళ్ల దోస్తులకు మాఫీ చేసుకోవాలి. కార్పొరేట్ దోస్తులు, కార్పొరేట్ బడాబాబులకేమో 12 లక్షల కోట్లు మాఫి చేయాలి. అది చాలా అవసరం, అది ఉచితం. అది మంచిదట. ఇదేమో అనుచితమట. ఇదా నీతి? కేంద్ర ప్రభుత్వం ఎవరికోసం పనిచేస్తున్నది? పేదవాడి కోసం చేసిన పని ఒక్కటన్నా ఉందా ఈ దేశంలో? ఇంకా బాధాకరం ఏమిటంటే మేము ఉచిత కరెంటు ఇస్తున్నాం. తెలంగాణ ప్రభుత్వం సంవత్సరానికి పదివేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి రైతులకి ఉచితంగా కరెంటిస్తున్నది. వీళ్ల బాధ ఏమిటి? మోటర్లకు మీటర్లు పెట్టాలి. వెంటనే అర్జెంటుగా సబ్సిడీ ఎత్తివేయాలి. మొత్తం దేశంలోని రైతులందరికి కూడా ఉచితంగా కరెంటిస్తే లక్షా నలభై ఐదు వేల కోట్ల రూపాయలు, సంవత్సరానికి. వీళ్ల కార్పొరేటు దోస్తులకిచ్చిన పైసలల్లో ఈ తొమ్మిదేళ్లలో ఉచిత కరెంటు దేశం మొత్తంలో ఉన్న రైతు లందరికి ఇవ్వొస్తుండె. కాని ఇవ్వనియ్యరు. వాళ్ల మనసు అటు గుంజదు. పేరుకేమో దేశం కోసం, ధర్మం కోసం. పని చేసేదేమో హమ్ దో, హమారా దో. ఇద్దరు అమ్మాలి, ఇద్దరు కొనాలి. దేశం నడవాలి, ఉరకాలి. ఇక దాని గురించి నేను ఎక్కువ చెప్పను. మా వాళ్లు ఇప్పటికే బాగా చెప్పారు.

కళ్యాణ లక్ష్మి గురించి మా సోదరులు చెప్పారు. మా మీద కొందరు విమర్శ చేస్తారు. కేసీఆర్ కుటుంబ పాలన అని మాట్లాడతారు అధ్యక్షా. హండ్రెడ్ పర్సెంట్ చెబుతున్నా– మాది కుటుంబ పాలనే. ముమ్మాటికి మాది కుటుంబ పాలనే. Yes. తెలంగాణలోని నాలుగు కోట్ల మంది మా కుటుంబ సభ్యులే. ఈ కుటుంబానికి పెద్ద కేసీఆర్. బరాబర్ ఇది కుటుంబ పాలనే. కాదని ఎవరంటరు? మేము కూడా చెబుతాం. ఈ దేశంలో ఏ రాష్ట్రంలో,ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ప్రతి కుటుంబంలోని అవ్వ, తాతలకి పెన్షన్ ఇచ్చి, ఒక పెద్ద కొడుకులాగ నిలబడ్డది కేసీఆర్ కాదా అధ్యక్షా?

నాలుగు కోట్ల మంది తోబుట్టువులను దగ్గరుండి చూసుకుంటున్నది కేసీఆర్ కాదా? కంటి వెలుగుతో, వృద్ధుల జీవితాల్లో కొత్త వెలుగు నింపుతున్నది కేసీఆర్ కాదా? గురుకులాలు, జూనియర్ కాలేజీలు, మెడికల్ కాలేజీలు తెరిచి లక్షలాది మంది పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తున్నది కేసీఆర్ కాదా? ఊహించని విషాదంతో ఒంటరిగా మిగిలిన మహిళలకు పెన్షనిచ్చి, అండగా నిలుస్తున్న పెద్దన్న కేసీఆర్ కాదా? బస్తీలో పుట్టిన పసిబిడ్డయినా, బంజారా హిల్స్‌లో పుట్టిన పసిబిడ్డయినా, సమానంగా సకల సౌకర్యాలు అందించేందుకు కేసీఆర్ కిట్‌కి రూపకల్పన చేసి, కంటికి రెప్పలా కాపాడుతున్న మేనమామ కేసీఆర్ కాదా? పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పేరుతో 12 లక్షల మంది ఆడబిడ్డలకు పెళ్లిళ్లు చేసిన మేనమామ కేసీఆర్ కాదా?

1.50 మ. 65లక్షల మంది రైతులకు రూ.65కోట్లు ఇచ్చి వారికి అండగా సహోదరుడుగా నిలబడ్డది కేసీఆర్‌గారు కాదా? అవును మాది కుటుంబ పాలనే, నాలుగు కోట్లమంది

ప్రజలు మా కుటుంబం, ఇది వసుధైక కుటుంబం. దీనికి పెద్ద కేసీఆర్‌గారని బరాబర్ చెబుతాము.

(ఈ సందర్భంలో అధికార పార్టీ సభ్యులు హర్షధ్వానాలు చేయసాగారు)

మీ ముఖ్యమంత్రిగారు జై తెలంగాణ అని అనలేదని ఇంతకుముందు మాట్లాడిన సభ్యుడు అన్నారు. ఈ విషయానికి నవ్వాలా, ఏడవాలా అర్థం కావడం లేదు. జై తెలంగాణ అని కేసీఆర్‌గారు అనకపోతే తెలంగాణ రాష్ట్రం వస్తుండెనా? ఆ విషయం వారికి కూడా తెలుసు. తెలంగాణతో కేసీఆర్‌గారికి ఉండే పేగు బంధాన్ని తెంపే దమ్ము, ధైర్యం ఈ దేశంలో ఎవరికీ లేదు. అందులో వారికి అంతకంటే లేదు.

మా తాండాలో మా రాజ్యం, మావా నాటే మావారాజ్.. గిరిజన సంక్షేమానికి సంబంధించి దశాబ్దాల స్వప్నాన్ని 3,400పైచిలుకు తాండాలను, గూడెలను పంచాయతీలుగా చేసి, ఆరుశాతం ఉన్న రిజర్వేషన్‌ను పది శాతానికి పెంచి, గిరిజనుల కోసం ఈరోజు టి– ప్రైడ్ లాంటి కార్యక్రమం తెచ్చి, 101యూనిట్ల వరకు విద్యుత్తును ఉచితంగా ఇచ్చి, సిఎమ్ గిరి వికాస యోజన, ఎకనామిక్ సపోర్ట్ స్కీమ్ ఇటువంటి చాలా కార్యక్రమాలు మా ప్రభుత్వం చేస్తున్నది. కొమురం భీమ్ ఆదివాసి భవనం, సేవాలాల్ భవనం ఇవన్నీ కట్టుకున్నాము. బ్రహ్మాండంగా గిరిజనులకు నేడు డోకా లేకుండా చేశాము. పోడు భూముల గురించి పోడెం వీరయ్యగారు ప్రస్తావించారు. వారు సభలో లేరు. ప్రశ్న అడుగుతారు. మళ్లీ తర్వాత ఉండరు. అంటే వారికి అంత ప్రేమ ఉన్నది. గిరిజనుల మీద కాంగ్రెస్ పార్టీకి ఉన్న ప్రేమకు ఇది ఒక తార్కాణం. పోడు భూముల విషయంలో .....

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- (మైక్ లేకుండా) చట్టం తీసుకొచ్చింది మేము.....

శ్రీ కె.తారక రామారావు:- క్లారిఫికేషన్‌లో అడగండి. మేము మొత్తం చెబుతాము. నిజంగానే వారు చట్టం తీసుకొచ్చి పని చేసి ఉంటే ఇప్పుడు సమస్య ఎందుకు మిగిలి ఉన్నది? అసంపూర్తిగా మిగిల్చి పోయింది వారే. చట్టం తెచ్చినా అమలు చేతకానిది వారికి. ఇది వాస్తవం. పోడు భూముల విషయంలో నిందించాల్సి వస్తే అసమగ్రంగా, అశాస్త్రీయంగా వదిలిపెట్టిపోయిన వాళ్లను నిందించాలి తప్ప .....

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

క్లారిఫికేషన్ సమయంలో అడగండి. I am not yielding. ఐదుగురు సభ్యులు ఉన్న పార్టీ సభ్యులకు ఇంత టైము ఇస్తే ఎలా? బలహీన వర్గాలకు సంబంధించి బిసీ సంక్షేమానికి సంబంధించి ఈ రోజే నేను ఒక స్టేట్‌మెంట్ చూశాను. గౌరవ రాజ్యసభ సభ్యులు పెద్దలు ఆర్. కృష్ణయ్యగారు బీసీల సమస్యల మీద ఏ ప్రభుత్వం ఉన్నా ఆయన మాట్లాడుతుంటారు, కొట్లాడుతుంటారు. ఆయన పార్టీ ఏదైనా కావచ్చు కానీ ఆయన మంచి వ్యక్తి. ఈ రోజు ఆయన స్టేట్‌మెంట్ ఇచ్చారు. 2004లో కేసీఆర్‌గారు కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు డిసెంబర్ 17నాడు ఆర్.కృష్ణయ్యగారు, నేను, వకులాభరణం కృష్ణమోహన్‌రావుగారు మా బిసీ సంక్షేమ నాయకులందరం వెళ్లాము. ఆనాడు కేసీఆర్‌గారు కేంద్రమంత్రిగా మమ్మల్ని ప్రధానమంత్రి దగ్గరకు తీసుకెళితే మేము వెళ్లాము. డిసెంబర్17, 2004 సంవత్సరంలో మన్మోహన్‌సింగ్‌గారు అప్పుడు ప్రధానమంత్రిగా ఉన్నారు. ఆయనకు గంటన్నర చెప్పాము. దేశంలో 50శాతానికి పైగా బిసీలు ఉన్నారు. ఒక బిసీ మంత్రిత్వశాఖ పెట్టండని అడిగాము. ఆయన సరే అని చెప్పినప్పటికి మొత్తానికి ఆయన చేయలేదు. 2004 సంవత్సరం నుంచి 2023వరకు వరుసగా ప్రతి ప్రభుత్వాన్ని

అడుగుతున్నాము. ఈ ప్రభుత్వంలో ఉన్న నరేంద్రమోడీగారు స్వయంగా ఓబిసీ, ఆయనను కూడా అడిగాము. నలభై అయిదు లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ పెట్టారు కదా, బీసీలకు 5శాతం ఇవ్వండి, 50శాతం అడగడం లేదు. 5శాతం ఇస్తూ ఒక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయండని అడిగాను. కానీ సిగ్గు చేటు, నలభై అయిదు లక్షల కోట్ల రూపాయల కేంద్ర బడ్జెట్‌లో బలహీనవర్గాల సంక్షేమానికి వారు కేటాయించింది కేవలం రెండు వేల కోట్ల రూపాయలు మాత్రమే. ఇంత కంటే సిగ్గుచేటు ఇంకొకటి ఉంటుందా? బీసీల గురించి, బీసీల ఉద్ధరణ గురించి వాళ్లు మాట్లాడుతారు. వాళ్లు చెప్పాలి మేము వినాలి. తెలంగాణ రాష్ట్రంలో ఎనిమిదిన్నర సంవత్సరాల తర్వాత బీసీ అంటే బ్యాక్ వర్డ్ క్లాస్ కాదు, బీసీ అంటే బ్యాక్ బోన్ ఆఫ్ తెలంగాణ అని గర్వంగా చెప్పవచ్చు. ఎందుకంటే ఒకటి, రెండు కాదు భారీగా గురుకుల విద్యాసంస్థలను తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించింది. ఇటీవల నేను కమలాపూర్‌లో మహాత్మా జ్యోతిభాపూలే విద్యాలయం ప్రారంభోత్సవానికి వెళ్లాను. అక్కడ కొంత మంది పిల్లలు ఉంటే వారితో మాట్లాడాను. నిజంగా నాకు చాలా విచిత్రంగా అనిపించింది. అక్కడ వంశిక అనే అమ్మాయిని నేను అడిగాను. స్కూల్‌లో అంతా బాగా చెబుతున్నారా, స్కూల్ బాగుందా, టీచర్లు బాగున్నారా, భోజనం టైమ్‌కు పెడుతున్నారా అని అడిగాను. ఆ అమ్మాయి అంతా బాగుంది అన్నా అని చెప్పింది. ఏమైనా సదుపాయాలు కావాలా అని నేను అడిగితే, ఏమి లేదని చెప్పింది. తల్లిదండ్రులు ఎన్నిరోజులకు ఒకసారి వస్తారు అని అడిగితే, నెలకు ఒకసారి వస్తారు విజిటింగ్ అవర్స్ ఇస్తారని చెప్పింది. హాలిడేస్ ఎన్నిరోజులకొకసారి వస్తాయని అడిగితే సమ్మర్‌లో వస్తాయి అప్పుడు వెళుతాము అని చెప్పింది. విజిటింగ్ ఏమైనా పెంచమంటావా, తల్లిదండ్రులను 15రోజులకొకసారి రమ్మని చెప్పాలా అని నేను అడిగాను. అక్కర్లేదన్నా అంతా బాగుంది, సౌకర్యాలు బాగున్నాయి. అప్పుడప్పుడు హాలీడేస్‌లో కూడా మేము ఇంటికి వెళ్లము ఇక్కడే ఉంటామని ఆ అమ్మాయి చెప్పింది. తెలంగాణ పిల్లలకు తెలంగాణ ప్రభుత్వం యొక్క వసతుల మీద వారి విశ్వాసం ఏ విధంగా ఉన్నదో అర్థమవుతున్నది. ఎక్కడో ఒక చోట ఒక చిన్న సమస్య వస్తే అక్కడికి వెళ్లి గొడవ చేయడం కాదు 973 గురుకులాలు పెట్టింది కేసీఆర్ నాయకత్వం, కేసీఆర్ ప్రభుత్వం కాదా? ఈ దేశంలో ఎక్కడైనా మిగతా 27 రాష్ట్రాలలో ఒక రాష్ట్రంలోనైనా ఇంతపెద్దఎత్తున గురుకుల పాఠశాలలు ఉన్నాయా? ఇవన్నీ ఉంటే లేనట్లు, చూసి చూడనట్లు ఇంత నటన ప్రదర్శన ప్రదర్శిస్తుంటే ఎలా? మరొక మాట చెప్పాలి. ఈ గురుకులాల్లో దాదాపు 5,30,000మంది పిల్లలు బ్రహ్మాండంగా చదువుకుంటున్నారు. ఒక్కొక్క విద్యార్థి మీద, విద్యార్థిని మీద లక్షా ఇరవై అయిదు వేల రూపాయలు ఖర్చు అవుతుంది. బ్రహ్మాండంగా వాళ్లు చదివి ఐఐటీ, ఎన్ఐటీ, ఐఐఎమ్,నీట్‌లో సీట్లు సాధిస్తున్నారు. ఇప్పటికే 3,400 మంది మన గురుకుల పాఠశాల పిల్లలు ఐఐటీ, ఎన్ఐటీ, ఐఐఎమ్,మెడిసిన్‌లో సీట్లు సాధించారంటే అది మనకు గర్వకారణం కాదా. ప్రపంచంతో పోటీ పడే పౌరులుగా మన బలహీనవర్గాల పిల్లలను తయారు చేసుకోవడం గర్వకారణం కాదా. ఇది కూడా ఆమోదించము, గుర్తించమని వారంటే నేను చేయగలిగిందేమి లేదు.

మిత్రులు రఘునందన్ రావుగారు మాట్లాడుతూ రెండవ విడుత గొర్రెల పంపిణీ కాలేదు. డి.డి.లు కట్టి ఎదురుచూస్తున్నారని అన్నారు. రూ.11,000కోట్లు ఖర్చు పెట్టి గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది, దేశంలో ఈ కార్యక్రమం ఎవరైనా చేపడుతున్నారా? బిజేపీ పాలిత రాష్ట్రాలలో ఎక్కడైన గొల్లకుర్మ సోదరుల కోసం ఇటువంటి కార్యక్రమం ఉన్నదా? ఎక్కడా లేని పథకంలో చంద్రుని మీద ఒక చిన్న మచ్చ ఉన్నట్లు ఎక్కడైనా చిన్న లోటు ఉంటే దాన్నే పట్టుకుని, దాని చుట్టే దృష్టికేంద్రీకరించి ఇంత మంచి పథకం

గురించి కించపరిచే విధంగా మాట్లాడడం ఎందుకు చేయాలి? కేంద్రప్రభుత్వం ఏమి చెప్పిందంటే ఈ ప్రోగ్రామ్ తీసుకున్న తర్వాత 2016వ సంవత్సరంలో ఆనాడు ఒక లక్షా ముప్పై అయిదు వేల మెట్రిక్ టన్నుల మాంసం ఉత్పత్తి జరుగుతుంటే, ఈ రోజు మాంసం ఉత్పత్తిలో తెలంగాణ భారతదేశంలోనే నెం.1గా నిలబడిందని కేంద్రప్రభుత్వమే చెబుతున్నది. నేడు తెలంగాణలో మాంసం ఉత్పత్తి మూడు లక్షల మెట్రిక్ టన్నులకు చేరింది.

బీసీ గురుకులాల లెక్క వారికి చెప్పాలి. 2014సంవత్సరం నాటికి సమైక్యాంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో 19 గురుకులాలు మాత్రమే ఉండేవి. తెలంగాణ రాష్ట్రంలో మా ప్రభుత్వం వచ్చిన తర్వాత 275 గురుకులాలను ఏర్పాటు చేశామని గుర్తు చేస్తున్నాను. ఇందులో 142గురుకులాలను జూనియర్ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేసుకున్నాము. మిగిలిన 119 గురుకులాలను కూడా మంత్రి కమలాకర్‌గారి నేతృత్వంలో అప్‌గ్రేడ్ చేసుకుంటున్నాము. 16 డిగ్రీ కాలేజీలను కూడా ఏర్పాటు చేసుకున్నాము. గతంలో బీసీ వెల్ఫేర్‌లో ఒక్క జూనియర్ కాలేజీ కూడా లేకుండె. నేడు 119 కాలేజీలు అయ్యాయి. దానితోబాటు 16 డిగ్రీ కాలేజీలు కూడా అయ్యాయనే మాట నేను విజ్ఞప్తి చేస్తున్నాను. బీసీ మినిస్ట్రీ పెట్టరు, బీసీలకు బడ్జెట్‌లో నిధులు కేటాయించరు. ఆర్.కృష్ణయ్యలాంటి పెద్దలు అడిగినా మాట్లాడరు. బిసి జనగణన కూడా చెయ్యరు. వాళ్ల బాధ ఏమిటో తెలియదు. బిసి జనగణన చేస్తే వాళ్లకు వచ్చే ఇబ్బందేమిటో ఈ దేశంలో బీసీ సెన్సెస్ పెడితే కేంద్రప్రభుత్వానికి వచ్చిన ముప్పు ఏమిటో, తిప్పలేమిటో తెలియదు? మొండిగా చెయ్యమంటే చెయ్యమనే ధోరణి ప్రదర్శిస్తున్నారు. ఆ విషయాన్ని వారి విజ్ఞతకు వదిలిపెడుతున్నాను. బీసీల మీద వారికున్న ప్రేమ ఎంత, వారు వారి పార్టీ తేల్చుకోవాలి మాకు సంబంధం లేదు. ప్రజలు అన్నీ చూస్తున్నారు. మాంసంకు సంబంధించి జాతీయ తలసరి సగటు వినియోగం మొత్తం 5.4కేజీలు ఉంటే, తెలంగాణలో 21 కేజీలకు పెరిగింది. ఎందుకంటే సంపద పెరుగుతున్నది కాబట్టి ఇది కూడా పెరుగుతున్నది. ముదిరాజ్‌లు, గంగపుత్రుల కోసం 400కోట్ల రూపాయలతో చేపల పంపిణీ ఉచితంగా చేయడం జరిగింది. వాహనాలు ఇతర వసతుల కోసం 700కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. నేడు భారతదేశంలోనే నెం.1 స్టేట్ ఇన్ ఇన్‌ల్యాండ్ ఫిషరీస్ తెలంగాణ అని గర్వంగా చెప్పుకునే స్థాయికి మా ముదిరాజ్, గంగపుత్ర సోదరుల వల్ల ఈ ఫలితం కూడా తెలంగాణకు దక్కింది. రొయ్యల ఉత్పత్తి కూడా పెరిగింది. మత్స్యకారులకు ఆరు లక్షల రూపాయల ప్రమాద బీమా, గీత కార్మికుల కోసం కూడా ఈ ప్రభుత్వం చాలా కార్యక్రమాలు చేసింది.

నేతన్నకు చేయూతనిస్తున్నాము. నేతన్నల గురించి ఒక్క నిమిషం చెప్పాలి. మన రాష్ట్రంలో చేనేత మిత్ర అనే పథకం పెట్టుకున్నాము. 50శాతం సబ్సిడీని నూలు, మీద, రసాయనాల మీద ఇస్తున్నాము. రైతు బీమా తరహాలో నేత కార్మికులకు కూడా నేతన్నకు బీమా అని పెట్టుకున్నాము. నేతన్నకు చేయూత అనే పొదుపు పథకం పెట్టుకున్నాము. అది కూడా కరోనా సమయంలో పందకోట్ల రూపాయల నిధులు విడుదల చేసి 26 వేల మంది నేతన్నల కుటుంబాలకు లాభం చేశాము. మనం నేతన్నకు చేయూత అనే కార్యక్రమం తీసుకున్నాము. వాళ్లు ఏమి చేస్తున్నారు. ఉన్న పవర్‌లూమ్ బోర్డ్ ఎత్తివేశారు. హ్యాండ్‌లూమ్ బోర్డ్ ఎత్తివేశారు. ఆఖరికి 14మంది ప్రధానమంత్రులు ఎవరూ చేయని దుర్మార్గమైన పని ఈ ప్రధానమంత్రి చేశారు. ఏ గుజరాత్ నుంచి అయితే వచ్చిన మహాత్మాగాంధీగారు ఖాదీని స్వదేశీ ఉద్యమానికి ఆలంబనగా వాడుకున్నారో అదే గుజరాత్ నుంచి వచ్చిన

ప్రధానమంత్రిగారు మొట్టమొదటగా చేనేత మీద 5శాతం పన్ను వేసి దుర్మార్గమైన చర్య చేశారు.

2.00 | మ. చెప్పాలంటే మా నాయి బ్రాహ్మణ, రజక సోదరులకు చేసిన పని చాలా ఉంది. పద్దుల్లో గొడన్నలకు చేసిన పనులు చాలా ఉన్నాయి. నేను వాటి లోతుకు పోను అధ్యక్షా. బతుకమ్మకు చీర పెట్టినా, రంజాన్‌కు తోఫాగా ఒక కానుకగా బట్టలు పెట్టినా, క్రిస్‌మస్‌కు కానుకగా ఇచ్చినా ఈ ప్రభుత్వం... ఇందాక మా వీరయ్య గారు చెప్పినట్లు మా గీటురాయి పేదరికం. వాళ్ల కులం, మతంతో మాకు సంబంధం లేదు. మేము చూసే ప్రాతిపదిక మానవత్వం. ఎవరు పేదవారైతే వారికి ఖచ్చితంగా న్యాయం చేసే ప్రయత్నం చేసినాం. అక్బరు గారు చాలా విషయాలు అడిగారు.

اکبر بھائی! آپ نے جو پوچھا اس کے بارے میں میرے پاس سارا تفصیلی مواد ہے۔ وہ میں آپ کو دیتا ہوں۔ آپ اس کو ایک بار دیکھ لیجئے۔ حیدرآباد کے پرانے شہر میں جو بھی سرمایہ کاری کی گئی اور اس کے علاوہ آپ نے جو کچھ پوچھا میرے پاس ساری جانکاری ہے۔ آسمبلی کا یہ اجلاس مزید دس دن تک چلے گا تو ہمیں بہت سے موقع ملیں گے۔ اگر آپ کہیں تو میں ابھی اس کے بارے میں کہہ سکتا ہوں اگر مجھے کوئی اعتراض نہیں ہے۔ آپ مجھے وقت دیجئے، میں اس بارے میٹنگ ضرور بلاؤں گا۔ اس کے ساتھ ہی ساتھ میں یہ بھی بولنا چاہتا ہوں کہ

I am proud to say this. జనరల్‌గా ముస్లిం మైనారిటీల ఇండ్లలో అమ్మాయిలు ఎక్కువగా విద్య beyond a point చదవరు. Today, among Muslim minority girls, Telangana stands number one in the country in terms of girl child education. That is a matter of great pride for us. We are making not only boys but also our young girls as globally competitive. ఇది చిన్న విషయం కాదు. ఇక దివ్యాంగులకు పెన్షన్లు, మహిళా శిశు సంక్షేమానికి సంబంధించి చాలా చర్యలున్నాయి. మా సత్యవతి అక్క చెబుతుంది, నేను అందులోకి పోను. కాని ఒకటి మాత్రం చెబుతాను. ఒక నాడు సినిమాలో పాటలను సినిమా కవులు రాసుకునేది. నేను రాను బిడ్డో సర్కారు దవాఖానాకు అని. ఇవ్వాళ మా మంత్రి హరీష్‌రావు గారి నేతృత్వంలో రాష్ట్రంలోని వైద్య, ఆరోగ్య శాఖ అద్భుతాలు సాధిస్తోంది. 30 శాతం నుంచి 61 శాతానికి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసూతులు పెరిగాయంటే, నేను సర్కారు దవాఖానాకే పోతా అని తెలంగాణ ఆడబిడ్డలు పోతున్నారంటే, ఇది ఖచ్చితంగా మా ప్రభుత్వ సమర్థతకు నిదర్శనమని నేను చెబుతున్నాను. మా రాజేంద్రన్న కూడా కొన్ని రోజులు హెల్త్ డిపార్ట్‌మెంట్‌కి పని చేశారు. వారికి కూడా నా ధన్యవాదాలు. ఎందుకంటే, కేసీఆర్ గారి నాయకత్వంలో వారి హయాంలో కూడా కొంత పని జరిగింది.

గర్భిణీలకు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లు ఇచ్చినా, అమ్మ ఒడి కార్యక్రమానికి 300 వాహనాలు ఇచ్చినా, ఆశావర్కర్లకు, అంగన్‌వాడీలకు భారీగా వేతనాలు పెంచినా... ఇందాక ఫైనాన్స్ మినిస్టర్ గారు చెప్పారు. జగ్గారెడ్డి గారు మాట్లాడుతూ, అంగన్‌వాడీ టీచర్లకు స్కేల్ ఇవ్వాలని అన్నారు. అంగన్‌వాడీలకు కేంద్రప్రభుత్వం ఉన్న బడ్జెట్‌ని కోసి పారేసింది. అయినా ఈరోజు భారతదేశంలోనే హయ్యస్ట్ సాలరీ ఇస్తున్నది అంగన్‌వాడీలకు తెలంగాణ. వాళ్లు బడ్జెట్ కుదించినా మేము ఇస్తూ ఉన్నాం, వాళ్లని కాపాడుకుంటున్నాం, కడుపులో పెట్టి చూసుకుంటున్నాం. ఇవ్వాళ మా మంత్రి గారి నేతృత్వంలో, గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో ప్రపంచంలోనే అతి పెద్ద Eye camp, Guinness Book of world records లో ఎక్కబోయే క్యాంపు కంటి వెలుగు నడుస్తోంది. దయచేసి అసెంబ్లీలో కూడా పెట్టించండి. కొంతమందికి కనబడటం లేదు, కొంతమందికి వినబడటం లేదు. సెక్రటరీ గారికి కూడా విజ్ఞప్తి. దయచేసి తప్పకుండా పెట్టించండి.

మిస్టర్ స్పీకర్ :- పెట్టిస్తున్నాం.

శ్రీ కె. తారక రామారావు :- ముఖ్యంగా మా బిజెపి వాళ్లకు ముందు చేయించండి. గౌరవ మంత్రి గారి

నాయకత్వంలో, వైద్య, ఆరోగ్య శాఖ నేతృత్వంలో ఈరోజు తీసుకున్న కార్యక్రమాల వల్ల మాతృ మరణాలు 92 నుంచి 43 శాతానికి తగ్గాయి. శిశు మరణాలు 39 శాతం ఉంటే 20 శాతానికి తగ్గాయి. ఇవన్నీ కూడా అచీవ్‌మెంట్స్ కాదా సార్. వారు ఉద్యోగుల గురించి కూడా మాట్లాడారు. అధ్యక్షా, ఉద్యోగులతో మాకున్నది పేగు బంధం. మాకు పేరు బంధం కాదు, పేగు బంధం ఉన్నది. వాళ్లతో మొదటి నుంచి కలిసి నడిచినోళ్లం మేము. ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన రెండు ఫిట్‌మెంట్లను కలిపితే 73 శాతం వారి జీతాలు పెంచాం. మీ ప్రభుత్వం ఎంత పెంచిందో జీతం ఎరికేనా? 14 శాతం. మీరొచ్చి మాకు చెప్పాలా? 14 శాతం జీతం పెంచినోళ్లు వచ్చి 73 శాతం పెంచినోళ్లకు చెబితే... అది పదేళ్లకు ఒకసారి, ఇది ఐదేళ్లకు ఒకసారి. మీరొచ్చి మాకు చెప్పాలి, మేము వినాలి మా ఖర్మ.

అధ్యక్షా, వారు ఎన్ని ఆశలు పడ్డా, వాళ్లు ఏమి చేసినా వాస్తవమేమిటంటే, తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు సమర్థవంతంగా పని చేయడం వల్లనే ఈ విజయాలన్నీ సాధిస్తూ ఉన్నాం. వారికోసం 61 ఏళ్లకు రిటైర్‌మెంట్ ఏజ్ పెంచుకున్నాం. కాంట్రాక్టు ఉద్యోగులకు ఇవ్వాళ బ్రహ్మాండంగా రెగ్యులరైజేషన్ జరుగుతోంది. దాంతోపాటు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ జరుగుతోంది. బ్రహ్మాండంగా భారతదేశంలో ఎక్కడా లేని విధంగా ఇంత స్వల్ప సమయంలో 2,21,000 ఉద్యోగాల భర్తీ జరగడం నిన్న గవర్నర్ గారి నోటి ద్వారా విన్నారు. దాంతోపాటు జర్నలిస్టులు, న్యాయవాదులకు కూడా చేశాం. ఆయన న్యాయవాది ఆయనకు తెలియాలి. మీ ప్రభుత్వంలో న్యాయవాదులకు రూ.100కోట్లు ఇచ్చిన దాఖలాలు ఎక్కడా లేదు. ఎక్కడైన ఉంటే మీరు చూపెట్టండి, చెప్పండి. ఈ దేశంలో బిజెపి ప్రభుత్వంలో బిజెపి రాష్ట్రంలో రూ.100కోట్లు ఇచ్చిన పరిస్థితి గాని, ఆ హృదయం గాని ఎక్కడా లేదు, ఇక్కడ మాత్రమే ఉంది. కాబట్టి you should also be thankful and vote for us.

అలవి గాని హామీలు అని మా అన్న చెప్పిండు కాబట్టి నేను చెబుతున్నాను. ఇదిగో ఇది అధ్యక్షా, ఎన్నికల్లో రఘునందన్ రావు గారి పాంప్లెట్. ప్రత్యేకమైన పాంప్లెట్ వేశారాయన. నేను బరాబర్ చదువుతా, ఎందుకు చదవను. ఆయన ఇచ్చిన వాగ్దానాలు. దుబ్బాకకు ఏమి చేయలేదని ఆనాడు వారు చెప్పారు. 'దుబ్బాక నియోజక వర్గంలో కదంతొక్కి' కారుకి బుద్ధి చెబుదాం, కమలాన్ని గెలిపిద్దాం. రఘునందన్ రావు అనే నేను దుబ్బాక ఎమ్మెల్యేగా గెలిచిన మరుక్షణం నుంచి ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.3000ల నిరుద్యోగ భృతి, చేనేత కార్మికులు, బీడి కార్మికులకు నెలకు రూ.3000ల చొప్పున పెన్షను, రైతులకు ప్రతి పంటకు అవసరమైన ఎరువులు ఉచిత పంపిణీ, ప్రతి రైతుకి ఎడ్లు ఉచిత పంపిణీ, నియోజకవర్గంలో ఉచిత కార్పొరేట్ పాఠశాల, కార్పొరేట్ ఆసుపత్రి, కూడవెల్లి వాగును జీవనదిగా మార్చేందుకు కృషి, నిరుద్యోగులు, మహిళలకు ప్రతి మండలంలో స్కిల్ డెవెలప్‌మెంట్ సెంటర్లు, స్వయం ఉపాధి పొందాలనుకునే వారికి ఉచితంగా శిక్షణ, దుబ్బాక పట్టణానికి ఔటర్ రింగురోడ్డు, మిరుదొడ్డి, చేగుంటలకు డిగ్రీ కళాశాల, దుబ్బాక నియోజకవర్గంలో నూతన పరిశ్రమల ఏర్పాటు, నిరుద్యోగ యువతకు ఉపాధి, నిరుపేద అమ్మాయిలకు వివాహానికి పుస్తె మట్టెలు, ఒక జత పెళ్లి బట్టలు ఉచితం, చెరువులను పర్యాటకకేంద్రాలుగా కాకుండా ఉత్పాదక రంగంగా ఊరికి, వ్యవసాయ రంగానికి ఉపయోగపడేలా మారుస్తాను, ప్రతి గ్రామానికి ధాన్యం ఆరబోయుటకు సిమెంటు కల్లాలు ఏర్పాటు చేస్తాను, గల్ఫ్ దేశాలకు వలస వెళ్లిన వలసదారులకు ప్రత్యేక సహాయక కేంద్రం ఏర్పాటు చేస్తాను, గల్ఫ్ దేశాల్లో ప్రమాదానికి గురైన వారిని స్వగ్రామంలోకి తెప్పించేందుకు

పూర్తి ఏర్పాట్లు చేస్తానని మాట ఇస్తున్నాను, మీకోసం నేను పని చేస్తా, నా కోసం ఓటు వేయండి'. నాది కాదు అధ్యక్షా ఇది. ఒక్కటైనా అయిందా అధ్యక్షా? అలవి గాని హామీలు ఇయ్యం మేము అని డైలాగులు. మాటలకు ఏముంది అధ్యక్షా. ఓట్లు వేయించుకుంటానికి ఏది బడితే అది చెప్పొచ్చు. కాని పని చేసేటప్పుడు తెలుస్తుంది అసలు సత్తా ఏందో, ఎవరికి ఉందో, ఎవరికి లేదో. సబ్జెక్టు లేదు, సరుకు లేదు, భజగోవిందం, బబ్రాజమానం. గంతే ఏమి లేదు. ఊకదంపుడు ఉపన్యాసాలు టీవీలలో చెప్పుడు తప్ప, దుబ్బాకలో చేసింది లేదు, ఏమీలేదు.

వీళ్లు చెప్పారు అధ్యక్షా. ఏమి చెప్పారు, అమిత్‌షాని తీసుకొస్తాం, వేల కోట్ల నిధుల వరదలు తెస్తాం, మొత్తం వేల కోట్లతో దుబ్బాకను సస్యశ్యామలం చేస్తాం అని డైలాగులు కొట్టారు. దుబ్బాక ప్రజలు అన్నీ కూడా చూస్తున్నారు. మీ వాగ్దానాలు వాళ్ల ముంగటున్నాయి. కరపత్రం చేసి ఇంటింటికి పంచుతాం. ఖచ్చితంగా మీ జాతకాలన్ని ప్రజల ముందే బయటపెడతామని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. నేను కరీంనగర్‌లో మిషన్ హాస్పిటల్‌లో పుట్టాను, హైదరాబాద్‌లో పెరిగాను. చిన్నప్పటి నుంచి చూస్తున్నా గదే గాంధీ, గదే ఉస్మానియా, గదే నిమ్స్. మా అక్బర్ బాయ్ నన్ను జవాన్ గివాన్ అని అన్నాడు, అదేమి లేదు నేను కూడా ముసలోన్నైపోయాను. సక్కగా కండ్లు కనబడుతలేవు. 46, 47 ఏళ్లు వచ్చాయి, కళ్లు కనబడటం లేవు. కాని ఇప్పటికీ గదే గాంధీ, గదే ఉస్మానియా, గదే నిమ్స్. ఇప్పటిదాక ప్రయారిటీస్ మనం కొద్దిగా ఇరిగేషన్, అగ్రికల్చర్ వాటి మీద దృష్టి పెట్టాం. ఎప్పుడెతే కొవిడ్ వచ్చిందో, భారత ప్రభుత్వమేమో హెల్త్ బడ్జెట్ కోసేసింది, తగ్గించింది. కాని తెలంగాణ ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి గారి నేతృత్వంలో బ్రహ్మాండంగా ఈరోజు హైదరాబాద్‌లో గాంధీ, ఉస్మానియా, నిమ్స్‌కి తోడుగా నాలుగు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ నాలుగు వైపుల వస్తున్నాయి.

(అధికార పార్టీ సభ్యుల హర్షధ్వానాలు)

ఎల్.బి.నగర్ నియోజకవర్గంలోని కొత్తపేటలో ఒకటి, మల్కాజ్‌గిరి నియోజకవర్గంలోని అల్వాల్‌లో ఒకటి, సనత్‌నగర్ నియోజకవర్గంలోని ఇఎస్ఐ హాస్పిటల్ దగ్గర ఒకటి, ఇంకోటి గచ్చిబౌలిలో ఉన్న టిమ్స్ హాస్పిటల్‌ను ఆల్‌రెడీ అప్‌గ్రేడ్ చేశారు. టిమ్స్ హాస్పిటల్ బ్రహ్మాండంగా పని చేస్తోంది. నిమ్స్‌లో కూడా రూ.1500 కోట్లతో అదనంగా 2 వేల పడకలు ఏర్పాటు చేయబోతున్నాం.

[illegible]

భారతదేశంలో ఒక పాలసీ తీసుకుంటాం, ఏదో చేస్తాం, ఏదో చేస్తామని అన్నారు. తెలంగాణలో ఈరోజు గర్వంగా చెప్పొచ్చు అధ్యక్షా...

(సభ్యులు శ్రీ మల్లు భట్టివిక్రమార్క గారు మాట్లాడేందుకు ప్రయత్నించారు.)

క్లారిఫికేషన్‌లో అడగండి సార్, గోల చేయడమెందుకు? మీరు సీనియర్ శాసన సభ్యులు, డెప్యూటి స్పీకర్‌గా పని చేశారు.

[illegible]

ఇందాక మా సోదరుడు వివేక్‌గారు చెప్పారు అనుకుంటా, ఈరోజు భారతదేశంలో లక్ష జనాభాకు అత్యధిక మెడికల్ సీట్లు కలిగిన రాష్ట్రం తెలంగాణ. Is that not an achievement? Is that not a fantastic achievement? You may not have granted one single medical college or one

single nursing college. That will not stop us. You cannot stop this Pragathi Chakram, Pragathi Express.

2.10 మ. మీరు చెయ్యి అడ్డు పెడితే, కాళ్లల్లో కట్టె పెడితే ఆగుతుందని అనుకుంటున్నారు కానీ ఏం ఆగదు, మీ బిజెపి ప్రభుత్వంతో ఏమీ కాదు, ఊదు కాలదు అని నేను పక్కాగా చెబుతున్నాను. బరాబర్ 33 జిల్లాలలో 33 మెడికల్ కళాశాలలను, 33 నర్సింగ్ కళాశాలలను ఏర్పాటు చేస్తాం, మా ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ విద్యార్థులకు మెడికల్ మరియు నర్సింగ్ విద్యను అందించే సత్తా మా నాయకుడు కేసీఆర్ గారికే ఉన్నది. ఇప్పుడే జగ్గారెడ్డి అన్న చెప్పినట్లుగా సంగారెడ్డిలో విపక్ష శాసనసభ్యుడిగా జగ్గారెడ్డి గారు గెలిచినా వారికి మెడికల్ కళాశాలను మంజూరు చేశారు. అలాగే ములుగు నియోజకవర్గానికి కూడా మెడికల్ కళాశాలను మంజూరు చేయడంతో బాటు అన్ని సౌకర్యాలను అందిస్తామని తెలియజేస్తున్నాను.

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు ఇక్కడ కేవలం ఐదు మెడికల్ కళాశాలలు, 700 సీట్లు మాత్రమే ఉండేవి. కానీ ఈరోజు పదిహేడు ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో 2790 సీట్లు ఉంటే, ప్రైవేటు మెడికల్ కళాశాలల్లో 3800 సీట్లు అంటే మొత్తం 6,590 మెడికల్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. బ్రహ్మాండంగా కొత్త మెడికల్ కళాశాలల భవన నిర్మాణం జరుగుతున్నందున మన విద్యార్థులకు మంచి అవకాశాలు వస్తాయి. The largest hospital in Telangana will not be in Hyderabad, it will be in Warangal. 24 అంతస్తులలో వరంగల్ నగరంలో 2వేల పడకలతో అద్భుతమైన ప్రభుత్వాసుపత్రిని మంత్రిగారి నేతృత్వంలో ముఖ్యమంత్రి గారి సారధ్యంలో కడుతున్నాం, దానిని కూడా తప్పకుండా ప్రజలకు కానుకగా అందజేస్తాం, ఇది హుజూరాబాద్ నియోజకవర్గం ప్రజలకు కూడా ఎంతో ఉపయోగపడుతుంది.

ఇక "కంటి వెలుగు" కు సంబంధించి "కంటి వెలుగు"లో కేవలం కంటి పరీక్షలు మాత్రమే చేయించడం కాదు, క్యాటరాక్ట్ గురించి అక్బరుద్దీన్ ఓవైసీ గారు చెప్పారు.

اکبر صاحب نے کیاٹراکٹ کے بارے میں کہا کہ اس کو آروگیہ سری کے تحت لایا جائے۔ میں وزیر صحت کے علم میں اس کو لاؤں گا اور ان سے ضرور اس کی گزارش کروں گا۔ ساتھ ہی ساتھ میں یہ بھی کہنا چاہتا ہوں کہ کنٹی ویلگو پروگرام میں لوگوں کو جو عینک دی جا رہی ہے۔۔۔

"కంటి వెలుగు"లో పెడుతున్న కంటి అద్దాలు అవి కూడా మన తెలంగాణ రాష్ట్రంలోని సిద్ధిపేట నియోజకవర్గంలోని సుల్తానాపూర్‌లోని మెడికల్ డివైజెస్ పార్కులో తయారవుతున్నాయి. ఇవి మేడ్ ఇన్ తెలంగాణ అద్దాలు. మేక్ ఇన్ ఇండియా ఎక్కడ పోయిందో తెలియదు గాని మేక్ ఇన్ తెలంగాణ మాత్రం బ్రహ్మాండంగా ముందుకు పోతున్నది కాబట్టి తప్పకుండా అదే పద్ధతిలో ముందుకు పోతాం.

విద్యాశాఖలో మా సబితక్క నేతృత్వంలో భవిష్యత్తు మీద పెట్టే పెట్టుబడిని 973 గురుకుల పాఠశాలలతో బాటు, 7వేల 289 కోట్ల రూపాయలతో 26వేల ప్రభుత్వ పాఠశాలల్లో సమూలమైన ప్రక్షాళన మార్పు తేవడానికి "మన ఊరు మన బడి" మ్రన బస్తీ మన బడి కార్యక్రమం కింద బ్రహ్మాండంగా ప్రారంభించాము. ఇంగ్లీష్ మీడియంలో బోధన, డిజిటల్ క్లాస్‌లు, డైనింగ్ హాల్స్ వంటివి ఏర్పాటు చేయడం జరిగింది. ఎక్కడైనా బిజెపి పాలిత రాష్ట్రాలలో ఈవిధమైన కార్యక్రమం ఉందా? ప్రభుత్వ పాఠశాలలను సంస్కరిస్తున్న బిజేపి రాష్ట్ర ప్రభుత్వం ఉందా, ఒకవేళ ఉంటే చెప్పండి. విమర్శ చేయడం కాదు, ఇప్పటివరకు మన రాష్ట్రం నుండి 6651 విద్యార్థులకు ఓవర్‌సిస్ స్కాలర్‌షిప్‌లు ఇచ్చి ఒక్కొక్క విద్యార్థికి 20 లక్షల రూపాయలు ఇచ్చి పంపిన ఒకే ఒక్క ప్రభుత్వం భారతదేశంలోనే మన తెలంగాణ ప్రభుత్వం. 6,651 students have availed overseas scholarships. ఇది చిన్న విషయమా, ఇది కూడా వట్టిగానే కొట్టి పారేయాలా? మహాత్మ

జ్యోతిభా పూలే, వివేకానంద, బిఆర్ అంబేద్కర్ ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్స్, అదేవిధంగా మైనారిటీ విద్యార్థులకు అంటే ఈ రకంగా ఒకటి రెండు కాదు 6651

اگر کسی بچوں کیلئے یہ اسکالرشپ جاری نہیں ہورہے ہیں تو فوری طور پر اس کے علم میں لاکر ہم کو مطلع کریں گے۔

ఈ మధ్యనే మునుగోడు నియోజకవర్గంలో ఒక ఉప ఎన్నిక జరిగింది. పార్టీ కార్యకర్తలుగా మా అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి గారి గెలుపు కోసం అక్కడ తిరిగి పని చేశాము.

(అంతరాయం)

100 మంది కాకపోతే ఉన్నవాళ్లమందరం అక్కడికెళ్లి పనిచేస్తే తప్పేంటి అని ప్రతిపక్ష సభ్యులను అడుగుతున్నాను. మీ నాయకుడి మాదిరిగా ఎన్నికలు జరుగుతుంటే పక్కకెళ్లి నడిచే అలవాటు మాకు లేదు. యుద్ధం ఎక్కడున్నా యుద్ధంలా కొట్లాడతాం తప్ప తప్పించుకొని పోము. మేం అస్త్ర సన్యాసం చేసి పారిపోయే బ్యాచ్ మాత్రం కాదు. ఇది కేసీఆర్ గారు ట్రెయిన్ చేసిన సైన్యం, సైనికులం మేము. యుద్ధానికి వెరవం, భయపడం, భారత్ జోడో అంటున్నారు. అస్త్ర సన్యాసం చేసే వారి గురించి నేను ఏమి మాట్లాడదలుచుకోలేదు.

(ఈ దశలో కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్కనుంచి అంతరాయం)

MR.SPEAKER:- I will give you time.

శ్రీ కె. తారక రామారావు :- అధ్యక్షా, వారేమైనా చెప్పదల్చుకుంటే చెప్పమనండి, మాకేం అభ్యంతరం లేదు. నేనేమైనా తప్పు చెప్పానా? గుజరాత్‌లో ఎన్నికలు జరుగుతుంటే పక్కనుండి పాదయాత్ర చేసుకుంటూ వెళితే దాన్ని ఏమనాలి, అస్త్ర సన్యాసం చేసే వాళ్ల గురించి మేం ఏం మాట్లాడతాం, వాళ్ల గురించి మాకు వద్దు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, మాకు ఒక నిమిషం అవకాశమివ్వండి.

మిస్టర్ స్పీకర్ :-మీకు తరువాత అవకాశమిస్తాను. I will give you opportunity.

శ్రీ కె. తారక రామారావు :- అధ్యక్షా, భట్టిగారు మా మిత్రుడే, వారు మాట్లాడుతానంటే అవకాశమివ్వండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా మంత్రి గారు లేచినప్పటి నుండి ఊక దంపుడు ఉపన్యాసం చెబుతున్నారు. మేమేదో సమాధానాలు చెబుతారు అనుకున్నాం కాని వారు ఏం చెప్పారు? మంత్రి గారు ఏం చెప్పారనే లెక్కలు మేము కూడా రాసుకున్నాము.

ఈ దేశంలో భారతీయ జనతా పార్టీకి సంబంధించిన ప్రభుత్వం ఆర్థికంగా, బలంగా ఉన్నవాళ్లను ఇంకా ధనవంతులను చేస్తూ, పేదవాళ్లను పేదవాళ్లుగా చేస్తూ, కులం, మతం అనే పేరుతో విద్వేషాలతో రెచ్చగొట్టి దేశ విభజన చేస్తూ, తెచ్చుకున్న స్వతంత్ర్య భారత దేశానికి నష్టం చేస్తుంటే ఇది కాదు మేము కోరుకున్నటువంటి స్వతంత్ర భారతదేశం అని రాహుల్‌గాంధీ గారు "భారత్ జోడో" యాత్రను చేపట్టారు. ఇది రాజకీయాల కోసం కాదు, ఎన్నికల కోసం అంతకన్నా కాదు, పార్టీ కోసం కూడా కాదు, ఈ దేశం కోసం నడుస్తున్నాను అని చెప్పిన గొప్ప దార్శనికుడు రాహుల్ గాంధీ గారు. మీలా ఎన్నికల కోసం కార్యక్రమాలు చేసే నాయకుడు కాదు రాహుల్‌గాంధీ గారు. ఆయన ఉన్నతమైన ఆలోచనలను అర్థం చేసుకొని మంత్రిగారు మాట్లాడితే గౌరవంగా ఉండేది. దేశంలో ఎక్కడో ఒకచోట మునుగోడులో ఎన్నికలైతే అక్కడ నడువలేదు అని మాట్లాడే ఆలోచన సరియైనది కాదు. నేను చాలా విషయాలు మీ దృష్టికి తీసుకు రావలనుకుంటున్నాను. మంత్రి గారు చాలా విషయాలు చెప్పారు.

మిస్టర్ స్పీకర్:- భట్టి గారూ, క్లారిఫికేషన్‌లో అడగండి.

శ్రీ కె.తారక రామారావు :- అధ్యక్షా, వారి వివరణ ఉంది. వారి పార్టీ నుంచి ఇద్దరు సభ్యులు చాలా చక్కగా మాట్లాడారు. వారు వివరణ అడిగితే నేను తప్పకుండా చెపుతాను. నేను వాళ్ల నాయకుడి గురించి ఏదో అన్నానని వారు అన్నారు. I did not refer to Munugodu election, let me tell, I referred to Gujarat election. ఎందుకుంటే నేను మాట్లాడింది ఏంటంటే ఎన్నికల్లో ప్రజాక్షేత్రంలో ప్రజల మద్దతు కావాలని ఏ రాజకీయ నాయకుడైనా ప్రజల మద్దతుతోనే నడుస్తారు. ఒకవేల NGO నడుపుకుంటే మాకు అభ్యంతరం లేదు. మహానాయకుడు కావచ్చు ఇంకా అన్నాహజారే కావచ్చు, ఇంకొకరు కావచ్చు, నడుపుకోండి, మాకెలాంటి అభ్యంతరం లేదు. కాని పాయింట్ ఏంటంటే ప్రధాన ప్రతిపక్షం ఈ దేశంలో ప్రజలలో విశ్వాసం కల్పించడంలో విఫలమయింది. కాబట్టే ప్రజలు ఈ దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా మీ కాంగ్రెస్ పార్టీని తిరస్కరిస్తున్నారు, నేను దానికి జోలికి వెళ్లను. మీ నాయకుడు మంచి వారు,గొప్పవారు అని మీరు అనుకుంటే నాకు అభ్యంతరం లేదు .

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, మాకు ఒక నిమిషం అవకాశమివ్వండి.

మిస్టర్ స్పీకర్ :- భట్టి గారు మీరు క్లారిఫికేషన్‌లో మాట్లాడండి. మీరు రాహుల్‌గాంధీ గారి గురించి చెప్పారు. It is O.K. definitely I will give time in clarification.

శ్రీ. కె.తారక రామారావు :- మా భట్టి అన్న, వారి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మంచి నీళ్లకు ఎంతో కష్టం ఉండేది. ఎన్నికల సమయంలో ఏదైనా ఊరికి పోవాలంటే గ్రామాలలో ప్రజలు ఎక్కడ బిందెలు, కుండలు అడ్డం పెడుతారో, ఎక్కడ తరిమికొడుతారో అని నేను, మా శ్రీధరన్న చాలా భయపడేది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎక్కడైనా ఆ సమస్య ఉందా? ఏ శాసనసభ్యుడికైనా, ఎమ్పిటిసి, జడ్పిటిసి, కౌన్సిలర్‌లకు గాని ఎక్కడైనా మంచి నీటి గోస ఉందా, ఇబ్బంది ఉందా? మా ప్రభుత్వం బ్రహ్మాండంగా "మిషన్ భగీరథ" కార్యక్రమాన్ని తీసుకొచ్చి తెలంగాణ ఆడబిడ్డల కన్నీళ్లు తుడిచి, వారికి గోదావరి, కృష్ణా జలాల ఉపరితల నీటిని వారి ఇంటి ముందుకు తీసుకొచ్చి నీళ్లను అందించిన ముఖ్యమంత్రి మా కేసిఆర్ గారు. "మిషన్ భగీరథ" పథకాన్ని ప్రారంభించాక "నీతి ఆయోగ్" వాళ్లు వచ్చి తెలంగాణలో త్రాగు నీటి సమస్యకు శాశ్వతంగా చెక్ పెట్టే ఈ పథకం ఆచరణాత్మకం, అనుసరణీయం, ఇది దేశమంతా రెప్లికేట్ చేయండి, బాగా చేయండి అని 19 వేల కోట్ల రూపాయలను తెలంగాణ రాష్ట్రానికి ఇవ్వండని కేంద్రప్రభుత్వం సిఫార్సు చేసింది. వీరిది ఎలాంటి ప్రభుత్వమంటే మా "మిషన్ భగీరథ"ను కాపీకొట్టి "హర్ ఘర్ జల్" అని పేరు పెట్టి అందులో ఏమి లేదు డైలాగ్ "హర్ ఘర్ జల్" అన్నారు. 19 వేల కోట్లు ఇవ్వాలన్న "నీతి ఆయోగ్" సలహాను తుంగలో తొక్కినారు. 19 పైసలు కూడా ఇవ్వని దుర్మార్గమైన ప్రభుత్వం కేంద్రంలో ఉంది. తెలంగాణలో ఇప్పుడు ఫ్లోరైడ్ సమస్య లేదు ఈ విషయం నేను చెప్పడం కాదు, కేంద్రప్రభుత్వమే స్వయంగా పార్లమెంటులో ప్రకటించిన విషయాన్ని నేను గుర్తుచేస్తున్నాను. దశాబ్దాల ఫ్లోరైడ్ సమస్యని తుడిచి పెట్టింది మా ప్రభుత్వం అని చెప్పడానికి గర్వపడుతున్నాను. దురదృష్టవశాత్తూ యాక్సిడెంట్‌లో అంశాలస్వామి చనిపోయారు వారికి ఈ శాసనసభా వేదికగా మా సంతాపం తెలియజేస్తున్నాను. అలాంటి తమ్ముడిని ఆనాడు అతన్ని తీసుకెళ్లి ప్రధానమంత్రి టేబుల్ మీద పడుకోబెట్టినా,వాజ్‌పేయ్ కాలంలో కేంద్రమంత్రి దత్తాత్రేయ పిల్లవాన్ని తీసుకుని వెళ్లి చూడండి మా నల్లగొండ జిల్లా పిల్లల పరిస్థితి అని అడిగినా సమస్య పరిష్కారం కాలేదు. కేసిఆర్ ముఖ్యమంత్రి అయిన తరువాత అంశాలస్వామైనా, దుశ్చర్ల సత్యనారయణ, అయినా కంచికట్ల సుభాష్ గారు

అయినా ఇలా ఎంతో మంది పోరాటయోధుల పోరాటం ఫలించి ఇప్పుడు తెలంగాణలో పూర్తిగా ఫ్లోరైడ్ సమస్య శాశ్వతంగా పోయి శుద్ధమైన త్రాగు నీరు అందుబాటులోకి తెచ్చినందున దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచింది. నేను ఎందుకు అంటున్నానంటే తెలంగాణను కాపీ కొట్టే "హర్ ఘర్ జల్"అంటున్నారు.

ہر گھر میں پانی لاؤ، یہ اچھی بات ہے۔ ہر گھر میں زہر مت پھیلاؤ۔ ہر دل و دماغ میں زہر مت بھرو۔ ہم آپ سے یہی بول رہے ہیں۔

ఇంటింటికి నీళ్లు ఇవ్వండి ప్రతి గుండెలో విషం నింపకండి, ప్రతి మనసులో విషం నింపకండి. మతం పేరిట చిచ్చుపెట్టకండి, చిల్లర రాజకీయాలు మాత్రం చేయొద్దని విజ్ఞప్తి చేస్తున్నాను.

2.20 మ. ప్రజాకవి కాళోజీగారు బాధతోని, మనోవేదనతో "రాణివాసంలోన రంజిల్లు రాజా, రైతు బాధలు తీర్చి రక్షించలేవా, పట్టణపు సొగసుకైపాటుబడు రాజా, పల్లెకందము గూర్చు ప్రతిభయేలేదా" అని పల్లెల గురించి మనోవేదనతో ఒక పాట రాశారు. ఆనాటి కాంగ్రెస్ పాలకులను ప్రశ్నించారు. వాళ్లకు ఏదో ఒక ప్రాధాన్యత ఉంటుండేది. ఎక్కువ వరకు వాళ్లకు స్వప్రాధాన్యతలు ఎక్కువ ఉండే.. కానీ మా ప్రభుత్వం వచ్చిన తర్వాత "పల్లె మురిసిపోతోంది, పట్టణం మెరిసిపోతోంది" అని నేను చెప్పడంలేదు, కేంద్రప్రభుత్వమే చెబుతోంది."సన్‌సద్ ఆదర్శ్ గ్రామీణ యోజన"లో Top 20 villages ఎక్కడ ఉన్నాయంటే 19 గ్రామాలు తెలంగాణలో ఉన్నాయని నేను గుర్తుచేస్తున్నాను. Highest number of Swachh Sarvekshan Awards in this Country for the Municipalities. 26 అవార్డులతో మొత్తం దేశంలోని 28 రాష్ట్రాలలో తెలంగాణ రెండవ స్థానంలో ఉంది. ఇది కాదా పట్టణ ప్రగతి, పల్లె ప్రగతి, వాస్తవం కాదా, మీ మీ నియోజకవర్గాలలో పనులు జరగడంలేదా? దయచేసి ఆలోచించమని కోరుతున్నాను. "టిఎస్ బిపాస్" లాంటి చట్టం తెచ్చినా, "నూతన పంచాయతీ రాజ్"చట్టం తెచ్చినా, "పురపాలక చట్టం" తెచ్చినా, పారిశుధ్య కార్మికుల జీతాలు పెంచినా రాష్ట్ర అభివృద్ధి కోసమే.

నేను ఒకటే అడుగుతున్నాను పల్లెలు కెసిఆర్‌గారు రాకముందు ఎట్లా ఉండే, ఇప్పుడు ఎట్లా ఉన్నాయి. ఈ రోజు ప్రతి పల్లెలో ఒక ప్రకృతి వనం, ఒక పార్కు ఉన్నాయి, సాధారణంగా పార్కులు పట్టణాలలోనే ఉంటాయి. ఇవాళ పల్లె పల్లెకు పార్కులు, నర్సరీ, డంపింగ్ యార్డులు వచ్చాయి. ఒరిస్సాలో ఎవరో చనిపోతే దహనసంస్కారాలు చేసే స్థలంలేక 30 కి.మీ సైకిల్ మీద శవాన్ని తీసుకువెళ్లారని వార్తను పేపర్‌లో చూశాము. అట్లాంటి పరిస్థితులు ఈ రోజు తెలంగాణలో ఉన్నాయా? ప్రతి ఊరిలో ఒక వైకుంఠధామం, ఒక ఖనన వాటిక, దహన వాటిక, పల్లెల్లో, పట్టణాలల్లో క్రీడా ప్రాంగణాలు, ఎల్ఈడీ దీపాలు ఇవన్నీ మీకు కనిపించడంలేదా? మాకు అవార్డులు, రివార్డులు ఇస్తుంది మీరు (కేంద్ర ప్రభుత్వం)కాదా, ఢిల్లీలో ఉన్నవాళ్లు అవార్డులు ఇస్తున్నారు, గల్లీల్లో ఉన్నవారు విమర్శలు చేస్తున్నారు. సర్పంచ్‌లకు పైసలు వస్తలేవని మీరు అంటున్నారు, సర్పంచ్‌లకు మీరే (కేంద్ర ప్రభుత్వం) బాకీ ఉన్నారు. నరేగా నిధులు పదకొండు వందల కోట్లు విడుదల చేయకుండా వాటిని తొక్కిపెడుతున్నది కేంద్ర ప్రభుత్వం. ఇప్పుడే ఆర్థికమంత్రిగారిని సంప్రదించి, చెక్ చేసుకొని చెబుతున్నాను. ఆ నిధులను విడుదల చేయించండి, మోదీ భజన కాదు, విభజన చట్టంలో ఇచ్చిన హామీలు, తెలంగాణ హక్కులను నెరవేర్చండి. ఒకటి రెండు కాదు, ఇంకా చాలా ఉన్నాయి. ఇవాళ ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో శాంతిభద్రతలు కానీ ఇవన్నీ చేసుకుంటున్నాము.

సింగరేణి కార్మికుల గురించి ప్రత్యేకంగా చెప్పాలని భూపాలపల్లి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డిగారు వచ్చి నన్ను కోరారు. కేంద్రప్రభుత్వం ఒక దుర్మార్గానికి తెరతీసిందని.. సింగరేణిని ప్రైవేట్ పరం చేసేందుకు సన్నాహాలు చేస్తోందని

దానిపై సభలో ఖచ్చితంగా తెలంగాణ ప్రభుత్వం యొక్క స్టాండ్ చెప్పాలని అన్నారు. I would like to go on record. గుజరాత్‌లో గుజరాత్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అడిగితే.. నాలుగు గనులను నామినేషన్ పద్ధతిలో ఇచ్చారు. కానీ తెలంగాణలో స్వయంగా ముఖ్యమంత్రిగారు ఉత్తరం రాశారు. మా సింగరేణిలో మీ వాటా కూడా ఉన్నది. తెలంగాణ ప్రభుత్వానిది 51 శాతం, కేంద్రప్రభుత్వానిది 49 శాతం కావచ్చు, కానీ మీరు (కేంద్రప్రభుత్వం) ఇవ్వకపోతే సింగరేణి నష్టాల బాటపడుతుంది. నాలుగు గనులు కేటాయించండి.. సింగరేణి ప్రభుత్వరంగ సంస్థ కాబట్టి నామినేషన్ పద్ధతిలో ఇవ్వచ్చని చెబితే కేంద్రం ఇవ్వలేదు. అంతేగాకుండా మేము వేలం పెడతాము. వేలంలో పాల్గొనండి అని చెప్పి ఎత్తేసినట్లు మాట్లాడున్నారు. నేను వారికి ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను.. గుజరాత్‌కు ఒక నీతి, తెలంగాణకు ఒక నీతి మంచిది కాదు. గుజరాత్ ప్రధానమంత్రి రాష్ట్రం కావచ్చు, ఇవాళ ప్రధానమంత్రి దేశానికి ప్రధానమంత్రి తెలంగాణకు వేరే ప్రధానమంత్రి లేరు. మాకు ఇష్టంవున్నా లేకపోయినా మాకు కూడా ఆయనే మా ప్రధానమంత్రి. కాబట్టి దయచేసి సమదృష్టితో, సమతుల్యంతో చూడాలితప్ప ఈ రకమైన వివక్ష మంచిదికాదు. దయచేసి ఇప్పటికైనా ఈ సింగరేణికి బొగ్గు గనులు కేటాయించకపోతే మూతపడుతుందా, ప్రైవేట్ పరం అవుతుందా అనే అనుమానాలు రావచ్చు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ఇట్లానే చేశారు. మొదలు గనులు ఇవ్వరు, నష్టాల బాటపట్టిస్తారు, తర్వాత నష్టాల్లో ఉందని అమ్మేస్తారు. వాటిని వారి (కేంద్రప్రభుత్వం) స్నేహితులే కొనుగోలు చేస్తారు, కార్పొరేట్ రుణాలకు అప్లై చేస్తారు. వాళ్లకు రుణాలు ఇస్తారు, ఆ రుణాలను మాఫీ చేస్తారు. ఇది వాళ్ల యాటిట్యూడ్, వాళ్ల స్టైల్. That is the modus operandi of this Government. My humble request through this House is please reconsider Singareni which gives employment to more than 60,000 people. It is an asset to Telangana. It has been performing extremely well. Hon'ble Prime Minister should intervene and ensure that these four blocks are allotted to Singareni. సింగరేణి కార్మికులకు మా ప్రభుత్వం ఉద్యోగ విరమణ వయస్సు 61 సంవత్సరాలకు పెంచింది. కార్మికుని కుటుంబానికి ఇచ్చే గ్రాంటును పదిరెట్లు పెంచి పది లక్షలు చేసింది. సొంత ఇంటి నిర్మాణానికి పది లక్షల రూపాయలు రుణం ఇస్తున్నాము, సింగరేణి కార్మికులకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చాము, కార్మికుల పిల్లలకు ఫీజులిచ్చి చదివిస్తున్నాము. కార్మికులకు లాభాలలో వాటా 2014వ సంవత్సరంలో 14 శాతం ఉంటే, ఇప్పుడు 30 శాతం చేసుకున్నాము. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం మేల్కొని ముందుకు వచ్చి మాటల్లో కాకుండా చేతల్లో మీ చిత్తశుద్ధిని చూపాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

పరిశ్రములు, ఉపాధి కల్పన గురించా చాలా చెప్పవచ్చు. కాకపోతే నేను ఒకటే విషయం చెబుతాను. మేము కేంద్రం సహకరించకపోయినా ITIR (Information Technology Investment Region) ను రద్దు చేసినా, మొన్ననే నాస్కామ్ డేటా వచ్చింది. నాస్కామ్ డేటా వస్తే అందులో స్పష్టంగా చెప్పారు పోయిన సంవత్సరం భారతదేశ ఐటీరంగంలో నాలుగు లక్షల యాభై వేల కొత్త ఉద్యోగాలు సృష్టించబడితే అందులో లక్షాయాభైవేల ఉద్యోగాలు హైదరాబాద్‌లోనే వచ్చాయి. అంటే మూడవవంతు ఉద్యోగాలు హైదరాబాద్‌లో వచ్చాయి. రెండవస్థానంలో బెంగుళూరు లక్షానలభైయారు వేల ఉద్యోగాలతో ఉంది. ఇది కాదా కెసిఆర్ నాయకత్వ సమర్థత, పురోగమన శీల, ప్రగతి శీల ప్రభుత్వం యొక్క సమర్థతకు నిదర్శనం. ఉన్న ITIR (Information Technology Investment Region) వాళ్లు రద్దు చేస్తారు.

అదేవిధంగా రాష్ట్రపునర్విభజన చట్టంలోని హామీ పారిశ్రామిక కారిడార్లు, ప్రత్యేక రాయితీలు, ప్రోత్సాహకాలు ఇస్తామని అన్నారు, కానీ ఇప్పటివరకు ఇచ్చింది గుండు సున్నా. అదేవిధంగా హైదరాబాద్‌కు ఫార్మాసిటీ అడుగుతున్నాము, దానికి గుండుసున్నా, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు కడుతున్నాము దానికి సహకరించండి అంటే దానికి గుండుసున్నా, ఉత్తుత్తి మాటలు తప్ప ఉత్పత్తిమీద అయితే దృష్టిలేదు కేంద్రప్రభుత్వానికి. Make in India అని ఒకటి తయారు చేశారు. దీంట్లో ఏమని చెప్పారు అంటే గౌరవనీయులు భారత ప్రధాన మంత్రిగారు Make in Indiaలో పదికోట్ల ఉద్యోగాలు సృష్టిస్తాము, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నారు. అంటే ఇప్పటివరకు పదహారు కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలి, మరి మా సభ్యులు రఘునందన్‌గారు నిరుద్యోగ భృతి ఏది అని అగుడుతున్నారు. మోదీగారు అన్ని ఉద్యోగాలు ఇచ్చిన తర్వాత నిరుద్యోగ భృతి ఎందుకు రెండు కోట్ల ఉద్యోగాలు ఇయ్యనే ఇచ్చే, రానే వచ్చే, అయ్యేపాయె, అమృత్ కాల్ రానేవచ్చే, అచ్చేదిన్ వచ్చింది, వికాస్ వచ్చింది, ఇక నిరుద్యోగం ఎందుకు, మీరే చెప్పారు కదా.. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని

16 کروڑ نوکریاں مل گئیں۔

మరి మీ లెక్కల ప్రకారం నిరుద్యోగులు ఎక్కడ ఉన్నారు మీరు చెప్పాలి. పారపాటున మోదీగారు ఒక సారి టివి ఫోగ్రామ్‌కి వెళ్లారు, టివి వాళ్లు తెలియక అడిగారు. సార్, మీరు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు అన్నారు కదా.. ఏమెందని అడిగారు. అప్పుడు మోదీగారు ..

اب میں یہاں پر آپ کے ٹی وی اسٹوڈیو میں آرہا تھا۔ باہر میں نے دیکھا کہ ایک پکوڑی کی بنڈی والا تھا اور ایک مرچی بھجے کی بنڈی والا تھا۔ کیا روزگار نہیں ہے؟ کیا آپ اس کو روزگار نہیں مانتے ہو؟

అంటే పకోడీలు వేయడంకూడా మోదీ గారి గొప్పతనమే అంట. బటానీలు అమ్మేవాడు, ఇడ్లీ బండి పెట్టుకున్నా మోదీ గొప్పతనమే, ఇదా వీళ్లు చెప్పిన ఉద్యోగాలు. ఇంత అన్యాయపు మాటలా, ఇప్పుడే నేను చెప్పాను కంటి వెలుగులో ఇచ్చే అద్దాలుకానీ

وہ بات کروڑوں میں کرتے ہیں لیکن کام پکوڑوں میں کرتے ہیں۔ ان کے ساتھ سب وہی ہے۔ بات ان کی دو کروڑ نوکریوں کی ہوئی تھی لیکن ان کا کام پکوڑوں میں چل رہا ہے۔ ان کا معاملہ ایسا ہی ہے۔ آپ کو جھوک لگ رہی ہے اس لئے آج میں بیکاری کے بارے میں زیادہ نہیں بول رہا ہوں۔

ఈ రోజు వాళ్లు (కేంద్రప్రభుత్వం) ఆపినంత మాత్రాన ఏదీ ఆగదు. పరిశ్రమల ప్రస్థానం చూస్తే చాక్లెట్ నుంచి రాకెట్ దాకా, ఎల్ఈడీ లైట్ నుంచి శాటిలైట్ దాకా, టైల్స్ నుంచి టెక్స్‌టైల్స్ దాకా, ట్రాక్టర్ నుంచి హెలికాప్టర్ దాకా, ఎర్ర బస్సు నుంచి ఎలక్ట్రిక్ బస్సు దాకా, ఎలక్ట్రిక్ బస్సు నుంచి ఎయిర్ బస్సు దాకా, యాప్స్ నుంచి గూగుల్ మ్యాప్స్ దాకా ప్రతి పరిశ్రమకు గమ్యస్థానం కెసిఆర్ నాయకత్వంలోని తెలంగాణ. మీరు కాళ్లు అడ్డుపెట్టినా కుళ్లుకునేటట్లు పెరుగుతాము తప్ప, ఆగేది మాత్రం లేదు. A real leader is someone who thinks about next generation not next elections. We are not perennially in election mode. మా ముఖ్యమంత్రిగారు హరితహారమని ఒక కార్యక్రమాన్ని తీసుకున్నారు. చెట్లకు అయితే ఓట్లు లేవు. ఎందుకు తీసుకున్నాము ఈ కార్యక్రమాన్ని.. పిల్లలు బాగుండాలి, భవిష్యత్ తరాలు బాగుండాలి, పర్యావరణం బాగుండాలని ఓ కార్యక్రమాన్ని తీసుకొని బ్రెజిల్, చైనా తర్వాత This is about next generation. 3rd largest effort in human history, not in India Sir. 271 కోట్ల మొక్కలు పెట్టిన ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారా? ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని చేపట్టాము. పంచాయతీలల్లో, మున్సిపాలిటీలల్లో గ్రీన్ బడ్జెట్ పెట్టి పటిష్టమైన ప్రణాళిక రూపొందించి ఒక మిషన్ మోడ్‌లో పర్యావరణం మీద పనిచేసిన ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారా? తెలంగాణలో గ్రీన్ కవర్ 7.7 శాతం పెరిగింది. ఇది మేము చెప్పడంకాదు Forest Survey of India వాళ్లే చెప్పారు.

2.30 మ. హరితహారానికి 9 వేల 950 కోట్ల రూపాయలు ఇప్పటివరకు ఖర్చు పెట్టాం, ఇంకా పిల్లల భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రిగారు బడ్జెట్‌లో కేటాయింపులు చేస్తారనే విశ్వాసం నాకున్నది. వరల్డ్ గ్రీన్ సిటీగా హైదారాబాదు నగరం ప్యారిస్, భొగోటా, మెక్సికో సిటీ వంటి వాటిని అధిగమించి మనకు అవార్డు రావడం మనకు గర్వకారణం కాదా? మొత్తం భారత దేశంలో ఏ రాష్ట్రానికైనా వచ్చిందా అని అడుగుతున్నాను. దీని గురించి పదిహేను రోజులకొకసారి నిర్వహించే "మన్ కీ బాత్"లో చెప్పడానికి మనసు వస్తలేదా? మన హైదరాబాదు నగరానికి అవార్డు వస్తే మన హెదరాబాదు నగరానికి వేరే ప్రధానమంత్రి ఏమైనా ఉన్నారా? "మన్ కీ బాత్"లో చిన్న చిన్నవి అంటే ఆ బోయిన్‌పల్లిలో ఏమో అయింది, ఇంకెక్కడో ఏదో అయిందని చెబుతారు, లేదంటే బన్సీలాల్‌పేట స్టెప్స్‌వెల్ గురించి చెబుతారు. మరి ఇంత పెద్ద అవార్డు మన హైదరాబాదు నగరానికి వస్తే "మన్ కీ బాత్"లో చెప్పడానికి వారికి మనసు రాదు, మనసులో లేదు. కేవలం వరల్డ్ గ్రీన్ సిటీ మాత్రమే కాదు యుఎన్ఓకి సంబంధించి ఆర్బర్‌డే ఫౌండేషన్ అని ఉంటుంది వాళ్లు కూడా మనల్ని పరుసగా రెండుసార్లు గుర్తించారు. ఇంకకూడా అదే పద్ధతిలో ముందుకు పోతాం.

పరిపాలనా సంస్కరణలు అనేవి ముఖ్యమంత్రికి, పరిపాలించే నాయకుడికి మనసుంటే, సత్తా ఉంటే ఎలా ఉంటుందనేది తెలియడానికి తెలంగాణ రాష్ట్రమే గొప్ప ఉదాహరణ. అంతకంటే ముందు చాలామంది సీనియర్ శాసనసభ్యులు ఇక్కడ ఉన్నారు. వారి హయాంలో "భూ భారతి" అనే ఒక ప్రాజెక్టును నిజామాబాద్ జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా మొదలు పెట్టారు. ఆ "భూ భారతి" ఏమైందని అడుగుతున్నాను. డిజిటలైజేషన్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ అనేది మంచి అందమైన ఇంగ్లీష్ పేరు. ఇది ఎక్కడ పోయిందనేది ఈరోజు ఎవ్వరికీ తెలియదు. కానీ మనసున్న ముఖ్యమంత్రి, దమ్మున్న నాయకుడు ఉండటం వల్ల "ధరణి పోర్టల్" లాంటి అద్భుతమైన మాడ్యూల్ అందుబాటులోకి వచ్చింది. "ధరణి పోర్టల్"లో చిన్న, చిన్న ఇష్యూలు ఉంటే ఉండొచ్చు, ఇందాకనే నేను చెప్పినట్లుగా కోడి గుడ్డు మీద ఈకలు పీకుడు చాలా సులువు. చందమామ మీద మచ్చలు లెక్క పెట్టుడు కూడా చాలా సులువు. ఎందుకంటే చందమామ మొత్తం తెల్లగా ఉండి అక్కడక్కడ ఇంతింత నల్ల మచ్చ ఉంటుంది కాబట్టి దానిని దేవులాడొచ్చు. కానీ వాస్తవానికి "ధరణి పోర్టల్"లో స్టాటిస్టిక్స్ చూస్తే 2014 నుంచి నవంబర్, 2020 వరకు అంటే ధరణి కంటే ముందు మొత్తం ఆరు సంవత్సరాలకు 32 లక్షల 52వేల451 డాక్యుమెంట్లు ఆఫ్‌లైనులో అయితే "ధరణి పోర్టల్" అందుబాటులోకి వచ్చిన తరువాత కేవలం ఏడాదిన్నర కాలంలో 23లక్షల 99వేల867 ట్రాన్‌జాక్షన్‌లు అయ్యాయి. మాట్లాడితే ప్రతిపక్ష సభ్యులు "ధరణి పోర్టల్"బాగలేదు అంటారు, ఎక్కడైనా చిన్న, చిన్న లోపాలుంటే సవరించుకోవడానికి that is part of governance. It is a continuous process. Pursuit of excellence is a continuous process. ట్రాన్సిషన్‌లో కొన్ని తప్పులు జరుగుతాయి. దానికి కూడా ఏదో జరిగిపోయింది, ఏమో అయిపోయిందని కొంతమంది మాట్లాడుతుంటారు. గౌరవ ముఖ్యమంత్రి గారి సమర్థ నాయకత్వానికి ఇదొక చిన్న తార్కాణం.

రాష్ట్రంలో కొత్త కలెక్టరేట్లు, కొత్త రెవెన్యూ డివిజన్లు, కొత్త మునిసిపాలిటీలు, కొత్త మండలాలు, కొత్త గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేసుకొని ప్రజల వద్దకు పాలన తీసుకొచ్చిన మాట వాస్తం కాదా అని అడుగుతున్నాను. ఇంత స్వల్ప సమయంలో ఇన్ని రకాల అసాధారణమైన పరిపాలనా సంస్కరణలు చేసి వికేంద్రీకరించిన మాట వాస్తవం కాదా అని అడుగుతున్నాను. సంస్కరణలంటే మా దృష్టిలో అతుకుల బొంతలు కాదు, కొత్త పుంతలు తొక్కాలి, ప్రజలకు లాభం

జరగాలనే ఉద్దేశంతో ఇవన్నీ చేస్తున్నాము. వీటితోబాటు కొత్త చట్టాలను కూడా తెచ్చుకున్నాం, ఇన్వేనేషన్‌లో భాగంగా అద్భుతమైన చట్టాలను తీసుకొచ్చాం, హైదరాబాదు నగరం గురించి మునిసిపల్ బడ్జెట్‌లో ప్రత్యేకంగా చెబుతాను. I think it requires some time. About Metro Rail, I will mention when I speak on Demands. I would say one thing before I conclude. చరిత్ర ఎప్పుడూ ఒక సత్యం చెబుతుంది. The power of people is always greater than the people in power. తెలంగాణ మూవ్‌మెంట్ చూపెట్టింది కూడా అదే. Power of people is always greater than those that are in power అంటే అధికారంలో ఉన్నవాళ్లకంటే ప్రజాశక్తి ఎన్నటికైనా గొప్పదని చూపెట్టింది మన తెలంగాణ ఉద్యమం. ఒకటి, రెండు ఉదాహరణలు కాదు, తెలంగాణ అమరవీరుల కోసం, వారి స్మృతి కోసం అద్భుతమైన పార్కును త్వరలోనే ముఖ్యమంత్రి గారి సారధ్యంలో ఏర్పాటు చేసుకోబోతున్నాము.

తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవం ఉజ్వలంగా జరుగుతున్నది. బతుకమ్మ, సమ్మక్క, సారలక్క లాంటి పండుగలను అధికారికంగా జరుపుకుంటున్నాం, తెలంగాణ వైతాళికుల జయంతులు, వర్ధంతులను అధికారికంగా నిర్వహించుకుంటున్నాము, వాళ్ల పేర్లు చరిత్రలో నిలిచిపోయే విధంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్, కొండా లక్ష్మణ్ బాపూజీ, పి.వి.నరసింహారావు గార్ల పేర్లను విశ్వవిద్యాలయాలకు పెట్టుకుంటున్నాం. ఇంత గొప్పగా తెలంగాణను మనం అభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెళుతుంటే మనమీద సవతి తల్లి ప్రేమతో పగబట్టినట్లు, శత్రు దేశాల మీద ఎకనామిక్ సాంక్షన్స్ ఇంపోజ్ చేస్తారు, ఆ రకంగా తెలంగాణ గొంతు నులిమే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తున్నది.

ఇందాక రఘునందన్‌రావు గారేదో సిద్ధాంతం చెప్పబోయారు. కాబట్టి ఆయనకు తప్పకుండా చెప్పాలి. కేంద్రంలోని ఆర్థిక శాఖా మంత్రి కామారెడ్డిలోని ఒక రేషన్ దుకాణం ముందట నిలబడి మా మోదీ గారి ఫోటో పెట్టలేదని పంచాయతీ పెడితే మేం మొత్తం లెక్కలు తీయాల్సి వచ్చింది. నేను మా ఫైనాన్స్ సెక్రటరీని, మా ఆర్థిక శాఖ మంత్రి గారిని అడిగి లెక్క తీస్తే ఏమొచ్చిందంటే, గడచిన ఎనిమిదిన్నర సంవత్సరాలలో తెలంగాణ ప్రజలు ప్రత్యక్ష, పరోక్ష పన్నుల రూపంలో మొత్తం కేంద్ర ప్రభుత్వానికి చెల్లించింది 4 లక్షల 20వేల 797 కోట్ల రూపాయలు. ఈ ఫిగర్స్‌ను దయచేసి రఘునందన్‌రావు గారు రాసుకోవాలని కోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వం డెవల్యూషన్ పద్ధతిలో రాజ్యాంగపరంగా ఫైనాన్స్ కమిషన్ ఇతరత్రా అన్ని రూపాలలో మనకు ఎంత వెనక్కి వస్తున్నదంటే రూపాయి కడితే 46 పైసలు వెనక్కి వస్తుంది. 1లక్ష 95 వేల 986 కోట్ల రూపాయలు మనకు వెనక్కి వస్తాయి అంటే తెలంగాణ సొమ్ము 2లక్షల 25వేల కోట్ల రూపాయలు బయట వెనుకబడిన రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్‌కు, ఇంకొకదానికి లేదంటే తలసరి ఆదాయం సరిగా లేని బిజేపి పరిపాలిత రాష్ట్రాలలో చేతగాని అసమర్థ పాలన ఉన్న రాష్ట్రాలలో ఆ డబ్బును వాడుకుంటున్నారు, మాకేం అభ్యంతరం లేదు. ఎందుకంటే దేశ నిర్మాణంలో, జాతి నిర్మాణంలో తెలంగాణ రాష్ట్రం భాగస్వామి కావడం మనందరికీ అంటే నాలుగు కోట్ల ప్రజలందరికీ గర్వ కారణం. కానీ బాధ ఎక్కడ అనిపిస్తుందంటే ఒక రాజ్యసభ సభ్యుడు ఉత్తరప్రదేశ్‌లో ఒక స్టేట్‌మెంటు ఇచ్చాడు, అది ఏమిటంటే సొమ్ము కేంద్రానిది, సోకు తెలంగాణది అన్నప్పుడు ఎవరి సొమ్ముతో ఎవరు కులుకుతున్నారని అడుగొద్దా? ఆ లెక్కన చూస్తే తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం 2లక్షల 25వేల కోట్ల రూపాయలు బాకీ ఉన్నది. ఈ పైసలు ఉత్తర ప్రదేశ్‌లో ఖర్చు చేసినప్పుడు

థ్యాంక్స్ టు తెలంగాణ అని బోర్డు పెట్టుకుంటారా అని అడుగుతున్నాను. తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి వచ్చి ఇక్కడి రేషన్ షాపుల్లో మోదీ బొమ్మ లేదని లొల్లి పెట్టారు కదా? మరి దేశం మొత్తంలో థ్యాంక్స్ టు తెలంగాణ పీపుల్, థ్యాంక్స్ టు తెలంగాణ అని బోర్డు పెడతారా అంటే పెట్టరు. దేశంలో మేం జాతి నిర్మాణంలో భాగస్వాములైనందుకు సంతోషపడుతున్నాం, గర్వపడుతున్నాం, చేతనైతే వచ్చి థ్యాంక్స్ చెప్పు, తెలంగాణ ప్రజలకు సలాం అని చెప్పు, కానీ వెటకారపు మాటలు మాట్లాడకు. మా ఆత్మ గౌరవాన్ని దెబ్బ కొడితే ఊరుకోము. ఆకలినైనా భరిస్తాము కానీ ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తే భరించమని ఖచ్చితంగా చెబుతున్నాను. మరలా ఇలాగే మాట్లాడితే ఇటుకతో, రాయితో కొట్టినట్లుగా సమాధానం చెబుతాం. మేం చెల్లించిన రూపాయికి రూపాయి వాపస్ రావాలని అడగడం లేదు. దేశం అన్నప్పుడు రక్షణ ఉంటుంది, ఇంకొకటి, ఇంకొకటి ఉంటుంది కాబట్టి ఖర్చు పెట్టాలనేది మాకు కూడా తెలుసు. కానీ గమ్మత్తు ఏమిటంటే ఈ మాట అంటే ఇక్కడున్న బిజేపి సభ్యులకు కోపం వస్తుంది.

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడితే మోదీ గారిని దేవుడు అంటాడు. దేనికయ్యా దేవుడు అంటే మాత్రం సమాధానం చెప్పడు. 700 మంది రైతులను చంపినందుకు దేవుడా? తెలియదు, గ్యాస్ సిలిండర్‌కు 400 రూపాయలుంటే దానిని 1200 రూపాయలు చేసినందుకు దేవుడా? తెలియదు. చేనేత కార్మికులకు పన్ను వేసినందుకు దేవుడా? తెలియదు. తెలంగాణ రాష్ట్రానికి ఒక్క విద్యా సంస్థను అంటే మెడికల్ కళాశాల గాని, నవోదయ పాఠశాల గాని నర్సింగ్ కళాశాల గాని కొత్తగా మంజూరు చేయనందుకు మా విద్యార్థులకు దేవుడా? ఎవరికి దేవుడు, ఎందుకు దేవుడు? లీటరు పెట్రోల్ 70 రూపాయలుంటే దానిని 110 రూపాయలకు పెంచినందుకు దేవుడా అని అడుగుతున్నాను. ఈ మాట దయచేసి మా మిత్రుడు కూడా వినాలి. చమురుకు సంబంధించి రెండు రకాల ధరలు ఉంటాయి. 2014లో ముడి చమురు ధర 90 డాలర్లు పర్ బ్యారల్. Even now in 2023, it is around same number, in fact it is lesser. ముడి చమురు ధర మారలేదు కానీ మోదీ గారి చమురు ధర మాత్రం 70 రూపాయలు ఉన్నది 110 రూపాయలకు పెరిగింది. మొత్తం కేసీఆర్ చేసిండని మాట్లాడతారు. కేసీఆర్ గారు కేవలం తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి. దేశమంతటా పెట్రోల్, డీజిల్ ధరలు ఎలా పెరిగాయి? దేశమంతా ఉప్పు, పప్పు, కారం వంటి నిత్యావసర వస్తువుల ధరలు ఎలా పెరిగాయని అడుగుతున్నాను. ఇది కేసీఆర్ చేసిండా? అంటే ముడి చమురు ధర మారదు, మోదీ చమురు ధర మాత్రం పెరుగుతుంది. 30 లక్షల కోట్ల రూపాయలు అడిషనల్ సెస్‌ల రూపంలో వేసి ప్రజల ముక్కు పిండి వసూలు చేస్తున్నందుకు మోదీ గారు దేవుడా అని అడుగుతున్నాను. రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి కేవలం ఒక కోటి ఉద్యోగాలు కల్పించినందుకు మోదీగారు దేవుడా? ఇళ్లు లేని ప్రతి ఒక్కరికి ఇళ్లు ఇస్తానని ఇవ్వనందుకు దేవుడా? రైతుల ఆదాయం డబుల్ చేస్తానని చెయ్యనందుకు దేవుడా? దేనికి దేవుడు, ఎవరికి దేవుడు, ఈ మాట అంటే వారి సభ్యులు మోదీ గారిని అలా విమర్శిస్తారా అని అంటారు. మేం కేంద్ర ఖజానాకు తెలంగాణ ప్రజలుగా డబ్బులు కడుతున్నందుకు గర్వపడుతున్నాం, ఇలాంటి గ్రోయింగ్ స్టేట్ మీద, కడుపు మీద కొట్టడం సమంజసమా అనేది ఆత్మ విమర్శ చేసుకోవాలి.

2.40 మ. కెసిఆర్ గారు తెలంగాణను ప్రగతి ప్రస్థానంలో పరుగులు పెట్టిస్తుంటే, అండగా ఉండాల్సిన కేంద్రమే పెద్ద గండమైంది ఈరోజు. Economic sanctions లాగా ఇంపోజ్ చేసి దాడి చేస్తూ, ఈరోజు ఒకటి కాదు, ఒక్క రంగంలో

కూడా న్యాయం చేయరు. నీళ్ల పంచాయతీ తేల్చరు, రావాల్సిన నిధులు ఇవ్వరు. విభజన హామీలు నెరవేర్చరు. సబ్‌కా సాత్ – సబ్‌కా వికాస్ అంటారు. సబ్‌కుచ్ బక్వాస్ తప్ప ఏమీలేదు. అంతా బోగస్ ముచ్చట తప్ప, ఏమిలేదు. అధ్యక్షా, పంజాబ్ ముఖ్యమంత్రి గారు తెలంగాణకు వచ్చి పాఠాలు నేర్చుకుంటున్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి గారు వచ్చి కితాబులిచ్చి, కంటివెలుగు మా దగ్గర పెడుతామని అంటున్నారు. అమెరికా సంస్థలు అవార్డులు ఇస్తున్నాయి. కేంద్ర మంత్రిత్వ శాఖలు కూడా అనివార్యంగా అవార్డులు ఇవ్వక తప్పడం లేదు. వారు సహకరించినా, సహకరించకపోయినా తెలంగాణకు మంచి చేయాలన్న మా నిబద్ధతను ఎవరూ దెబ్బతీయలేరు. అసెంబ్లీ సాక్షిగా చెబుతున్నాను. ఈ దేశానికి కావాల్సింది. డబుల్ ఇంజన్ సర్కార్ కాదు. కెసిఆర్ ప్రభుత్వం లాంటి డబుల్ ఇంపాక్ట్ సర్కార్ కావాలే. ఒక ఇంజన్ మోదీ, ఇంకో ఇంజన్ ఏందో అందరికీ తెలుసు.

وہ آپ سبھی کو معلوم ہے کہ آج کیا چل رہا ہے۔ میں اسمبلی میں دوسرے لوگوں کا نام لینا نہیں چاہتا۔ لیکن وہ سب کو معلوم ہے۔

ఈరోజు ద్రవ్యోల్బణం highest in 30 years, unemployment highest in 35 years అందుకు ఆయన దేవుడు. ప్రభుత్వరంగ సంస్థలు అమ్మడాన్నే అమృత కాలం అంటున్నారు. ఎల్ఐసి లాంటి ప్రభుత్వరంగ సంస్థలు, జీవన భద్రత కల్పించే సంస్థ బొందిగపిసుకుతున్నారు. దాన్ని ఖతం చేస్తున్నారు. అనుయాయులకు అడ్డగోలుగా పైసలిచ్చి, దోస్తులకు దోచిపెడుతూ ప్రభుత్వరంగ సంస్థలను ముంచుతూ, క్రోనీ క్యాపిటలిజానికి కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయింది ఎన్‌డిఏ ప్రభుత్వం. ఈవాళ ఒక అంతర్జాతీయ సంస్థ, వీళ్ల దోస్తొయెక్క దొంగతనం బయటపెడితే అది దేశం మీద దాడి అంటా. దేశమంటే అదాని, ప్రధానేనా అధ్యక్షా, మనం ఎవరిమీ కాదా అధ్యక్షా? ఇంకెవరు కాదు. వారిద్దరి మీద ఎవరన్నా అంటే దేశంమీద దాడి. ఏంది అధ్యక్షా ఇది. ఇద్దరే మనుషులు 142కోట్ల ప్రజల భారతదేశానికి ప్రతినిధులా? ఇంత అన్యాయమా?

శ్రీలంకలో ఆయన బయటకు వచ్చి ఓపెన్‌గా చెప్పారు. మా ముఖ్యమంత్రి గారు దమ్ముంటే సమాధానం చెప్పమని అడిగారు. పైరవీకారునిలాగా ప్రధానమంత్రి పోయి అదానికోసం అక్కడ విద్యుత్ ప్రాజెక్టు ఇవ్వమని పైరవీ పాత్ర పోషించిన మాట వాస్తవం కాదా? దానిమీద ఏ సంస్థ ఎందుకో మాట్లాడది. ఈ.డి ఏడవాయే, సిబిఐ ఏడవాయే, ఐ.టి ఏడవాయే? ఈ వేట కుక్కలన్నీ ఏడ పండుకున్నాయి? అంటే ఈరకంగా ఇంత నీతి లేకుండా, ఇంత నీతి బాహ్యంగా వ్యవహరించిన ప్రభుత్వం ఈ దేశంలో ఎప్పుడైనా ఉన్నదా ఇదివరకు? ఆలోచించండి.

అధ్యక్షా, అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. జీవితమే శాశ్వతం కాదు, అధికారం అందులో గింతంతది. మేమే శాశ్వతం, మేమే మహా నాయకులం అని విర్రవీగిన చాలామంది నియంతలు చరిత్ర కాలగర్భంలో కలిపిపోయారు. వీరు అంతకంటె పెద్దవాళ్లేమి కాదు. నాకు విశ్వాసం ఉంది, వారు చేసిన దుర్మార్గమైన కార్యక్రమాలు నల్లధనం తెస్తాం, నల్లధనం తెస్తామని తెల్లమొఖం వేశారు. డీమానిటైజేషన్‌తో దేశం మొత్తాన్ని సావగొట్టారు.

آپ نے جی ایس ٹی کے بارے میں آپ نے کہا تھا اور ہم لوگوں نے اس کی مدد کی تھی جو ہماری پارٹی کی ذمہ داری تھی۔ آج میں double impact کی بات کر رہا ہوں۔۔۔

Why did I call my State the most successful start-up of independent India? Because in 2013-14, the GSDP of Telangana was Rs.4,51,580 crores. As on today, the GSDP of Telangana is Rs.13,27,495 crores, 155% growth. The per

capita income of Telangana in 2013-14 was Rs.1,12,162. As on today, it is Rs.3,17,115, 162% growth. What this country needs is not double engine sarkaar but it is double impact Government led by a visionary leader like KCR.



బలంగా నమ్ముతున్నాం. ఈసారి ఖచ్చితంగా ఈ కార్పొరేట్ల సర్కార్ కాదు. దేశంలో కిసాన్ సర్కార్, రైతు సర్కార్ వస్తుంది. ఖచ్చితంగా దానికి కెసిఆర్ లాంటి ప్రభావవంతమైన, ప్రతిభావంతమైన నాయకుడు నాయకత్వం వహిస్తాడు. మా మిత్రులు లేవనెత్తిన అన్ని ప్రశ్నలకు సమాధానాలు దొరికినాయని నేను అనుకుంటున్నాను. అవకాశం ఇచ్చినందుకు తమరికి కూడా ధన్యవాదాలు తెలుపుతూ, గవర్నర్ ప్రసంగాన్ని ఆమోదించాల్సిందిగా మిత్రులందరినీ కోరుతూ, జై తెలంగాణ, జై హింద్.

SRI AKBARUDDIN OWAISI :- Hon'ble Speaker Sir, through you I would like to seek some clarifications and before going ahead with the clarifications, I congratulate the Hon'ble Minister, Mr. K.T.Rama Rao Saheb for giving a very good reply. At the same time, I would like to bring to your kind notice that when the Hon'ble Minister for Municipal Administration was giving a reply on the Governor's Address he had said "3*****, Mr. Akbaruddin Owaisi". Sir, I request the Chair to kindly correct this because it will come in the records of the Assembly. That needs to be corrected. I don't know whether I have been given that position. If so, I request the Hon'ble Speaker to please clarify on this.

MR.SPEAKER :- Yes, it will be corrected.

SRI AKBARUDDIN OWAISI :- Thank you Sir. Secondly, I would like to bring to the kind notice of the Hon'ble Minister saheb once again upon the promise which was made to the Muslims of the State of Telangana for providing 12% reservation. The Hon'ble Minister saheb was quiet on this issue. At the same time, there is a confusion regarding the new recruitment. A roster has been created in which it has been read in the Media that 4% reservation has not been followed and instead of 4%, only 3% reservation has been given according to the roster. If so, kindly clarify this. Thirdly, the 4% reservation case is going on in the Hon'ble Supreme Court. I request the Government to please take all necessary steps to see that the 4% reservation which is being provided in the State of Telangana to the Muslims is protected. I request through you the Minister saheb to kindly call for a meeting during this Assembly Session so that issues relating to Old City development, road widening, Metro train, flyovers and the other issues which have been raised can be addressed in that meeting. Sir, I had also requested in the last Session for calling a meeting with the Finance Minister saheb and the Minister for Minorities Welfare with myself so that we could have a discussion regarding the Minorities issues and also the funds which are required for release of overseas scholarships, for direct loaning to Minorities Finance Corporation. If this meeting also could be convened, I would be very thankful Sir.

Lastly Sir, my party has requested for sanctioning of DA arrears of 6.48% in the ensuing financial year's budget. I hope that the Government would accept the demand made by the MIM and that the Government will announce the formation of new Pay Revision Commission for the employees besides ensuring that the preliminary report is submitted within three months of its working for speedy implementation of revised salaries. The C.R. Biswal Committee had submitted the PRC Report to the Government on July 1st 2018, but its implementation was delayed for nearly two years. A new PRC has to be announced by 2023. So once again I request that the DA arrears of 6.48% may be released in this financial year.

Lastly, the Hon'ble Minister saheb had mentioned about the inflation in India. I do agree with what he had said. But at the same time, I would like to caution the State Government. When

3*****Expunged as ordered by the Chair.

I was going through the Statistics Department's figures, I had found that the inflation in Telangana is 8.67%. So I request the Government to please make a note of this and we should control this inflation.

Lastly, Hon'ble Minister saheb had said about MIM Party having seven (7) seats. Sir, I have taken a very serious note of his comment which he had passed on MIM. I assure him that I will talk to my Party President, see that we contest more seats in the coming elections and we come not in the number of 7 but I will make sure that we come in the number of at least 15 next time by contesting at least 50 seats. I ensure that my Party President agrees for it, and if he agrees, I am sure that we will have more number of MIM Legislators here who will work together once again with Bharat Rashtra Samiti. Thankyou very much for giving me this opportunity.

2.50 మ. | **శ్రీ డి. శ్రీధర్ బాబు** :- అధ్యక్షా, గౌరవ మంత్రి గారు చాలా సందర్భాలలో, చాలా విషయాలను ప్రస్తావిస్తూ, వారు ప్రతి మాటనూ కూడా ఈ రాష్ట్ర ప్రజలకు చాలా వినసొంపుగా ఉండేలా చెపుతారనే ఒక ప్రస్తావన వచ్చింది. వినసొంపుగా అసత్యాలను కూడా సత్యదూరమైన మాటలను కూడా, ఈరోజు చెప్పే దానిలో కూడా అనేక విషయాలను వారు ప్రస్తావనకు తీసుకువచ్చారు. అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగానికి సంబంధించి, ఈరోజు కృతజ్ఞతలు చెప్పే తీర్మానంపై చర్చలో భాగంగా, మొత్తం రాష్ట్రానికి సంబంధించిన ప్రగతి విషయంలో చెప్పడం జరిగింది, చాలా సంతోషం. మేము అడుగుతావున్నాము, ఈరోజు ఇక్కడ ఉన్న ఆర్థిక సంక్షోభానికి సంబంధించి, ఐదు లక్షల పైచిలుకు అప్పుల భారం విషయంలో కానీ, ఈరోజు, ఇప్పుడే సోదరులు అక్బరుద్దీన్‌గారు చెపారు. Consumer price index కి సంబంధించి దేశవ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో అత్యధికంగా ధరలు ఏ రాష్ట్రంలో ఎక్కువగా ఉన్నాయి అంటే, అత్యధిక స్థాయిలో నిత్యావసర వస్తువుల ధరలు ఈ రాష్ట్రంలోనే ఉన్నాయి. నిరుద్యోగుల సమస్య విషయంలో కూడా, వ్యవసాయ రంగానికి సంబంధించి కూడా అనేక విషయాలు చెప్పారు. ఐదువేలు రైతుబంధు సరిపోదు, విద్యుత్ విషయంలో ఉదాహరణకి మా భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లాలకు సంబంధించి కరెంటు ఇబ్బందులు, కరెంటు కోతలు, ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కరెంటు కోత ఉంది. వాస్తవిక పరిస్థితులను తెలుసుకుని వాటిని సరిచేసే ప్రయత్నం చేస్తే రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది. అధ్యక్షా, ఈ తెలంగాణ రాష్ట్రంలో ఎంతమంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు అంటే మాకున్న ప్రాథమిక సమాచారం మేరకు, పాత్రికేయులు ఇచ్చిన సూచన మేరకు 107 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. దేశవ్యాప్తంగా వారు చెప్పిన సంఖ్య, అంటే బిజెపి రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన వారి విధానాల వల్ల ఎంతమంది చనిపోయినారు, మన రాష్ట్రంలో కూడ ఈ విధంగా జరిగింది, అది కూడా గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఈరోజు గౌరవ మంత్రిగారికి కూడా తెలుసు, మా కరీంనగర్ జిల్లాకు సంబంధించిన మంత్రివర్యులు కూడ పౌరసరఫరాల శాఖకు సంబంధించిన వారే. ఈరోజు కొనుగోలు కేంద్రాలు 7000 తెరిచారని మంత్రిగారు చెప్పారు. ఎం.ఎస్.పి ఇస్తామంటున్నారు. ఒక్క బస్తాకి 4కెజీల చొప్పున ప్రతి ఒక క్వింటాలుకు రైతులకు 8 నుంచి 10 కెజీలు కట్టింగ్ జరుగుతుంది. మీరు ఎం.ఎస్.పి ఇచ్చినా లాభం లేకుండా పోతుంది. దీని ప్రస్తావన అనేక సందర్భాలలో తెచ్చాము. ఈరోజు మీకు కూడా తెలుసు అధ్యక్షా, ఎక్కడైతే కొనుగోలు కేంద్రాల దగ్గర రైతుసోదరులు వారి ధాన్యాన్ని తెచ్చి అమ్మకానికి పెడతారో అక్కడ మనం ట్రిప్ షీట్ ఇచ్చిన సందర్భంలో, ఈరోజు రైతు సోదరులు రైసు మిల్లర్ల దగ్గరకు వెళ్ళి అతని దయాదాక్షిణ్యాలపై ఎన్ని కేజీలు వస్తాయని చూస్తున్న సందర్భంలో ఇంత నష్టం జరుగుతావుంది.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- ఎక్కడా అలా జరగడంలేదు.

శ్రీ డి.శ్రీధర్‌బాబు:- రండి సార్, మేము చూపెడతాము. ఈరోజు మేము చెపుతున్నాము please try to find out Sir, if I am wrong. I stand to be corrected., సార్ ఈ విధంగా జరుగుతున్న సందర్భంలో ఈరోజుకీ కూడా కరెంటు కోతలు ఉన్నాయి, I am on record. భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లాలకి సంబంధించి నేను NPDCL ఛైర్మన్ గారితో మాట్లాడాను. కోతలు జరుగుతావున్న సందర్భంలో రైతులకు ఇబ్బందులు కలుగుతున్న విషయం ప్రస్తావన తీసుకువచ్చాను. ఈరోజు మీరు మానిఫెస్టోలో పెట్టిన నిరుద్యోగులకు సంబంధించి, రూ.3,016/- నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. ఏమైందని అడుగుతున్నాను. 26 లక్షల మంది నిరుద్యోగులు ఈరోజు తెలంగాణలో పబ్లిక్ సర్వీస్ కమీషన్‌లో నమోదు చేసుకుని ఉన్నారు. వారి గురించి నిరుద్యోగ భృతి ఒక్కరూపాయి కూడ రాలేదు. అదే విషయంలో కాంగ్రెసు పార్టీ గురించి అనేక సందర్భాలలో వారు చెప్పారు, విద్యకు సంబంధించి ఈరోజు తెలంగాణ రాష్ట్రం వచ్చింది కాబట్టి మీరు చేసే మంచివనిని తప్పకుండా హర్షిస్తాము, కానీ ఆరోజు కాంగ్రెసు ప్రభుత్వ హయాంలో చేపట్టిన ఫీజు రీయింబర్సుమెంటు పథకాన్ని పక్కన పెట్టడం జరిగింది. అనేక మంది బిసి,ఎస్‌టి, ఎస్‌సి, మైనారిటీలకు సంబంధించిన పేద విద్యార్థులు ఫీజు రీయింబర్సుమెంటు విషయంలో ఇబ్బందులు పడుతున్నారు.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- సార్, గౌరవ శాసనసభ్యులు శ్రీధర్ బాబు గారు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఫీజు రీయింబర్సువెంటు పక్కాగా అమలుచేస్తున్నాము. ఇంతకు ముందు వారి ప్రభుత్వ హయాంలో ఎంత ఇస్తున్నారో అంతకంటే రెట్టింపును ఫీజు రీయింబర్సుమెంటు క్రింద ఇస్తున్నాము. దీని వల్ల ఏ విద్యార్థి కూడ అసౌకర్యానికి గురి కావడం లేదు. He is misleading the House Sir.

శ్రీ డి. శ్రీధర్ బాబు :- సార్, మేము కూడ మళ్ళీ బడ్జెట్ డిమాండ్లపై ప్రస్తావన వచ్చినపుడు definitely we will provide all the Statistics and we will also provide you a list of the number of students to whom you have provided. ఏ విధంగా వచ్చింది, ఏ విధంగా ఇనిస్టిట్యూషన్లను ఇబ్బంది పెడుతున్నారో, ఎంత మంది చదువుకోలేని పరిస్థితుల్లో ఉన్నారో ఆ స్టాటిస్టిక్స్‌ని మేము తప్పకుండా ప్రొవైడ్ చేస్తామని గౌరవ మంత్రిగారికి కూడ చెపుతున్నాము. అధ్యక్షా, వైద్యం విషయంలో ఆరోజు రాజీవ్ ఆరోగ్య శ్రీ కి సంబంధించింది కూడా నీరు గార్చే కార్యక్రమం జరుగుతావుంది. 108 సర్వీసుకు సంబంధించి కూడా ...

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- అధ్యక్షా, తమరు క్లారిఫికేషన్ల కొరకు వారికి అవకాశం ఇచ్చారు. దాన్ని వారు దుర్వినియోగపరుస్తూ ప్రభుత్వం మీద ఏదో బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ఆరోగ్య శ్రీ విషయంలో కూడా ఆయన సభను, ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారు. అది పద్ధతి కాదు. క్లారిఫికేషన్లలో కేవలం క్లారిఫికేషన్ల గురించే మాట్లాడాలి. అయన ఏదైనా మాట్లాడదలచుకుంటే, డిమాండ్లు ఉంటాయి, అప్రోప్రియేషన్ ఉంటుంది, అప్పుడు మాట్లాడమనండిసార్. అప్పుడు మేము అన్నిటికీ సమాధానం ఇస్తాము. What is this?

శ్రీ డి. శ్రీధర్ బాబు :- అధ్యక్షా, మంత్రిగారు చెప్పినదాని పైననే మాట్లాడుతున్నను. క్లారిఫికేషన్లు అంటే, మంత్రిగారు చాలా ప్రగతిపథంగా నడుస్తావుంది అని చెప్పినపుడు ఏ విధంగా నడుస్తావుందో మళ్ళొక్కసారి చెప్పే అవకాశం ఉంటుంది. If we are wrong ఈరోజు వైద్యానికి సంబంధించి మూడే ఇనిస్టిట్యూట్ల గురించి ఉస్మానియా,

గాంధీ, నిమ్స్ అని గౌరవ మంత్రిగారు మాట్లాడడం జరిగింది. ఎయిమ్స్ మర్చిపోయారు, ప్రధానంగా తీసుకునచ్చిన ఇ.ఎస్.ఐ ఆసుపత్రి మర్చిపోయారు, ఉస్మానియా ఆసుపత్రికి సంబంధించిన విషయంలోనే ఆలస్యం అవుతుందని మీరే ఒప్పుకున్నారు. ఈరోజు మేము చెపుతున్నాము, ప్రతి జిల్లాలో ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు చేస్తామని మీ మానిఫెస్టోలో చెప్పారు. అది రావాలని మేము కూడా కోరుకుంటున్నాము. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అందుకోసం, అదృష్టవశాత్తూ మీరు అధికారంలో ఉన్నారు. ఆరోజు కాంగ్రెసు పార్టీ ఇచ్చిన తెలంగాణ విషయంపై వారు ఇష్టం వచ్చినట్టు మాపైన మా పార్టీపైన మాట్లాడారు. స్వీపింగ్ రిమార్క్స్ చేశారు. కనీసం మేము చెప్పుకునే అవకాశం కూడా లేదా సార్. ఈరోజు మేము చెపుతున్నాము, ఇరిగేషన్ ప్రాజెక్టుకు సంబంధించి, గౌరవ మంత్రిగారు వినాలని కోరుతున్నాము. ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో గౌరవ మంత్రిగారు పదేపదే చెపుతున్నారు. కాళేశ్వరం– మీరు గూగుల్‌లో కొట్టండి అతి పెద్ద ప్రాజెక్టుగా, ప్రపంచంలో అతిపెద్ద పాజెక్టుగా అందులో వస్తుందని చెప్పారు, చాలా సంతోషం. కానీ ఎవరికి ఉపయోగపడుతుంది? ఎంతమందికి ఏ విధంగా ఉపయోగపడతా వుంది? ఎన్ని ఎకరాలకు నీరు వస్తుంది, కొత్తగా ఎంతమందికి నీటి సరఫరా ఇచ్చారు. ఎక్కడైతే కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారో, ఆ కట్టిన ప్రాంతంలో ఆరైతులకు మేలు జరిగిందా? లేదా, ఒక్కసారి మీరు సర్వే చేపించండి. గౌరవ శాసన సభ్యులకు మనవి చేస్తున్నాను, గత నాలుగు సంవత్సరాల నుంచి పదేపదే కోరుకుంటున్నాము. అక్కడ ఒకపోతారం లిఫ్టని, దామరకుంట లిఫ్టని ఏర్పాటు చేయండి, అక్కడ దామరకుంట, వల్లికుంట, పలిమెల, కుదురుపల్లి, నాగారం, కుంట్లం లిఫ్ట్ ఇరిగేషన్‌కు సంబంధించిన ప్రాజెక్టులను చేపడితే ఆ ప్రాంతానికి సంబంధించిన రైతు సోదరులకు ...

మిస్టర్ స్పీకర్ :- శ్రీధర్‌బాబు గారు, ఇవన్నీ మీరు ఇరిగేషన్ సబ్జెక్టు డిమాండ్లలో మాట్లాడండి. గవర్నరు గారి ప్రసంగం మీద మీరు ఇంతసేపు మాట్లాడుతుంటే అది కరెక్టు కాదు. మీరు సీనియర్ శాసన సభ్యులు, మంత్రిగా కూడా చేశారు. మీకు అన్నీ తెలుసు, ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ డి. శ్రీధర్ బాబు :- సార్, నేను ఈ ప్రస్తావన ఎందుకు తీసుకు వస్తున్నానంటే రేపు ప్రవేశ పెట్టే బడ్జెట్‌లో మా ప్రాంతానికి సంబంధించిన లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులలో పోతారంగానీ, దామరకుంట గానీ, ఇతర లిఫ్ట్‌లకు సంబంధించిన మేమిచ్చిన ప్రతి అంశం శాంక్షను చేపించే అవకాశం మీకు ఉంది సార్, అందుకనే మీకు చెపుతున్నాను. మాకు శాంక్షను చేయించే అవకాశమే లేదు. ఇరిగేషన్ శాఖకు మంత్రిగారే లేరు. ముఖ్యమంత్రిగారే ఇరిగేషన్ సంబంధించిన విభాగాన్ని చూస్తున్నారు. ఈరోజు ప్రిన్సిపల్ సెక్రటరీగారు ఎవరినీ కలవరు. మమ్మల్ని ఏం చేయమంటారు, ఎక్కడ ప్రస్తావన చేయమంటారు సార్. ఈరోజు మా ఆవేదన అర్థం చేసుకోమని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. ఇవన్నీ నేను ఎందుకు ప్రస్తావిస్తున్నానంటే, రాష్ట్రానికి సంబంధించిన అనేక అంశాలున్నాయి, దానికి సంబంధించి కూడా మేము ప్రస్తావన తీసుకువచ్చినపుడు, you have to come to our rescue. We don't have ample opportunity to project our issues. సార్ ఇతర గౌరవ సభ్యులకు, మాకు ఇచ్చిన సమయం మొత్తం కలిపితే ఎం.ఐ.ఎం పార్టీ సభ్యులకు మాట్లాడటానికి ఇచ్చిన సమయంలోమాకు నాలుగోవంతు సమయం కూడా ఇవ్వడం లేదు.

3.00 ప.మ. **శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి** :- అధ్యక్షా, వారు సీనియర్ శాసన సభ్యులు. వారి ప్రాంతానికి సంబంధించిన సమస్యల గురించి చెబుతున్నారు. మంచిదే. But this is not the platform. సార్ తమరు జీరో అవర్ ఇస్తారు, రేపు రాబోయే రోజుల్లో బడ్జెట్ ఉంటది, వద్దుల మీద

చర్చ ఉంటది. అన్నీ ఉంటాయి. దయచేసి అప్పుడు మాట్లాడమనండి. లేటయితున్నది సార్.

మిస్టర్ స్పీకర్ :- ఒక్క విషయం శ్రీధర్‌బాబు గారు. మీరు మాటిమాటికి మాకు సమయం ఇస్తలేరు, సమయం ఇస్తలేరు అనడం కరెక్ట్‌కాదు. There is record. ఈ ఎనిమిది సెషన్లలో 102 మంది ఉన్న టిఆర్ఎస్ సభ్యులకి 73 గంటల సమయం ఇచ్చాము. మీకు ఇచ్చిన సమయం 34 గంటల 23 నిమిషాలు. అంటే సగం. అటువంటప్పుడు మాటిమాటికి స్పీకర్‌గారు సమయం ఇవ్వడం లేదు అని చెబుతూ, సమయం ఇచ్చిన తరువాత కూడా ఈ విధంగా మాట్లాడడం కరెక్టు కాదు. There is a record. If you want to see, I will send. సమయం ఇచ్చిన తరువాత కూడా ఇలా మాట్లాడ్డం కరెక్ట్ కాదు కదండీ.

SRI D. SRIDHAR BABU :- Sir, ample opportunity has been given to us. But the point is.. లెజిస్లేచర్ మంత్రిగారిని నేను ఏమడుగుతున్నానంటే పదేపదే నేను మాట్లాడుతున్న రెండు సందర్భాల్లో కూడా మాట్లాడి, మాకు సమయం ఇవ్వకుండా ఏమిటి సార్ అది?

మిస్టర్ స్పీకర్ :- ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ డి. శ్రీధర్ బాబు :- సార్ ఇప్పుడు గౌరవ మంత్రిగారు ఉద్యోగస్తులందరికీ కూడా వారు సలాం చెప్పారు ఈ సభా వేదికగా. కాని మేము అడుగుతా ఉన్నాము పిఆర్‌సీగాని, పెండింగ్‌లో ఉన్న డి.ఏ.ల విషయంలోగాని స్పష్టత లేదు సార్. ఈరోజు విఆర్ఏలకు సంబంధించిన అంశంలో ఈ సభలోనే గౌరవ ముఖ్యమంత్రిగారు చేసిన వాగ్దానాల విషయం ఇంకా అమలు కావడం లేదు. అలాగే సర్పంచ్‌లకు సంబంధించిన విషయంలో నిధులు లేకుండా ఉంది. ఉదాహరణకు మా ప్రాంతంలో ఒక ఉప సర్పంచ్ ఆత్మహత్య చేసుకున్న తరుణం ఏర్పడిందంటే మనం కూడా ఒక ఆలోచన చెయ్యాలి. ఈరోజు ఈ విధంగా ఇన్ని సమస్యలుంటే గౌరవ మంత్రిగారు ఏ సమస్యా లేనట్లు, రైతులకి సంబంధించిన సమస్యలే లేనట్లు, ఆసుపత్రులకి సంబంధించిన సమస్యలే లేనట్లు చెబుతున్నారు. సమస్యలు ఉంటాయి, వాటిని అధిగమించే ప్రయత్నం చేస్తామని చెప్పడం సంతోషంగా ఉంటుంది. I request Hon'Minster also. On behalf of CM, మీరు రిప్లై ఇచ్చారు. రేపు బడ్జెట్‌ని ప్రవేశపెడుతున్నప్పుడు please give highest priority. ఎడ్యుకేషన్‌కి గాని, ఇతర అంశాలకి గాని రెట్టింపు చేసి మూడు శాతం నుండి కనీసం ఆరు శాతం చెయ్యాలి. బడ్జెట్ ప్రొవిజన్‌లో ఎడ్యుకేషన్‌కి గాని, మెడికల్ అండ్ హెల్త్‌కి సంబంధించి గాని, ఆరు శాతం నుండి తొమ్మిది శాతం ఇచ్చే విధంగా చెయ్యండి. బడ్జెట్ వచ్చిన తరువాత ఎవరూ ఏమీ చేయలేరు. అది మీకు తెలుసు, మాకు తెలుసు. మీరు పెడుతున్న ప్రతిపాదనలు ఏవైతే ఉన్నాయో వాటిని సరిచేసుకునే సమయం ఉంది. రేపు బడ్జెట్‌కి సంబంధించి కేబినెట్ మీటింగ్ జరుగుతున్న సందర్భంలో వాటిని పెంచాలని మేము డిమాండ్ చేస్తూ, అడుగుతూ, కోరుతూ, మంత్రిగారికి సంబంధించిన అంశంలో వారిని నేను కోరుతున్నాను.

శ్రీ జగ్గారెడ్డిగారు రెండు, మూడు అంశాలను ప్రస్తావనకు తీసుకువచ్చారు. విఆర్ఏలకి సంబంధించిగాని, అంగన్‌వాడీలకి సంబంధించిగాని...

మిస్టర్ స్పీకర్ :- అంగన్‌వాడీల గురించి కూడా మినిస్టర్ గారు చెప్పారు.

శ్రీ డి. శ్రీధర్ బాబు :- విఆర్ఏల గురించి చెప్పలేదు సార్. ఇంకా కూడా అనేక మంది ఉద్యోగస్తులకు సంబంధించిన సమస్యల గురించి జగ్గారెడ్డిగారు ప్రస్తావన చేశారు. వాటి గురించి కూడా చెప్పాలి. అదే విధంగా స్వీపింగ్ రిమార్క్స్ మా పార్టీ మీదచేశారు. సార్ మేము ప్రధాన ప్రతిపక్ష పార్టీగా,

ఈ దేశంలో మా నాయకుడు రాహుల్ గాంధీగారి నాయకత్వంలో, ఈ రోజు మేము చేస్తా ఉన్న ప్రస్తావన.. మా నాయకుడు రాహుల్‌గాంధీగారు చేస్తున్న పాదయాత్ర గురించి మాట్లాడితే భట్టిగారు రిప్లై ఇచ్చారు. మేము ఈరోజు కూడా చెబుతా ఉన్నాం. పాదయాత్రకి సంబంధించి ప్రస్తావన చేస్తుంటే మీరు ఎందుకు ఆటంకం కలిగించారు, మీరు బీజేపికి నేరుగా ప్రయోజనం కల్పిస్తున్నారు. ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా సపోర్ట్ చేస్తా ఉన్నారు. గవర్నర్‌గారి అడ్రస్ ద్వారా వారు మీకు కితాబు ఇవ్వడం ద్వారా ప్రజలను కన్ఫ్యూజ్ చేస్తున్నారు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :- ఈటల రాజేందర్‌గారు.

శ్రీ ఈటల రాజేందర్ :- అధ్యక్షా, కేటీఆర్‌గారు తన వాగ్దాటితో, వారి వైఫల్యాలను కూడా కప్పిపుచ్చుకుని, ఇతరుల మీద దాడి....

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- అధ్యక్షా, బీజేపికి ఇద్దరు సభ్యులు ఉన్నారు సార్. ఒకరికేమో తమరు మాట్లాడే అవకాశం కల్పించారు. ఇద్దరుంటే ఇద్దరికి ఇస్తారా సార్? మధ్యలో ఇద్దరు, ముగ్గురు మాట్లాడారు సార్. భట్టిగారు కూడా మధ్యలో మాట్లాడారు సార్. సార్, జగ్గారెడ్డిగారు మాట్లాడారు. పాడెం వీరయ్యగారు మాట్లాడారు. శ్రీధర్‌బాబుగారు, భట్టిగారు కూడా మాట్లాడారు సార్. ఏంటి సార్ ఇది? ఐదుగురుంటే ఐదు మందికి, ఇద్దరుంటే ఇద్దరికి అవకాశం ఇవ్వాలంటే ఎట్లా సార్?

శ్రీ ఈటల రాజేందర్(హుజూరాబాద్) :- సార్, వారు వైఫల్యాలను కూడా సక్సెస్‌ఫుల్‌గా ఇతరుల మీదకు నెట్టేసి, తెలంగాణ ప్రజల హృదయాల్ని దోచుకునే ప్రయత్నం చేశారు. కాని వారు అన్న ఒక గొప్ప మాట ఏమిటంటే అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, గొప్ప సేవ చేసేటటువంటి పార్టీలకు పట్టం కడతారని ఏదైతే చెప్పారో అది అక్షరాల సత్యం. ఇక్కడ రెండు విషయాలు చెప్పుకోవాలి. పదేపదే ప్రధాన మంత్రిగారి గురించి, కేంద్ర ప్రభుత్వం గురించి వారు విమర్శ చేశారు. నేను ఆ డీటెయిల్స్‌లోకి పోనుగాని రెండు విషయాలను మాత్రం వారు గుర్తు పెట్టుకోవలసిన అవసరం ఉంది. కేంద్ర ప్రభుత్వంగాని, రాష్ట్ర ప్రభుత్వం గాని, రెండూ కూడా ప్రజల పన్నులతో నడుస్తాయనే విషయం వారికి తెలియదా అధ్యక్షా? వారంత అవగాహనాపరులు కారా? రెండవది దేశానికి కొన్ని బాధ్యతలుంటాయి, రాష్ట్రానికి కొన్ని బాధ్యతలుంటాయి. ఎవరి బాధ్యతలు వారు నిర్వహించడానికి ప్రజలు పన్నులు కడతారని తెలిసి కూడా మా దగ్గర నుండి డబ్బులు తీసుకుంటున్నారని, రెండు లక్షల కోట్ల రూపాయలు మాకు ఇచ్చి, మా దగ్గర నుండి 4 లక్షల 25వేల కోట్ల రూపాయలు తీసుకుంటున్నారనే మాట ఏదైతే ఉందో అది కరెక్ట్ కాదు. కేంద్రానికి ఉద్యోగులుంటారు, వాళ్ల పింఛన్లు ఉంటాయి, దేశ రక్షణ బాధ్యత ఉంటది, అన్నిటి కంటే ముఖ్యంగా

(అంతరాయం)

స్పీకర్‌గారూ, వాళ్లు మాట్లాడేటప్పుడు నేను ఒక్క నిమిషం కూడా డిస్టర్బ్ చెయ్యలే. మమ్మల్ని గంటన్నర, రెండు గంటల పాటు తిట్టిన్రు. అనేక రకాలుగా మిస్‌లీడ్ చేశారు. పెట్రోల్ ధర పెరిగింది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు పెట్రోల్ మీద 35.2 శాతం వన్ను వేస్తున్నది అనడం వాస్తవం కాదా? అన్ని రాష్ట్రాలు తగ్గిస్తున్నప్పటికి కూడా, ఇవ్వాళ అన్ని రాష్ట్రాల కంటే కూడా అత్యధికంగా పెట్రోల్, డీజిల్ ధర మన దగ్గర ఉన్న మాట వాస్తవం కాదా అనేది చెప్పాలి.

రెండవది ధరణి గురించి మాట్లాడుతున్నప్పుడు వారు ఆ సమస్యని చాలా చిన్నదిగా చెప్పారు. 25 లక్షల మంది దరఖాస్తులు పెట్టి, పాపం వారు ఎక్కడ చెప్పుకోవాలో తెలియక, వాళ్ల భూములకు రైతు బంధు రాక ఆత్మహత్యలు

చేసుకున్నారు అధ్యక్షా. దానిని మీరు చిన్న సమస్యగా చెబుతున్నారు. సమస్యలు ఈ నాటికీ పరిష్కారం కాకుండా ప్రజలు ఇబ్బంది పడుతున్న మాట వాస్తవం కాదా అధ్యక్షా? శ్రీధర్‌బాబుగారు ఒక మాట చెప్పారు – వరి కొనుగోలు విషయంలో సమస్యలు లేవని మీరు చెబుతున్నారు కాని, అందులో ఎన్ని ఇబ్బందులున్నాయో మీకు తెలుసు, మాకు తెలుసు, ఇక్కడున్నటువంటి ఎమ్మెల్యేలకు కూడా తెలుసు అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ :- మీరు ఆ మాట అన్నారు కాబట్టి చెబుతున్నా, నేను కూడా రైతునే. ఎటువంటి ఇబ్బందులూ లేవు.

3.10 మ. **శ్రీ ఈటల రాజేందర్** :- అధ్యక్షా, ధరణి సమస్య లేవైతే ఉన్నాయో వాటిని ఎప్పటిలోగా ప్రభుత్వం పరిష్కరిస్తుంది? రింగ్‌రోడ్డు చుట్టుప్రక్కల సుమారు 60,70ఏండ్ల క్రితం ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు ఏ అసైన్‌మెంట్ భూములైతే పొందారో ఆ భూములకు సంబంధించి స్వయంగా ముఖ్యమంత్రిగారు అదే ఛైర్ నుంచి ఏ అసైన్‌మెంట్ భూములైతే ఇవ్వబడ్డాయో వాళ్లకే అమ్ముకునే హక్కు కల్పిస్తామని చెప్పారు.

శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు స్పీచ్ మాదిరిగా చెబుతున్నారు. దయచేసి క్లారిఫికేషన్ల వరకు మాత్రమే అడగమనండి. క్లారిఫికేషన్లకు మంత్రిగారు రిప్లై ఇస్తారు.

శ్రీ ఈటల రాజేందర్:- గతంలో ఎవరికైతే అసైన్‌మెంట్ భూములను ఇచ్చారో వాళ్లకు హక్కులు కల్గించకుండా రింగ్‌రోడ్డు చుట్టుప్రక్కల ఉన్న 300 గజాలు, 350 గజాల స్థలం ఇచ్చి ఆ భూములన్నింటిని ప్రభుత్వం తీసుకున్నది. ప్రభుత్వం అసైన్‌మెంట్ భూములను ఇచ్చే మాదిరిగా కాకుండా గుంజుకునే ప్రయత్నం చేసి ఆ దళితుల కండ్లల్లో మట్టి కొడుతున్న మాట వాస్తవం కాదా? ఆ విషయంపై క్లారిటీ ఇవ్వాలని మంత్రిగారిని కోరుతున్నాను.

SRI K. TARAKA RAMA RAO:- Hon'ble Sri Akbaruddin Owaisi garu, I addressed you as 4******. I stand corrected, I wasn't sure and I was not clear. I think Hon'ble Speaker Sir will give you the needed clarification, I stand corrected.

آپ نے حیدرآباد کے پرانے شہر کی ترقی کیلئے آئیل کے اس سیشن میں ایک میٹنگ بلانے کے لئے کہا۔ اگر آپ چاہیں اور آپ کو اعتراض نہ ہو تو ہم بھی وہیں کے دن بھی وہ میٹنگ رکھ سکتے ہیں۔

We will ensure that it happens. You also sought a meeting with Finance Minister and Minority Welfare Minister. I have passed on your request to him and I am sure he will oblige. You spoke about DA arrears. Hon'ble Finance Minister with the blessings of Chief Minister Sir has released one DA recently and I am sure whatever other concerns of the employees are there, we are employees friendly Government Sir and we will certainly look into that as well. You also spoke about new PRC.

ہم نے اس پر فیصد عمل آوری کی ہے لیکن اگر کہیں پر کوئی کمیاں رہ گئی ہیں تو ضرور آپ ان کو وزیر فینانس کے علم میں لائیے کیونکہ....

he is looking after the subject and he will, I am sure, definitely take cognizance of it. You also spoke about 4% reservation. I will assure through this House to all the Muslim brothers and sisters in the State of Telangana that we will ensure that the 4% reservation is protected because we are fighting that battle in the Court of which you are fully aware. We will ensure that whatever reservation is standing today it will be implemented and we will also further push the agenda which we had passed through this august House. Sir, you also spoke about inflation in Telangana which is on the higher side, which is a fact.

ہم کسی بات کا انکار نہیں کر رہے ہیں۔

It is a fact and we will definitely take course correction whatever needs to be done. As a Government we will certainly take corrective measures. You also spoke one or two other

4*** Expunged as ordered by the Chair.

issues also but we will take them up during the Demands because we have a long Session ahead, we will certainly take them up.

పెద్దలు శ్రీధర్‌బాబుగారు సూసైడ్స్ విషయం గురించి వారు మాట్లాడారు. ఈ విషయంలో దయచేసి శాసనసభ సభ్యులు, రైతులు, మిగతా మిత్రులందరూ అర్థం చేసుకోవాలి. ఏవైతే నివేదికలు వస్తున్నాయో This is based on the data of NCRB (National Crime Records Bureau) వాళ్లు కంపైల్ చేస్తారు. ఆత్మహత్యలు దేశంలో ఎన్ని జరుగుతున్నాయి, ఏ రాష్ట్రంలో జరుగుతున్నాయనేది కంపైల్ చేస్తారు. శ్రీధర్‌బాబు గారూ, కంపైల్ చేస్తున్నప్పుడు వాళ్లు ఏమి చేస్తున్నారంటే, ఉదాహరణకు మీరు నాకు ఒక లిస్టు ఇచ్చారు. గత సంవత్సరం మొత్తం 107మంది మరణించారని ఉంది. ఉదాహరణకు భూక్యా లక్ష్మి, అక్కన పేట, సిద్ధిపేటకు చెందిన అమ్మాయి డిసెంబర్ 5, 2021సంవత్సరంలో మరణించారు. ఇక్కడ రికార్డు చేసేటప్పుడు ఏమి జరుగుతుందంటే They are merely looking at a suicide and they are merely registering the profession. They are not actually recording whether it is due to the distress in the farm. అది వ్యవసాయ సంక్షోభం వల్ల, వ్యవసాయ సమస్య వల్ల జరిగిందా అని చూడడం లేదు. వాళ్ల వృత్తి ఏమిటి, వ్యాపకం ఏమిటి అన్నప్పుడు రైతు అని రాస్తున్నారు. దాన్ని రైతు ఆత్మహత్య అని పత్రికలలో రాస్తున్నారు. నా విజ్ఞప్తి ఏమంటే దయచేసి నేను ఏ రాజకీయ దురుద్దేశంతో మాట్లాడడం లేదు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం వచ్చిన తర్వాత with authority and with confidence వంద శాతం నేను చెబుతున్నాను, తెలంగాణ రాష్ట్రప్రభుత్వం తీసుకున్న వివిధ కార్యక్రమాలు నేను ఇందాక చెప్పాను మళ్లీ I will stand by that. పార్లమెంట్ వేదికగానే చెప్పారు. ఎవ్వరికీ కూడా అధికారం శాశ్వతం కాదు. Definitely we are striving our best and we believe that farm distress is not a problem in Telangana any more. ఎక్కడైనా ఇతరత్రా సమస్యలేమైనా జరుగుతుండవచ్చు తప్ప farm distress వల్ల చనిపోయిన రైతులు తెలంగాణ రాష్ట్రంలో లేరని మా విశ్వాసం, మాకు ఉన్న సమాచారం. ఒకవేళ ఏమైనా కరెక్షన్ చేసుకోవాల్సి ఉంటే Government will stand corrected and we will take corrective measures also. మాకు అలాంటి భేషజం ఏమి లేదు.

రాష్ట్రంలో సమస్యలన్నీ మాయమైపోయినట్లు, ఇంకేమి లేనట్లనే మాట వారు అన్నారు. మనిషి భూమి మీద ఉన్నంత కాలం సమస్యలుంటాయి. అమెరికాలో కూడా సమస్యలుంటాయి. First World Countries కి వెళ్లినా కూడా అక్కడ కూడా సమస్యలుంటాయి. మనిషి ఉన్నంతకాలం మనిషికి మనస్సు పని చేస్తున్నంతకాలం సమస్యలనేవి ఉంటాయి. ఒక సమస్య పోతే మరో సమస్య వస్తుంది. ఆ సమస్యకు ఏమి పరిష్కారం చేశాము, తొమ్మిదేళ్లల్లో ఎంత ప్రోగ్రెస్ అచీవ్ చేశామనే ఒక ప్రగతి నివేదిక ఈ సభ ద్వారా ప్రజలకు వారి దృష్టికి నేను తీసుకొచ్చే ప్రయత్నం చేశాను తప్ప రాష్ట్రంలో సమస్యలు లేవు, రాష్ట్రం భూతల స్వర్గం అయిపోయిందని నేను ఏమి చెప్పలేదు. Sir, our Chief Minister constantly tells all of my Cabinet colleagues and all my co-Legislators – he says, pursuit of excellence and pursuit of perfection is an incessant process. It is a continuous process. ఒక రోజుతో, ఒక పూటతో, ఒక సంవత్సరంతో అయిపోయేది కాదు. ఏదైనా అంతే. మాకు అలాంటి భేషజం ఏమి లేదు. సభ్యులు అంగన్‌వాడీలు, ఏఆర్ఓల గురించి ప్రస్తావించారు. ఏఆర్ఓలతో నేనే రెండు సార్లు సమావేశం ఏర్పాటు చేశాను. తప్పకుండా వారి విషయం మళ్లీ ముఖ్యమంత్రి గారి దృష్టికి,

పెద్దల దృష్టికి తీసుకెళ్తాము. ఆర్థిక శాఖమంత్రిగారు నాకు ఉదయం కూడా పరిష్కారం చేయాల్సిన సమస్య ఉందని గుర్తు చేశారు. తప్పకుండా ఆ పని కూడా చేసే బాధ్యత మాది. ఆశావర్కర్లు, అంగన్‌వాడీలు, హోంగార్డులతోబాటు ఎంతో మంది చిరుద్యోగులను కాపాడుకున్నాము. ఏ రాష్ట్రంలో లేని విధంగా పెద్దఎత్తున జీతాలను పెంచుకున్నాము. ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులందరికి పిఆర్‌సి ఇచ్చాము. చిన్న చిన్న గ్యాప్స్ ఉంటే వాటిని కూడా సవరించుకుంటాము. జగ్గారెడ్డిగారు మెట్రో గురించి అడిగారు. డిపిఆర్ పూర్తి స్థాయిలో ఢిల్లీ మెట్రో అప్రూవ్ చేసిన మెట్రో .. బిహెచ్ఇఎల్ నుంచి లక్డీకాపూల్ వరకు 26 కిలోమీటర్లుకు సంబంధించి కేంద్రప్రభుత్వానికి సమర్పించాము. దురదృష్టం ఏమంటే కేంద్రప్రభుత్వం ఎందుకో తెలంగాణ ఈ దేశంలో ఉన్నట్లు గుర్తించడం లేదు. వారు కర్ణాటక మరియు మరో రాష్ట్రాలకు ఇస్తున్నారు కానీ మనకు ఇవ్వడం లేదు. వాళ్లు ఇవ్వకపోయినా మన ముఖ్యమంత్రిగారు ఏమి చెప్పారంటే We will go ahead. కేంద్రప్రభుత్వం ఇచ్చినా. ఇవ్వకపోయినా మనం ఎయిర్‌పోర్ట్ మెట్రో ఎక్స్‌ప్రెస్ పెట్టుకున్నాము. గౌరవ ముఖ్యమంత్రిగారి ఆశీస్సులతో రెండవ విడత మెట్రో తీసుకోవాలని అనుకుంటున్నాము. అది కూడా కార్యరూపం దాల్చాలని మీతోపాటు నేను కూడా కోరుకుంటున్నాను.

సభ్యులు రాజేందర్‌గారు మాట్లాడుతూ, నేను ఏంటో మభ్యపెట్టే ప్రయత్నం చేశాను, దాడి చేశానని అన్నారు. దాడి చేయాలన్నది నా ఉద్దేశం కాదు. నా ఉద్దేశమంతా ఈ ప్రభుత్వం సుమారు తొమ్మిదేళ్లలో సాధించిన ప్రగతిని ప్రజల ముందు పెడుతున్నాము. దానికి ప్రగతి నిరోధకంగా కొన్ని ప్రతికూల శక్తులు ఏ విధంగా అడ్డం పడుతున్నాయో చెప్పే ప్రయత్నం చేశాను. సబ్‌కా సాథ్ అన్నారు అది జరగడం లేదని చెబుతున్నాను. వారు సవరించుకుంటే మంచిది. because, if you look at what happened yesterday on the Union Budget presented on 1st ... తెలంగాణ రాష్ట్రానికి ఒక విద్యాసంస్థ కానీ ఇంకా ఏమైనా వచ్చిందా? ఆర్థికమంత్రిగారు, నేను విజ్ఞప్తులు పంపాము. మెట్రో గురించి ఎన్నో ప్రతిపాదనలు పంపాము. నేను చెబుతున్నది వదిలేయండి. వారు కావాలంటే రెండవ తారీఖుకు సంబంధించిన ఏ న్యూస్ పేపర్‌ను అయినా చూడమనండి. తెలంగాణ ఆశలు అడియాశలు, తెలంగాణకు ఈసారి కూడా సున్నా అని చెప్పి అన్ని పేపర్లు రాశాయి. అది అయితే మేము రాయించలేదు కదా. వాస్తవాలు వాస్తవాలుగానే చెబుతున్నాము. వారితో కూడా నా విజ్ఞప్తి ఏమంటే... ప్రజా క్షేత్రంలో ప్రజలు అల్టిమేట్‌గా ఎవరేంటని, ఏమి జరుగుతున్నది, ఎవరు బాగా పని చేస్తున్నారు, బాగా చేయడం లేదనేది నిర్ణయిస్తారు. కానీ, బయట రాజకీయ వేదికలమీద, మీపార్టీ ఆఫీసులలో విమర్శలు చేసినా.. ఇక్కడ మాత్రం తప్పకుండా గణాంకాలతో సహా ఆధార సహితంగా మాట్లాడుతున్నాము తప్ప ఆధారరహితంగా మేము మాట్లాడడం లేదు. నిరాధారంగా బట్ట కాల్చి మీద వేయడం లేదు. ఏమేమి మాట్లాడానో I will stand by it. I am upto any scrutiny. నేను ఇప్పుడు చెప్పిన ఏ నెంబరు అయినా తప్పు అయితే You can definitely challenge me. వారు దేశ రక్షణ అని ఒక మాట అన్నారు. Yes, we are proud. We are a proud contributor to the nation రాజేందర్‌గారూ.. ఒక్క మాటలో చెప్పాలంటే భారతదేశంలో మన జనాభా రెండున్నర శాతం మాత్రమే but our contribution to India's GDP is 5%. We are proud Telangana people. We are very proud. ఈ జాతి నిర్మాణంలో దేశ నిర్మాణంలో భాగస్వాములమవుతున్నాము. బాధ ఎక్కడ అనిపిస్తుందంటే వారి పార్టీకి సంబంధించిన కొంత మంది

వ్యక్తులు బాధ్యతారాహిత్యంగా సామ్ము కేంద్రానిది సోకు తెలంగాణది అని మాట్లాడినప్పుడు బాధ అనిపిస్తుంది. మా మోడీగారి ఫోటో ఎందుకు లేదు అని వీరంగం చేస్తే బాధ అవుతుంది. మేము ఆ విధంగా అడగడం లేదు కదా? మా ఫోటోలు బీహార్‌లో, ఉత్తరప్రదేశ్‌లో ఎందుకు పెట్టడం లేదని మేము అడగడం లేదు కదా? ఎందుకంటే అది పద్ధతి కాదు. జాతి నిర్మాణంలో ఈ రకమైన వివక్షాపూరితమైన వైఖరి మంచిది కాదనే ఉద్దేశంతో చెప్పాను తప్ప రూపాయి కడితే రూపాయి మాకు రావాలి .. ఇందాక ఆయన కూడా అదే అన్నారు. మేము అలా అనడం లేదు. అంత సంకుచితమైన స్వభావం కాదు. అంత తెలియని వాళ్లము కాదు. We have been in the Government for 9 years. బిజేపి మిత్రులతో దయచేసి నా విజ్ఞప్తి ఏమంటే విభజన చట్టంలో ఇచ్చిన హామీలు కానీ, తెలంగాణకు ఇచ్చిన ఇతర హామీలు కానీ నెరవేర్చే ప్రయత్నం చేసి మేము ఒక మంచి పని చేస్తే మీరు రెండు మంచి పనులు చేసి ప్రజల మనస్సు గెలుచుకోండి. కానీ ఎంత సేపు కేసీఆర్‌గారిని తిట్టడం, కేసిఆర్‌గారి నాయకత్వంలో పని చేసే మమ్మల్నీ నిందాపూర్వకంగా మాట్లాడడం.. లేదా వేటకుక్కలలాగా కొన్ని సంస్థలను ఉసిగొలిపి ఏదో ఇబ్బంది పెట్టి ఏదో సాధిస్తామనుకోవడం కరెక్ట్ కాదు. దీనివల్ల ఏమి సాధించలేరని చెప్పడానికి మాత్రమే చెప్పాను.

3.20 మ. I will stand by whatever I have said in my speech. నేను లెక్కల సహితంగా మాట్లాడినా, మా వాళ్లను ఒకటికి రెండుసార్లు అడిగి మాట్లాడినా, తప్పేమైనా ఉంటే సవరించుకోవడానికి మేము సిద్ధం. సభ్యులు అడిగిన విషయాలన్నింటికీ నేను వివరణ ఇచ్చానని భావిస్తున్నాను. కావున గవర్నర్ గారి ప్రసంగాన్ని దయచేసి ఆమోదించాలని సభను కోరుతూ, ధన్యవాదాలు. జై తెలంగాణ!

MR. SPEAKER :- Reply by Honourable Minister on Motion of Thanks on the Address by the Governor is over.

The Question is:

That the following motion moved by Sri Sandra Venkata Veeraiah and seconded by Sri K. P. Vivekanand is before the House.

"That the Members of the Telangana Legislative Assembly assembled at this Fourth Meeting of Eighth Session are deeply grateful to the Governor for the Address which she has been pleased to deliver to the Members of Second Telangana Legislative Assembly on 03.02.2023".

(PAUSE)

The motion was carried.

Now, the House is adjourned to meet again at 10.30 a.m. on Monday i.e.,6th February, 2023.

(The House then adjourned at 3.22 P.M. to meet again at 10.30 A.M. on Monday, the 6th day of February).

* * *

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad."